RNI.No. APTEL/2014/57702
ESTD: 1999
www.voodayam.com
Postal Regd. No. GTR/117/2025-27




# వుదయం




గుంటూరు | 26-02-2026 గురువారం | సంపుటి : 12 | సంచిక : 362 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal | Follow us on

## శాప విముక్తి పొందిన నారదుడి కృషి ఫలితమే ఈ బిళకుట క్షేత్రం

- అంచెలంచెలుగా అభివృద్ధిలో ఆలయ ప్రాంగణ నిర్మాణం పనులు
- నేటి నుంచి అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు
- ఆ ప్రసన్నుడు పాదాలపై ఎమ్మెల్యే కావ్య మార్క్

5



## దివిసీమ అభివృద్ధికి ఎంపీ కృష్ణారావు ప్రత్యేక శ్రద్ధ

- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు
- ఘనంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి
- హాజరైన ప్రముఖులు

5



## అప్పటి సీఎం పనులు పూర్తి కాకుండానే వెలిగొండకు రిబ్బన్ కట్ చేశారు

- వెలిగొండ పనులు పూర్తయ్యాయని ఇక్కడి రైతులకు పంగనామాలు
- మేం మాత్రం ప్రాజెక్టుల విషయంలో మోసం చేయలేదు.. చేయం
- ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేయాలని నిర్ణయించాం
- మార్కాపురం, పోలవరం జిల్లాలు ఏర్పాటు చేస్తానని చెప్పి.. మాట నిలబెట్టుకున్నా

**మార్కాపురం ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు నాయుడు**



**వెలిగొండ:** మార్కాపురం, పోలవరం జిల్లాలు ఏర్పాటు చేస్తానని చెప్పానని.. మాట నిలబెట్టుకున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మార్కాపురం జిల్లా వెలిగొండ ప్రాజెక్టులో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. అనంతరం మార్కాపురం ప్రజా వేదిక సభలో మాట్లాడారు. ''మార్కాపురం జిల్లా ప్రజలు నాకు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే అందరూ సహకరించాలని అప్పుడే చెప్పాను. రాష్ట్రానికి మేలు చేసేందుకే పవన్ కల్యాణ్, నేను కలిశాం. అరకు నుంచి ప్రకాశం జిల్లా వరకు మనదే హవా. వచ్చే ఎన్నికల్లో ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ రావాలి''

''1995లోనే మార్కాపురం ప్రజల కష్టాలు చూశా. ఇక్కడి రైతులు సాగునీరు లేకుండా అనేక ఇబ్బందులు పడ్డారు. వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు బాగుపడతాయి. 2014-19 మధ్య ఈ ప్రాజెక్టు పనులను పరుగులు పెట్టించాం. ఆ తర్వాత 2019-24 మధ్య పనులు మూలనపడ్డాయి. అప్పటి సీఎం పనులు పూర్తికాకుండానే రిబ్బన్ కట్ చేశారు. వెలిగొండ పనులు పూర్తయ్యాయని ఇక్కడి రైతులకు పంగనామాలు పెట్టారు. మేం మాత్రం ప్రాజెక్టుల విషయంలో మోసం చేయలేదు.. చేయం. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేయాలని నిర్ణయించాం''. ''మంచి చేసిన వారికి అండగా ఉంటేనే మీ జీవితాలు మారతాయి. ప్రతి విషయంలో మీకు అండగా చంద్రన్న ఉంటాడు. మార్కాపురం జిల్లాను ఉద్యానవనంగా తయారు చేస్తాం. పండ్లతోటల వల్ల రైతుల ఆదాయం బాగా పెరుగుతుంది. గతేడాది హంద్రీనీవా ప్రాజెక్టుపై దృష్టి సారించా. ఈ ఏడాది వెలిగొండపై దృష్టి పెట్టాను'' అని చంద్రబాబు అన్నారు.

## వెలిగొండ ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు సీఎం శంకుస్థాపన

మార్కాపురం జిల్లా వెలిగొండ ప్రాజెక్టులో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. అనంతరం మార్కాపురం ప్రజా వేదిక సభకు హాజరయ్యారు. జిల్లా ఏర్పాటయ్యాక తొలిసారి మార్కాపురం పర్యటనకు సీఎం వచ్చారు. ఈ నేపథ్యంలో హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, నిమ్మల రామానాయుడు ఘన స్వాగతం పలికారు. కొత్త జిల్లా ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మార్కాపురం జిల్లా ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. -వెలిగొండ



## రూ.2.44 కోట్లతో ఐదు రోడ్లు మంజూరు

- మోపిదేవి మండలంలో మూడు రోడ్లకు రూ.1.46 లక్షలు
- చల్లపల్లి మండలంలో రెండు రోడ్లకు రూ.98 లక్షలు
- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**అవనిగడ్డ ఫిబ్రవరి25 (వుదయం ప్రతినిధి):**



రూ.2.44 కోట్లతో నాలుగు ప్రధాన రహదారులు మంజూరైనట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ-2.0 కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఈ నాలుగు రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మోపిదేవి మండలం మోపిదేవి- వెంకటాపురం ప్రధాన రహదారి 0.0 కిలోమీటర్ నుంచి 2.0 కిలోమీటర్ వరకూ రూ.48 లక్షలు, 2.0కిలోమీటర్ నుంచి 3.9 కిలోమీటర్ వరకూ రూ.49 లక్షలు మొత్తం 3.9 కిలోమీటర్లు నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.97 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. మోపిదేవి వద్ద జాతీయ రహదారి-216 నుంచి కొక్కిలిగడ్డ వెళ్లే ప్రధాన రహదారి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.49 లక్షలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే వివరించారు. చల్లపల్లి మండలంలో నడకుదురు గ్రామ పంచాయతీ పరిధిలోని రాముడుపాలెం గ్రామ ప్రధాన రహదారి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.49 లక్షలు, నాదెళ్లవారిపాలెం రోడ్డు నిర్మాణానికి రూ.49 లక్షలు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వివరించారు.

## సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తాం: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**అమరావతి:**



ఏపీ శాసనమండలిలో 'ఆడబిడ్డ నిధి' పథకం అమలుపై వైసీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నలు లేవనెత్తారు. 'ఆడబిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారు.. ఇచ్చే ఉద్దేశం ఉందా' అని ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు ప్రశ్నించారు. జూన్ 2024 నుంచే పథకాన్ని అమలు చేస్తామని ఎన్నికల సమయంలో బాండ్లు ఇచ్చారని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి గుర్తుచేశారు. సభ్యుల ప్రశ్నలకు ఎంఎస్ఎంఈ, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. ఆడబిడ్డ నిధి పథకం ప్రభుత్వ పరిశీలనలో ఉందని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రకాల పింఛన్ల మొత్తాన్ని పెంచిందని మంత్రి వివరించారు. వృద్ధాప్య పింఛన్లను 3 వేల నుంచి 4 వేల రూపాయలకు పెంచామని, ఏడాదికి రూ.33 వేల కోట్లు పింఛన్ల రూపంలో ఖర్చు చేస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు.

## 20 నెలల్లోనే 14 కొత్త డయాలసిస్ కేంద్రాలు: మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి :** ఏపీలో డయాలసిస్ కేంద్రాల సంఖ్య పెంపుపై శాసనమండలిలో ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ) సమాధానం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,721 డయాలసిస్ మిషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇందులో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 985 మిషన్లు, నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 1,736 డయాలసిస్ మిషన్లు ఉన్నాయని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 21,504 మంది కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు ఉన్నారన్నారు. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ బాధితుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో డయాలసిస్ కేంద్రాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో 14 కొత్త డయాలసిస్ కేంద్రాలను మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. గతంలో నెలకు సుమారు 40 వేల డయాలసిస్ సెషన్లు జరుగగా... ప్రస్తుతం 66 వేల సెషన్లకు పెరిగాయని మంత్రి తెలిపారు. 675 మంది పేషెంట్లకు నెలకు 10 వేల రూపాయల చొప్పున పింఛన్లు అందిస్తున్నామని చెప్పారు. కిడ్నీ మార్పిడి చేసుకున్న రోగులకు కూడా పింఛన్లు అందించే అంశాన్ని పరిశీలిస్తున్నామని వివరించారు. కిడ్నీ రోగుల చికిత్సపై సగటున 86 వేల రూపాయల చొప్పున గత 20 నెలల్లో మొత్తం 224 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

**మంత్రి లోకేశ్**

**అమరావతి:**



కంపెనీల అవసరాలకు తగినట్లు చదువుకున్న యువతలో నైపుణ్యాలు పెంచి ఉద్యోగావకాశాల కల్పనకు చర్యలు చేపట్టినట్లు మంత్రి నారా లోకేశ్‌తెలిపారు. రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణపై శాసనసభలో ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, యార్లగడ్డ వెంకట్రావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ మేరకు రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. క్లస్టర్ ఆధారంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని.. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో 22 క్లస్టర్లు ఏర్పాటుచేశామని వివరించారు. తయారీ, సేవా రంగాలను గుర్తించి.. అందుకు ఉత్పత్తులు, ఉపకరణాలు, విడి భాగాలు ఒకేచోట తయారయ్యేలా ప్రణాళికలు రూపొందించామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఉద్యోగాల కల్పనకు సంబంధిత మంత్రులతో ఉప సంఘం ఏర్పాటుచేశామని.. సెక్టార్ల వారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గుర్తించి ఆ రంగంలో నైపుణ్యాభివృద్ధి కోసం చర్యలు చేపట్టామన్నారు. సాంకేతికత పెరిగిన సమయంలో బైక్, కార్ మెకానిక్‌లు కూడా కొత్త టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలన్నారు. నియోజకవర్గాలవారీగా ఇప్పటివరకూ 1500కు పైగా జాబ్ మేళాలు నిర్వహించి.. 1,08,747 మందికి ఉద్యోగాలిచ్చామని మంత్రి వివరించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ ద్వారా 74వేల మందికి, కుల వృత్తుల్లో ఆధునికీకరణ కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ కార్యక్రమం ద్వారా 1,09,000 మందికి శిక్షణ ఇచ్చామన్నారు.

## ప్రొద్దుటూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయండి

**జిల్లా కలెక్టర్‌ను కోరిన ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి**

**కడప, ఫిబ్రవరి 25, (వుదయం జిల్లా బ్యూరో)**



ప్రొద్దుటూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ ను మంగళవారం ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి కోరారు. గతంలో ఎర్రగుంట్ల సిమెంట్ ఫ్యాక్టరీ క్వార్టర్స్లో కేంద్రీయ విద్యాలయం ఉండేదని, అయితే కాలక్రమేణా ఆ విద్యాలయాన్ని రద్దు చేశారన్నారు. దీని ఫలితంగా ప్రొద్దుటూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాలలో పనిచేస్తున్న పరిశ్రమల ఉద్యోగుల పిల్లలు విద్యా కేంద్ర విద్యాలయ సౌకర్యం పొందలేకపోతున్నారని చెప్పారు. ఎర్రగుంట్ల, చిలంకూరు ప్రాంతాల్లో ఇండియా సిమెంట్స్ లిమిటెడ్, జమ్మలమడుగు ప్రాంతంలోని జువారి సిమెంట్స్ , భారతి సిమెంట్స్, దాల్మియా సిమెంట్స్ కంపెనీల్లో వేలాది మంది కేంద్ర ప్రభుత్వ, పబ్లిక్ సెక్టార్ మరియు ప్రైవేట్ రంగ ఉద్యోగులు పనిచేస్తున్నారని , వీరితో పాటు ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్, ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ లలో పనిచేసే రైల్వే ఉద్యోగుల పిల్లలకు కూడా కేంద్రీయ విద్యాలయం లేకపోవడం వల్ల విద్యాభ్యాసంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కావున ఈ విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు సమాన విద్యా అవకాశాలు కల్పించుటకై ప్రొద్దుటూరు కేంద్రీయ విద్యాలయం స్థాపించుటకు అవసరమైన చర్యలు తీసవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంస్కృత అధ్యాపకులు రమణ, హిందీ భాషా సేవకులు షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో డయేరియా.. మున్సిపల్ కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు

**అమరావతి:**



శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్‌పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. నగరంలో డయేరియా ప్రబలడంతో ఒకరు మృతిచెందగా.. 76 మంది ఆస్పత్రి పాలయ్యారు. విధుల్లో కమిషనర్ కూర్మారావు నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీకాకుళం నగరంలోని పలు ప్రాంతాల్లో డయేరియా ప్రబలింది. దమ్మలవీధి, గోల్కొండ రేవు, కాకివీధి, మంగువారితోట తదితర ప్రాంతాలకు చెందినవారు అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చేరారు. మరోవైపు ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో ఇంటింటా సర్వే నిర్వహించింది. వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి స్వల్ప లక్షణాలతో బాధపడుతున్న వారికి చికిత్స అందిస్తోంది. నగరపాలక సంస్థ సిబ్బంది ట్యాంకర్లతో మంచినీటి సరఫరా చేస్తున్నారు.

## ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యమివ్వాలి.. ఎక్కడా నిర్లక్ష్యం వద్దు

**- సీఎం చంద్రబాబు**



**అమరావతి:** ప్రజారోగ్యానికి అధికారులు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని.. ఎక్కడా నిర్లక్ష్యం వహించవద్దని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాజమహేంద్రవరం కల్తీ పాల ఘటన, శ్రీకాకుళంలో డయేరియా అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, ఆయా జిల్లాల అధికారులు పాల్గొన్నారు. రాజమహేంద్రవరం, శ్రీకాకుళం ఘటనల్లో బాధితుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, ఆస్పత్రుల్లో అందుతున్న చికిత్స గురించి సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం ఘటనలో ప్రస్తుతానికి 76 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు. పట్టణంలోని జెమ్స్ ఆస్పత్రిలో విషమంగా ఉన్న ఇద్దరు బాధితుల ఆరోగ్య పరిస్థితిపై సీఎం ఆరాతీశారు. ఒకరికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని.. మరొకరికి డయాలసిస్ చేస్తున్నామని చెప్పారు. చికిత్సపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఇద్దరు మినహా అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరాను ఆపేసి.. ట్యాంకర్లతో సురక్షితమైన తాగునీరు సరఫరా చేస్తున్నట్లు వివరించారు.

### నివేదిక ప్రకారం తదుపరి చర్యలు

రాజమహేంద్రవరం ఘటనలో బాధితులు నిరంతర వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని అధికారులు సీఎంకు చెప్పారు. పాల శాంపిళ్లను ఇప్పటికే ల్యాబ్‌కు పంపామని.. నివేదిక ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. శాఖాపరంగా దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టామని అధికారులు వివరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.




# శాప విముక్తి పొందిన నారదుడి కృషి ఫలితమే బిళకుట క్షేత్రం

- అంచెలంచెలుగా అభివృద్ధిలో ఆలయ ప్రాంగణ నిర్మాణం పనులు
- భక్తుల కోర్కెలను తీర్చు తున్న కలియుగ దైవం ప్రసన్న వెంకటేశ్వర స్వామి
- నేటి నుంచి అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు
- ఆ ప్రసన్నుడు పాదాలపై ఎమ్మెల్యే కావ్య మార్క్
- ఆలయ అభివృద్ధే ధ్యేయంగా దాదాపు రూ.15 కోట్లతో పనులకు శ్రీకారం







**కావలి, ఫిబ్రవరి 25, వుదయం న్యూస్:** ఆనాడు దక్షయజ్ఞుడు యజ్ఞం చేస్తూ ఇరువురి మధ్య సాగిన సంభాషణతో నారద మహర్షి శాపానికి గురవుతాడు. ఆ శాపం నుండి విముక్తి పొందిన నారద మహర్షి నేటి నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం బోగోలు మండలం కొండ బిట్రగుంట ప్రాంతంలోనీ కొండపై బిలకుటక్షేత్రంగా ఉన్న ఈ ప్రాంతంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి నామకరణం ప్రతిష్టకు నోచుకున్నప్రాంతం. నేడు మనం విపులంగా కొంత తెలుసుకుందాం.

మనం గ్రంథాలను పరిశీలించి చూస్తే సాధారణంగా మహావిష్ణు తన కుడి చేతిలో చక్రాన్ని ఎడమ చేతిలో శంకువుతో దర్శనమిస్తాడు. ఈ ఆలయ చరిత్రను పరిశీలిస్తే దక్షయజ్ఞుడు దక్ష ప్రజాపతి కాలం నాటిది. లోక కళ్యాణం కోసం దక్ష ప్రజాపతి ఒక మహా యజ్ఞం చేయాలని సంకల్పిస్తాడు. అందుకు సకల దేవతలను ఆహ్వానిస్తాడు. కానీ తన కుమార్తె సతీదేవి తన ఇష్టానికి విరుద్ధంగా వివాహం చేసుకుందని, పరమశివునికి ఆహ్వానం పంపడం మానేస్తాడు. ఆ విషయం తెలుసుకున్న నారద మహర్షి దక్షకుడి వద్దకు వచ్చి శివుడిని అల్లుడుగా కాకపోయినా, త్రిమూర్తులలో ఒకరిగా ఆయనను గౌరవించాలి అని దక్షయజ్ఞుడు కి నారదుడు చెబుతాడు. కానీ దక్షుడు శివుని ఆహ్వానించక పోగా, త్రిలోక సంచారి అయిన నారద మహర్షిని తన శక్తితో భూలోకానికి పరిమితం చేస్తాడు. తద్వారా నారదుడు శాపానికి గురవుతాడు. అయితే కుడి చేతిలో శంకువు ఎడమ చేతిలో చక్రాన్ని ధరించిన నారాయణమూర్తి స్వామి దర్శనం వల్లనే శాప విముక్తి అవుతుందని ఆకాశవాణి ద్వారా నారదుడికి వినిపిస్తుంది. దాంతో నారదుడు బిట్రగుంట సమీపంలోని ఒక కొండపై గుహలో తపస్సు చేస్తుంటాడు. శ్రీహరి కటాక్షం కోసం ఎదురు చూస్తూ ఉంటాడు. ఆ సమయంలో విష్ణుమూర్తి కేశవుని రూపంలో పై చేతితో శంకు చక్రములను, క్రింద చేతితో గద చక్రములను ధరించి కనిపిస్తాడు. ఆ ప్రక్కనే ఉన్న కొలనులో ఒక మహా గజం నీరు త్రాగుటకు ఆ సమయంలో వచ్చినప్పుడు, ఒక మొసలి ఆ గజాన్ని నోటితో పట్టేస్తుంది. దీంతో ఆ మహా గజం బాధతో శ్రీమహావిష్ణువుని కాపాడమని ప్రార్థిస్తుంది. దీంతో స్వామివారు మొసలిని సంహరించి గజాన్ని కాపాడుతారు. ఆ ప్రాంతంలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు లక్ష్మీదేవి ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం, కృష్ణుని ఆలయం, నవగ్రహాలు ఉంటాయి. అలాగే ఈ ప్రాంతానికి సమీపంలో శ్రీ షిరిడి శేష సాయి బాబా మందిరం వెలసి ఉంది. అక్కడ ప్రతి గురువారం భోజనాలు పల్లకి సేవ జరుగును. ప్రతి ఆదివారం అన్నదాన కార్యక్రమాలు చేపడతారు. నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. కోరుకున్న భక్తులు కనీసం 116 రూపాయలు చెల్లించి కార్యక్రమంలో పాల్గొనవచ్చు అని నిర్వాహకులు తెలియజేస్తున్నారు. అన్నదానం జరిగిన రోజున గుడిలో దాత పేరు మీద అర్చకులు ప్రత్యేక పూజలు చేపడతారని ఆలయ అర్చకులు ధర్మకర్తలు తెలియజేస్తున్నారు. ఈ కొండ బిట్టుగుంట బిలకుట క్షేత్రంలో ఆలయంలో గిరిప్రదక్షిణ, రథోత్సవం, గరుడ సేవ తదితర సేవలు అత్యంత వైభవంగా చేపట్టడం జరుగుతుంది. ఆ నాడు నారదుడు ఆ ఆనందంతో స్వామివారి విగ్రహాన్ని మలచి, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి నామకరణం చేస్తాడు. ఆ కొండమీద స్వామివారు కొలువు దీరిన తరువాత, బిలం సమీపంలో నారద మహర్షి విగ్రహం గా మారి ఉంటాడు అని తెలుస్తుంది. ఇంతటి చరిత్ర కలిగిన కొండ బిట్రగుంట బిలకుట క్షేత్రమైన ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి పుణ్యక్షేత్రంగా పిలవబడుతూ భక్త జనాంగంతో విరాజిల్లుతున్న ఈ ప్రాంత వైభవ ప్రతిష్టను మరెక్కువగా ప్రచురితం చేసి, అభివృద్ధి పరచి, భక్తుల మనోభావాలను, వారి సంతోషాన్ని రెట్టింపు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## గత పాలకుల నిర్లక్ష్యం:

గత పాలకులు నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఈ ఆలయం నిర్లక్ష్యం నకు నాందిగా నిలచింది. ఇంతటి చారిత్రక భిలకుట క్షేత్రం గత వైసిపి పాలనలో అసాంఘిక కార్యక్రమాలకు, దౌర్జన్యాలకు, ఆక్రమణలకు, నిలయంగా మారి, వచ్చిన నిధులను సైతం దుర్వినియోగం చేసి, ఆలయం అభివృద్ధికి నోచుకొనని వైనం యావత్ ప్రజలు, భక్తులు గుర్తించారు. అంతే కాకుండా ప్రసన్న వెంకటేశ్వర స్వామి ప్రతిష్టకు భంగం వాటిల్లే విధంగా రథం తగులబెట్టి, మరొకసారి రథం ఒరిగిపోయి పడిపోవడం, రథం మీద కూర్చొని స్వామి భక్తులను అవమానం పరిచి పైశాచిక ఆనందం పొందిన ఘనత గత పాలకులకు దక్కిందని వెల్లడి అయింది.

## కూటమి ప్రభుత్వంలో:

ఎట్టకేలకు ఆ కలియుగ దైవం ప్రసన్న వెంకటేశ్వర స్వామి దయవలన ఆ నాటి త్రేతాయుగంలో నారదుడిపై ఉన్న శాపం పోయి, ఆ మహావిష్ణువు దర్శన భాగ్యంతో శాప విమోచన పొంది, ఆ నాడు స్వామివారి ప్రసన్న వెంకటేశ్వర స్వామి ప్రతిష్టకు నోచుకున్న వైనం గ్రహించడం ధన్యకరం. అలాగే ఈ కలియుగంలో ఆ దేవుని ఆలయ పరిసరాలు నిర్లక్ష్యానికి గురికాకుండా అభివృద్ధి చేసి చూపాలని దృఢంగా నిశ్చయించుకున్న కూటమి ప్రభుత్వం కావలి శాసన సభ్యులు కావ్య కృష్ణారెడ్డి నేటి మరో నారద మహర్షి అవతారంలో స్వామి ప్రతిష్టకు రూపురేఖలు దిద్దుతూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఉండటం భక్త జనం హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలుస్తుంది. నేటి పాలకుడు ఎమ్మెల్యే కృష్ణారెడ్డి నాకు వరాలు చాలు, నాకున్నదానిలో నీ సేవ చేస్తూ, స్వలాభాపేక్షను ఆశించకుండా ఆలయం ప్రాంగణంలో అభివృద్ధిని చేపట్టి భక్తుల ఆశీస్సులు పొందుతూ, స్వామివారి దీవెనలు పొందితే చాలును అని ముందుకు పోతున్న వైనం చూస్తుంటే ప్రజా క్షేత్రంలో చర్చనీయాంశంగా మారింది.

## అభివృద్ధికి నిధుల సేకరణ:

ఈ ఆలయ ప్రాంగణం అభివృద్ధికి గాను పలుఊరు దాతల సహకారంతో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నిధులు సేకరించారు. కళ్యాణ మండపం నిర్మాణం కోసం అమరాచారి ట్రబుల్ ట్రస్ట్ నిర్వాహకులు బచ్చు కృష్ణకుమార్ సంధ్యా దంపతులు రెండు కోట్ల రూపాయలు ఇచ్చారు. అలాగే గరుత్మంతుని నిర్మాణం కోసం 50 లక్షలు, పడమర గోపురం నిర్మాణం కోసం రెండు కోట్ల ఐదు లక్షల రూపాయలు, కళ్యాణకట్ట నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు ఇవన్నీ కూడా అమర చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు నుంచి సేకరించడం శుభపరిణామంగా నిలిచింది. అలాగే కోనేరు నిర్మాణ పనులకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వారు ఇరువురు దంపతులు రెండు కోట్ల 25 లక్షల రూపాయలను ఇవ్వడం జరిగింది. అలాగే మినీ గోశాల కోసం తూర్పు వైపు మెట్లు ఏర్పాటు కోసం అంకినపల్లి రమేష్ రెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు 65 లక్షల రూపాయలను ఇవ్వడం జరిగింది. అలాగే 23 లక్షల రూపాయల సిజిఎఫ్ నిధులతో, అలాగే మరో రెండు కోట్ల సిజిఎఫ్ ఫండ్ ద్వారా ధ్యాన మందిరం నిర్మాణం జరుగుతుంది. అలాగే ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఒక కోటి 65 లక్షల రూపాయలు వేచించడం జరిగింది. అలాగే తూర్పు రాజగోపురం నిర్మాణం కోసం మన్నీమాల సుకుమార్ రెడ్డి రెండు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని, అంతేకాకుండా టీటీడీ నిధులు కూడా రాబోతున్నాయని వాటి ద్వారా మరికొన్ని నిర్మాణ పనులు చేపడతామని, అలాగే దేవస్థానం నిధులతో గోపురం చుట్టూ గుడి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుందని కార్యవర్గ సభ్యులు తెలుపుతున్నారు.


చిరు దాతలను కలుపుకొని పోతే మొత్తం దాదాపు 15 కోట్ల రూపాయలు నిధులను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆ ప్రసన్న వెంకటేశ్వర స్వామి పాదాలను ముద్దాడుతూ ఆయన సేవ చేయాలని పట్టుదలతో ప్రముఖ పుణ్యక్షేత్రముగా తీర్చిదిద్దాలని ముందుకు సాగుతున్నారు. ఇంత కాలానికి గాను ఈ ఆలయ చరిత్రలో ప్రహరీ నిర్వహణ పనులపై దృష్టి పెట్టిన వారు లేకపోవడం శోచనీయం, అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారడం భక్తుల మనోభావాలు దెబ్బతినడం కనిపిస్తున్నాయి. ఇక జరగబోయే రోజుల్లో బిలకుటక్షేత్ర వైభవంతో పాటుగా ఆ ప్రసన్నుడు ఆశీస్సులతో కావలినీ కనకపట్నంగా చేయాలన్న కోరికతో ముందుకుపోతూ ప్రజా ఆశీస్సులు కోరుతున్న వైనం కూటమి ప్రభుత్వానికే దక్కిందని తెలుస్తుంది. అంతే కాకుండా ఎమ్మెల్యే తన సొంత నిధులు వేచించి గ్రావెల్ తొలి చదును చేయించడం, జేసిబి, ట్రిప్పర్లతో సేవలు అందించడం, తదితర పనులకు సొంత నిధులు వేచించి సేవలు అందిస్తున్నామని తెలిపారు..శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 26-02-26 నుంచి 08-03-26 వరకు 11 రోజులు బ్రహ్మోత్సవములు అత్యంత వైభవంగా జరుగుతాయి.



## దివిసీమ అభివృద్ధికి ఎంవీ కృష్ణారావు ప్రత్యేక శ్రద్ధ

- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు
- ఘనంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి

**అవనిగడ్డ ఫిబ్రవరి25 (వుదయం ప్రతినిధి):** దివిసీమ అభివృద్ధికి ఎంవీ కృష్ణారావు ప్రత్యేక శ్రద్ధ వహించారని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. బుధవారం అవనిగడ్డ వంతెన సెంటర్లో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా కృష్ణారావు విగ్రహానికి నారాయణ, మండలి వెంకట్రామ్, నాగాయలంక మండల జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి హరి, టీ.కొత్త పాలెం గ్రామ కూటమి నాయకులు వేముల మడ హరిప్రసాద్, బండ్రెడ్డి వెంకట శేషగిరి రావు, భోగాది కరుణాకర్, తోట బుజ్జి, రేమాల నరసింహారావు, అద్దంకి లింగయ్య, అల్లపర్తి మోహన్ లాల్, తోట బుజ్జి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే, ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా రాష్ట్ర అభివృద్ధి, ఈ ప్రాంత పురోగతిలో కృష్ణారావు పాత్ర మరువలేనిది అన్నారు. వారి సేవలు స్మరించుకుంటూ దివిసీమ ప్రజలు ఏడాది పొడవునా శత జయంతి జరుపుకోవటం విశేషం అన్నారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ప్రతినిధులు, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాధ్ ప్రసాద్, నీటి సంఘాల అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, చుండూరు నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆది నారాయణ, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, కూరాకుల శివప్రసాద్, బచ్చు శ్రీహరి, దేగల రాఘవ, పులిగడ్డ బాలు శ్రీనివాస్, ఆకుల సీతా మహాలక్ష్మి, డైరెక్టర్ అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, బాలమ్మ, ప్రజా సంఘాల కన్వీనర్ నారేపాలెం శంకరరావు, వార్డ్ సభ్యులు అడపా వెంకటేశ్వరరావు, నాయకులు మండలి రామ్మోహనరావు, లుక్కా వెంకట పిచ్చియ్య, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, లుక్కా శ్రీనివాసరావు, భోగాది బాలకృష్ణ, బడే సుబ్బారావు, గుగ్గిలం శ్యాంకుమార్, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, బషీర్, సోమిరెడ్డి, సీహెచ్ హరినాథబాబు, బడే సుబ్బారావు, యాసం శ్రీరాములు, మైలా హరి బాబు, కొండవీటి పాండురంగారావు, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, గుడివాక రాము, వాహేదుల్లా తదితరులు పాల్గొన్నారు.





## ఏ వన్, రోబోటిక్ ఎక్స్పో నిర్వహించిన విద్యార్థులు

**కడప, ఫిబ్రవరి, 25, (వుదయం జిల్లా బ్యూరో)** ఈ కడప పట్టణంలో మొట్టమొదటి సారిగా a1 మరియు రోబోటిక్ ఎక్స్పో నిర్వహించి 100 రోబోటిక్స్ ప్రాజెక్టులను సాయిబాబా హై స్కూల్ విద్యార్థులు ప్రత్యక్షంగా ప్రదర్శించడం గర్వ కారణమని తెలిపారు. అలాగే శాస్త్ర సాంకేతిక రంగంలో జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు రోబోటిక్స్ భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయని, విద్యార్థులు పరిశోధనా దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల వైస్ చైర్మన్ ఎం.వి. సాయి సుధీర్ కుమార్ రెడ్డి గారు ప్రసంగిస్తూ ప్రస్తుత కాలంలో AI మరియు రోబోటిక్స్ ప్రాముఖ్యతను వివరించారు. ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్నందున విద్యార్థులు సైన్స్ మరియు టెక్నాలజీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 100 రోబోటిక్స్ ప్రాజెక్టులను ప్రదర్శించి వివరించడం తల్లితండ్రులను ఎంతగానో ఆకట్టుకుంది. శాస్త్ర విజ్ఞానం మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తోందని, ప్రయోగాలు, పరిశోధనలు మరియు ఆవిష్కరణల ద్వారా కొత్త విషయాలను నేర్చుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాలని సూచించారు పాఠశాల సీఈవో ఎంపీ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకత ఆవిష్కరణలపై దృష్టి పెట్టి సాంకేతిక విద్యను అభ్యసించాలని ప్రోత్సహించారు విద్యార్థుల ప్రతిభను ఆమె అభినందించారు ఇటువంటి ఏవన్ అండ్ రోబో సిక్స్ ఎక్స్పోలు విద్యార్థుల సృజనాత్మకత సమస్య పరిష్కార నైపుణ్యం పరిశోధన మరియు సాంకేతిక అవగాహన పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు పిల్లలు ఆసక్తులకు గుర్తించి వారిని సాంకేతిక విద్య ఆవిష్కరణల వైపు ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు సహకరించాలని కోరారు భవిష్యత్ పోటీ ప్రపంచంలో నిలబడటానికి ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులు సమగ్రముల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని వివరించారు విద్యార్థులు రూపొందించిన వివిధ ఏవన్ మరియు రోబోటిక్స్ నమూనాలు ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను చూసిన తల్లిదండ్రులు సందర్శకులు వారి ప్రతిభను అభినందించారు . హెడ్మాస్టర్ సుబ్బరాయుడు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అసెంబ్లీ శాసనమండలిలో ప్రజా సమస్యలు వదిలి తిరుమల తిరుపతి లడ్డుపై చర్చ తగదు

రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డా. కుంచం వెంకటసుబ్బారెడ్డి



**కడప, ఫిబ్రవరి 25, (వుదయం జిల్లా బ్యూరో)** అసెంబ్లీ, శాసనమండలిలో ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికార, ప్రతిపక్షం నేతలు తిరుపతి తిరుమల లడ్డుపై డిబేట్లో విమర్శలు చేస్తూ కాలయాపన చేయడం తగద రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి మండిపడ్డారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ప్రస్తుత అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావించకుండా తిరుమల తిరుపతి లడ్డుపై వాదనలు ఎక్కువ వినిపిస్తున్నాయి. లడ్డుపై కాలయాపన చేస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయన్నారు. పవిత్ర వెంకటేశ్వర స్వామి లడ్డుపై భక్తులకు అనేక అనుమానాలు కలిగిస్తూ లడ్డు తినాలంటే భయపడి స్థితికి తేవడం విచారకరమన్నారు. అభివృద్ధి సమస్యకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అభివృద్ధి కార్యక్రమాలకు ఆయా శాఖలకు సంబంధించి నిధులు కేటాయించి అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది, అయితే ప్రతిపక్ష వైయస్ఆర్సీపీని ఇరుకున పెట్టేందుకు ప్రభుత్వం అనేక కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతుందని వాదన ప్రజల్లో బలంగా ఉంది విద్య,వైద్య, పెన్షన్లు మీద దృష్టి సాధించి పరిష్కరించాలన్నారు. రెండు నెలల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు రాబోతున్నాయి. దీనికి సంబంధించి నోటిఫికేషన్ జారీ అయితే ఎలాంటి సంక్షేమ పథకాలు అభివృద్ధికి నోచుకోవాలేదన్నారు. మొన్న శ్రీకాకుళంలో కల్తీ పాలు తాగి చిన్న పిల్లలతో సహా అస్వస్థకు గురికావడం అందరికి తెలిసిందే దీనిపై ప్రతిపక్షాధికార పక్ష నేతలు స్పందించడం సంతోషకరమన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా కొమ్మద్ది ఈశ్వరయ్య ఎన్నిక



**కడప, ఫిబ్రవరి 25, (వుదయం జిల్లా బ్యూరో)** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ ఆఫ్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) కడప జిల్లా కార్యదర్శిగా వీ.ఆర్.ఏ సంఘం రాష్ట్ర నేత కొమ్మద్ది ఈశ్వరయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి తెలిపారు. కడపలో సోమవారం జరిగిన జిల్లా మహాసభ లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గా నూతనంగా ఎన్నికైన కొమ్మద్ది ఈశ్వరయ్య మాట్లాడుతూ జిల్లాలో వీ ఆర్ ఏ లు, అంగన్వాడీ, ఆశ వర్కర్స్, భవనిర్మాణ, ఆటో వర్కర్స్ మొదలగు సంఘటిత అసంఘటిత కార్మికుల యొక్క సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తానని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల యొక్క సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు ఎక్కడ సమస్యలు ఎదుర్కొంటే అక్కడ ప్రత్యక్ష ఉద్యమం లో పాల్గొంటానని తెలిపారు. వీఆర్ఏలకు పే స్కేల్ వచ్చేంతవరకు పోరాటం చేస్తానని, కార్మికులకు కనీస వేతనములకై ఉద్యమ బాట పడతామన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా నన్ను ఎన్నుకునందుకు రాష్ట్ర, జిల్లా నాయకత్వం కు కృతజ్ఞతలు తెలిపారు.

## మెడికల్ మాఫియా అరికట్టాలని 28న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపు



**కడప, ఫిబ్రవరి 25, (వుదయం జిల్లా బ్యూరో)** ఈనెల 28న సిపిఐ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త ఆందోళన లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన జయప్రదం చేయాలని బుధవారం స్థానిక మైదుకూరు లో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ మాఫియా పెద్దఎత్తున విజృంభిస్తోందని, నిన్న జరిగిన పార్లమెంట్లో ఓ మహిళా ఎంపీ వైద్య రంగంలో జరుగుతున్న మోసాలను లోపాలను గురించి అనేక అంశాలుగా పాలకులు ముందు లేవనెత్తడం జరిగిందన్నారు. హెలు సంబంధించిన ఇన్సూరెన్స్ కంపెనీలు దృష్టిలో పెట్టుకొని దేశంలో వైద్యం జరుగుతోందన్నారు. పేషెంట్ హాస్పిటల్కు వెళ్తే వ్యాధి గురించి అడగకుండా ఏ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి హెల్త్ ఇన్సూరెన్స్ ఉందని రోగిని అడిగి వైద్యానికి ఉపక్రమించడం సిగ్గుచేటన్నారు. ఇటువంటి దారుణమైన పరిస్థితులు దేశంలో నెలకొన్నాయని పార్లమెంట్లో కూడా చర్చ జరిగిందన్నారు. వైద్యం చేసే వైద్యుడిగా రాజ్యాంగం కల్పించిన దానిని ఉపయోగించుకుని ప్రజల ఆరోగ్యంపైన దాడి చేస్తున్నారని అన్నారు. కేవలం లాభాపేక్షతప్ప వైద్యో నారాయణ హరి నినాదాన్ని పక్కనపెట్టి డబ్బులు సంపాదనే ధ్యేయంగా వైద్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఉన్నత ఆశయాలతో వైద్య విద్య, మంచి సేవా భావంతో వైద్యం అందిస్తున్న డాక్టర్లు ఉన్నారని అలాంటి వారిని తమ పార్టీ గౌరవిస్తుందని తెలిపారు. వైద్యం వ్యాపారం అనే పద్ధతిలో ఏదైనా ఒక రోగం వస్తే డయాగ్నస్టిక్ సెంటర్తో లింక్ చేసుకొని విపరీతంగా టెస్టులన్నీ రాసి డబ్బులు దోచే కార్యక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి శ్రీరాములు, ఏరియా కార్యదర్శి పి భాస్కర్, ఏ వి శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా బత్తల పవన్ నియామకం



**కడప, ఫిబ్రవరి 25, (వుదయం జిల్లా బ్యూరో)** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ నాయకత్వంలో నూతనంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా బత్తల పవన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాపై నమ్మకంతో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా నన్ను ఎన్ని కే చేసిన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి కి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కి, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ కి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు దయాకర్ రెడ్డి కి,నాగోతు రమేష్ నాయుడు కి, రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి కి,రాష్ట్ర అధికార ప్రతినిధి శశిభూషణ్ రెడ్డి కి, శ్రీశైల బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు కి, కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి కి నా ఇతర బిజెపి, బీజేవైఎం నాయకులకు, నాయకురాలకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.



## ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు

వైఎస్ఆర్సిపి కడప జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ కుంట్లపల్లి వెంకటేశ్వర రెడ్డి

**కడప, ఫిబ్రవరి 25, (వుదయం జిల్లా బ్యూరో)** ఇండియా - బాల్టిక్స్ పార్లమెంటరీ ఫ్రెండ్ షిప్ గ్రూప్ అధ్యక్షుడిగా వైఎస్ఆర్సిపి ఎంపీ మిథున్ రెడ్డి నామినేట్ చేసిన లోక్సభ స్పీకర్ ఓం బిర్లా 18 వ లోక్ సభలో ఇండియా - బాల్టిక్స్ పార్లమెంటరీ ఫ్రెండిప్ గ్రూప్ అధ్యక్షుడిగా వ్యవహరించనున్న డేరింగ్ డాషింగ్ డైనమిక్ నాయకుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి తిరుపతిలో తన నివాసంలో కలిసి న వైఎస్ఆర్సిపి కడప జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ కుంట్లపల్లి వెంకటేశ్వర రెడ్డి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఇలాగే మరిన్ని పదవులు అధిరోహించి ప్రజలలో మరింత మంచి పేరు తెచ్చుకోవాలని ఆ దేవుని కోరుకుంటూన్నాను.



## కర్మకాండల నిమిత్తం తక్షణ ఆర్థిక సాయం

**ఆత్మకూరు రూరల్ (వుదయం ప్రతినిధి) ఫిబ్రవరి 25వ తేదీ** ఆత్మకూరు మండలం, నువ్వూరుపాడు పంచాయతీ, నువ్వురుపాడు SC కాలనీకి చెందిన దేవరపాటి కొండయ్య వయసు రిత్యా అనారోగ్య కారణంగా ఆకస్మిక మరణం చెందాడు. ఈ సందర్భంగా పాత జంగాలపల్లి గ్రామస్థుడు స్వర్గీయ గడ్డం విజయ భాస్కర్ రెడ్డి గత మూడేళ్లుగా నువ్వూరుపాడు పంచాయితీలో మరణించిన వారికి అంత్య క్రియల నిమిత్తం తమ వంతుగా రూ.5000 రూపాయలు తక్షణ ఆర్థిక సహాయాన్ని ఆనవాయితీగా అందజేస్తూ వచ్చారు. విజయ భాస్కర్ రెడ్డి గారు అనారోగ్యంతో ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన జ్ఞాపకార్థంగా వారి సోదరుడు గడ్డం శ్రీనివాసులు రెడ్డి ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దేవరపాటి కొండయ్య కుటుంబ సభ్యులకు రూ.5000 తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా చనిపోయిన వారి కుటుంబ సభ్యులు, మరియు S.C. కాలనీ వాసులు గడ్డం శ్రీనివాసులు రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. పై కార్యక్రమంలో దేవరపాటి వెంకటేశ్వర్లు, దేవరపాటి తిరుపాలు, బోయిన చిన్న పెంచలయ్య పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ బస్తీపాటి నాగరాజు



**విజయవాడ ఫిబ్రవరి 25 వుదయం న్యూస్ బ్యూరో :** కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజుగురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దావెంకన్నతో కలిసి ఎంపీ బస్తిపాటి నాగరాజుకు ఎంపి కేశినేని శివనాథ్ సాదర స్వాగతం పలికారు. ఎంపి బస్తిపాటి నాగరాజు ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సన్మానించి కొండపల్లి బొమ్మ బహుకరించారు. . అనంతరం వీరంతా కాసేపు మార్చిలో జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలతో పాటు రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడుకున్నారు.

## నిజం తెలుసుకో రూప్ ... నీ దూప్ చెల్లదు

- అంతా మెనూ ప్రకారమే పిల్లలకి సప్లయ్
- అధికారుల సూచనల ప్రకారమే కాంట్రాక్టర్ సప్లయ్
- ఇది ఒక ప్రక్రియ.. మీకు తెలియదా!
- ఇంకా ఎంతకాలం నీ చిల్లర రాజకీయాలు మీడియా ముందుకు కాంట్రాక్టర్ షేక్ సిరాజ్



**నెల్లూరు, ఫిబ్రవరి 25, వుదయం న్యూస్:** నిజం తెలుసుకో రూప్.. ఇక నీ దూప్ మాటలు చెల్లవు అంటూ కాంట్రాక్టర్ షేక్ సిరాజ్ నెల్లూరు ఇంచార్జీ మేయర్ పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలకు చెందిన పిల్లలకు మెను ప్రకారమే స్నాక్స్ సప్లై చేశామని కాంట్రాక్టర్ సిరాజ్ పేర్కొన్నారు. ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ చేస్తున్న ఆరోపణలు అసత్యమని స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూప్ కుమార్ చేసిన విమర్శలను ఆయన తిప్పి కొట్టారు. ఇంకా ఎంతకాలం చిల్లర రాజకీయాలు చేస్తావు అంటూ రూప్ కుమార్ పై మండిపడ్డాడు. నిజం తెలుసుకో రూప్.. నీ దూప్ మాటలు చెల్లవంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రెస్ మీట్ లో కేవలం బోండాలు, బజ్జీలు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించడం ఎంతవరకు సబాబు అని ఆయన ప్రశ్నించారు. నీకు అవసరం అయితే పాఠశాలల హెడ్-మాస్టర్ దగ్గరకు వెళ్లి నిజాలు తెలుసుకోవాలని సూచించారు. అధికారులు వర్క్ ఆర్డర్ ఇస్తేనే దాని ప్రకారం కాంట్రాక్టర్ వర్క్ చేస్తారు ఇది ఒక ప్రక్రియ అన్నారు. పేద విద్యార్థులకు నిజాయితీగా మెనూలో ఉన్నవన్నీ మరియు లేనివి కూడా పేద పిల్లల కోసం సప్లై చేసామన్నారు. అంతేగాని ఇలాంటి నీచ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.



## అయ్యప్ప నగర్‌లో గద్దె క్రాంతి కుమార్ పర్యటన

### వృద్ధ దంపతులకు అండగా నిలిచిన టీడీపీ

**విజయవాడ ఫిబ్రవరి 25 వుదయం న్యూస్ బ్యూరో :** - బుధవారం ఉదయం 12వ అయ్యప్ప నగర్, గణేష్ రోడ్‌లో టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పర్యటించి, అక్కడ నివసిస్తున్న వృద్ధ దంపతులు మారెడ్డి పిచ్చిరెడ్డి, తులశమ్మల సమస్యలను తెలుసుకున్నారు. పట్టించుకునే వారు లేక నిరాశ–నిస్పృహల మధ్య జీవనం సాగిస్తున్న ఆ దంపతులకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదేశాల మేరకు నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం ఉచితంగా అందజేసి, ఖర్చుల కోసం రూ.1,000 నగదు సాయం చేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఇటీవల వృద్ధ దంపతులు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కలిసి వారి సమస్యలను ఆయనకు వివరించి ఆదుకోవాలని కోరారని, దానిపై ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వారికి సహాయం చేయాలని తనకు సూచించారని ఆ మేరకు డివిజన్ పార్టీ నాయకులతో కలిసి తాను ఈ సాయం అందజేసినట్లు తెలిపారు. తోటివారికి సహాయం చేయడంలో లభించే తృప్తి మరేదానితోనూ సమానం కాదని, సమాజంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దాతలు ముందుకు వచ్చి అవసరమైన వారికి చేయూతనివ్వాలి అని పిలుపునిచ్చారు.

అనంతరం డివిజన్‌లో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లో సిల్ట్ పూడికతీత పనులను కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబు, డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ కరీం, మేదరమెట్ల నారాయణ, సాయన బుజ్జి, మహమ్మద్ ఇబ్రహీం, బొర్రా బాలు, పఠాన్ హయత్ ఖాన్, మోటూరి బుచ్చిబాబు, కోడే సాంబశివరావు, సూర్యనారాయణ, యనమద్ది శ్రీనివాసరావు, మండవ రాంబాబు, బాజీ, ఫజురుల్ రబ్, మస్తాన్ తదితరులు ఉన్నారు.



# జాతీయం-అంతర్జాతీయం



## అనిల్ ఇల్లు జప్తు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (వుదయం)ః**

దేశంలోని బడా వ్యాపారవేత్త అనిల్ అంబానీ రూ. 3,716 కోట్ల అబోడ్ భవనాన్ని బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టొరేట్ జప్తు చేసినట్టు ఆ విభాగ వర్గాలు చెబుతున్నాయి. అనిల్‌పై నడుస్తున్న మనీ లాండరింగ్ దర్యాప్తులో భాగంగా ఇడి ఈ చర్య తీసుకుంది.అంబానీకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) బ్యాంకు నుమోసం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఏజెన్సీ విచారణలో భాగంగా భవనాన్ని జప్తు చేయడానికి తాత్కాలిక ఉత్తర్వు జారీ చేసినట్టు బుధవారం అధికార వర్గాలు తెలిపాయి.ఈ ఇల్లు ముంబైలోని పాలి హిల్ పరిసరాల్లో ఉంది. మరోవైపు, అంబానీని ఫిబ్రవరి 26న దర్యాప్తులో పాల్గొనమని పిలిచారు.సమన్లకు స్పందించి ఆయన హాజరు అయితే, అంబానీని ప్రశ్నించడం ఇది రెండోసారి అవుతుంది. ఆయన వాంగ్మూలాన్ని పిఎంఎల్ ఎ కింద నమోదు చేశారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్‌పై బ్యాంకు మోసం, ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఫిర్యాదులను దర్యాప్తు చేయడానికి ఫెడరల్ ఏజెన్సీ ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు, దర్యాప్తులో భాగంగా రూ. 12,000 కోట్ల విలువైన ఆస్తులను ఇడి జప్తు చేసి, రిలయన్స్ గ్రూప్ కంపెనీలపై మూడు ఇసిఐఆర్‌లు లేదా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసు సమాచార నివేదికలను దాఖలు చేసింది. రిలయన్స్ గ్రూప్ కంపెనీ అయిన ఆర్‌కామ్, రూ. 40,000 కోట్ల రుణ ఎగవేతపై దర్యాప్తు జరుగుతోంది. గత వారం విచారణలో అంబానీ కోర్టు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లనని హామీ ఇచ్చారు. న్యూయార్క్ లో ఒక విలాసవంతమైన నివాసం కొనుగోలు కేసులో టీనా అంబానీకి సమన్లు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఆర్‌కామ్ మాజీ ఎగ్జిక్యూటివ్ పునీత్ గార్గ్‌ను ఏజెన్సీ అరెస్టు చేసి, 2023లో ఆ ఆస్తిని అతను మోసపూరితంగా విక్రయించాడని తెలిపింది. 2025లో అమ్మకం గురించి కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియజేసినట్లు తెలిసింది.


**IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O.S. No. 499 OF 2026**

**Between:**
1. Smt. Panditi Ramani Padma, W/o. Late Sri. Panditi Venkateshwar Rao, Aged about: 60 years, Occ: House hold, R/o. H. No. 5-9-22/58, Adarshnagar, Hyderabad.
2. Sri. Panditi Chaithanya Deep, S/o. Late Sri. Panditi Venkateshwar Rao, Aged about 45 years, Occ: Private Employee, R/o. H. No. 5-9-22/58, Adarshnagar, Hyderabad.
3. Smt. Panditi Lakshmi Meenakshi, D/o. Late Sri. Panditi Venkateshwar Rao, Aged about: 43 years, Occ: House hold, R/o. H. No. 5-9-22/58, Adarshnagar, Hyderabad.

...Plaintiffs

AND

1. All concerned
2. The Tahsildar, Nampally, Hyderabad ...Defendants

To
All Concerned

The Defendant No.1 is hereby put to notice that the above referred Plaintiffs have filed above suit for declaring themselves as legal heirs of **LATE SRI. VEKATESHWAR RAO.** The above Hon'ble Court ordered for taking out publication against the Defendant No.1 and posted said suit on **16.03.2026** for their appearance. If any persons having any claim/s or objections etc. in the above regard, may appear on said date before the above Hon'ble court at 10.30 A.M. either in person or through their counsel, and submit their version/s. If there are no such claims received on said date, this Hon'ble court will proceed and dispose of suit hearing the other parties to suit.

**(By Order of Hon'ble Court)**

Sd/-
**G. Shashidhar Reddy & Associates Advocates**
**Flat no 306, VNR Complex, Kachiguda, Hyderabad-27**



**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O.S. No. 500 of 2026**

**Between:**
1. Sri. Krovvidi Subrahmanyam S/o Late K H R V Subaraya Sarma, Aged about 80 years, Occ: Retired, R/o 16-2-752/17, Gaddiannaram, SBH Colony, Hyderabad.
2. Smt. Kallakuri Janaki Rani, W/o Venkata Ramana Chandrasekhar, Aged about: 56 yrs, Occ: House hold, R/o: H.no: 27-12-6, Timmaraju street, Sriram puram, Bhimavaram, Dist: west Godavari, Andhra Pradesh 534201.
3. Smt. Ayyagaru Suneeta, W/o Ayyagaru Srinivas Rao, Aged about: 55 yrs, Occ: House hold, R/o: H.no: 16-2-752/17, Gaddiannaram, SBHColony,Hyderabad

...Plaintiffs

AND

1. All concerned
2. The Tahsildar, Saidabad, Hyderabad ...Defendants

To
All Concerned

The Defendant No.1 is hereby put to notice that the above referred Plaintiffs have filed above suit for declaring themselves as legal heirs of **LATE SRI. VEKATESHWAR RAO.** The above Hon'ble Court ordered for taking out publication against the Defendant No.1 and posted said suit on **16.03.2026** for their appearance. If any persons having any claim/s or objections etc. in the above regard, may appear on said date before the above Hon'ble court at 10.30 A.M. either in person or through their counsel, and submit their version/s. If there are no such claims received on said date, this Hon'ble court will proceed and dispose of suit hearing the other parties to suit.

**(By Order of Hon'ble Court)**

Sd/-
**G. Shashidhar Reddy & Associates Advocates**
**Flat no 306, VNR Complex, Kachiguda, Hyderabad-27**


## విదేశీ, భారత వ్యతిరేక శక్తుల చేతిలో కీలు బొమ్మ రాహుల్

### కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (వుదయం)ః**

భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం సంప్రదింపులలో కీలకపాత్ర పోషించిన కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు. ప్రధాని రాజీపడ్డారని మాత్రమే కాకుండా పలు తీవ్రమైన ఆరోపణలు రాహుల్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలను తిప్పి కొడుతూ, రాహుల్‌ను విదేశీ శక్తులు, భారత వ్యతిరేక శక్తులు, భారత వ్యతిరేక సంస్థల చేతిలో కీలుబొమ్మగా గోయల్ అభివర్ణించారు.

ఒక విధంగా రాహుల్ గాంధీ దేశం, ప్రపంచం ఎదుట రాజకీయాల పట్ల అహంకారపూరిత వైఖరిని ప్రదర్శించారు. ఆయన విదేశీ శక్తులు, భారత వ్యతిరేక శక్తులు, భారత వ్యతిరేక సంస్థలు, భారత వ్యతిరేక ప్రభుత్వాల చేతుల్లో కీలుబొమ్మ తప్ప మరొకటి కాదు. రాహుల్ గాంధీ, గాంధీ కుటుంబం నేడు ఆ శక్తుల ఎదుట రాజీపడి, పార్లమెంటులో అయినా, బయట అయినా, విలేకరుల సమావేశంలో అయినా ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారు, అని గోయల్ ఆరోపించారు.

రాహుల్ ప్రధాని మోడీ రాజీ పడ్డాడు అని పదే పదే ఆరోపించడం గురించి మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకుడు దేశాన్ని మోసం చేస్తున్నారని , దేశ ప్రజల ప్రయోజనాలను పూర్తిగా పణంగా పెడుతున్నారని విమర్శించారు.

బహుశా వారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజాదరణ, నూతన భారతం, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో భారత్ ఆధిపత్యాన్ని సహించలేక పోతుండవచ్చని ఆయన అన్నారు. అందుకే వారు ప్రజలతో అబద్ధాలు ఆడుతూ పదే పదే దేశ ప్రయోజనాలతో రాజీపడుతున్నారు. ఇది ఇటీవలి కాలం నాటి ఘటన కాదు అని గోయెల్ అన్నారు.

దేశాన్ని పాలించిన గాంధీ కుటుంబ సభ్యులందరినీ దోషిగా నిలబెట్టిన కేంద్ర మంత్రి, ఆ వంశం ఎప్పుడూ దేశ ప్రయోజనాలను పణంగా పెట్టడానికి వెనుకాడలేదు అని ఆయన విమర్శించారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వ కాలంలో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరించడం చూశారు. కొన్నిసార్లు విలేకరుల ఎదుటే కేబినెట్ నిర్ణయాలను చించివేశారు. ప్రధానమంత్రిని అగౌరవపరచడం, జాతీయ సలహా మండలి ద్వారా ప్రభుత్వాన్ని నడపడం, దేశంపై వామపక్ష భావజాలాన్ని రుద్దడం? సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సమాంతర మంత్రివర్గాన్ని నడిపి దేశాన్ని పణంగా పెట్టేవారు అని గోయల్ నిశితంగా విమర్శించారు.మరింత గతంలోకి వెళ్లి, రాజీవ్ గాంధీ హయాంలో విస్తృతంగా ప్రచురితమైన, ఆయన ప్రభుత్వ పతనానికి, అపఖ్యాతికి కారణమైన బోఫోర్స్ కుంభకోణాన్ని ఆయన పట్టి చూపుతూ నెహ్రూగాంధీ కుటుంబంపై దాడి చేశారు.

దేశ ప్రయోజనాలను పణంగా పెట్టింది సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మాత్రమే కాదు, రాజీవ్ గాంధీ కూడా ఆ పనికి ఎప్పుడూ వెనుకాడలేదు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు, విదేశాంగ మంత్రి స్వీడిష్ అధికారులను కోరడం ద్వారా బోఫోర్స్ కుంభకోణంలో దర్యాప్తును ఆపడానికి ఎలా ప్రయత్నించారో మనందరికీ తెలుసు. స్నేహితుడు క్వాటరాచీని రక్షించడానికి, నిజాయితీగల దర్యాప్తును ఎలా నిరోధించారో మనందరికీ తెలుసు. బోఫోర్స్ కేసులో కాంగ్రెస్, రాజీవ్ గాంధీ ఏ పాత్ర పోషించారో తెలియదు, కానీ గాంధీ కుటుంబం ప్రపంచం ముందు దేశాన్ని కళంకం చేసి, దేశ ప్రయోజనాలతో రాజీపడేలా చేసిందని గోయల్ ఆరోపించారు.

"కాంగ్రెస్ పార్టీకి సిఐఎ నిధులు సమకూర్చింది" అనే అంబాసిడర్ మోయ్నిహాన్ వాదనలను ప్రస్తావించడం ద్వారా ఇందిరా గాంధీ భారతదేశ ప్రయోజనాలతో రాజీ పడ్డారని సీనియర్ బిజెపి నాయకుడు ఆరోపించారు.

దేశ ప్రయోజనాలతో రాజీ పడటంలో ఇందిరా గాంధీ తక్కువ తినలేదు. ఎన్నికల కోసం సిఐఎ కాంగ్రెస్ పార్టీకి పదేపదే నిధులు అందించిందని, కాంగ్రెస్ పార్టీ సిఐఎ ద్వారా తన రాజకీయాలను నడిపిందని రాయబారి మోయ్నిహాన్ ఎలా ధృవీకరించారో మనం చూశాం అని గోయల్ అన్నారు.

రాహుల్ పత్రికా ప్రతినిధులతో ప్రవర్తించే తీరుపై కూడా మంత్రి దాడి చేశారు. ఆయన నిర్దేశిత విలేకరుల సమావేశాలను ఉద్దేశించి మాత్రమే ప్రసంగించారని ఆరోపించారు.పత్రికలతో ఆయన ప్రవర్తనను చూశాం. బిజెపి కార్యకర్తగా ముద్రవేయించుకోకుండా రాహుల్ గాంధీని అసౌకర్యవంతమైన ప్రశ్న కూడా అడగలేరు. ఆయన లిఖితపూర్వకంగా ఇచ్చిన ప్రశ్నలు తప్ప మరే ఇతర ప్రశ్నలను తీసుకోలేరు. అలాంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీని నడిపిస్తూ దేశంతో ఆటలాడుతున్నాడు. వారు దేశ ప్రజల ప్రయోజనాలను పూర్తిగా పణంగా పెడుతున్నారు అని గోయల్ ఆరోపించారు.

రాహుల్ గాంధీ మంగళవారం ప్రధాని మోడీపై తీవ్రమైన ఆరోపణలు చేశారు, తన మంత్రి హర్దీప్ పూరి, పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ ప్రయోజనాల కోసమే ప్రధాని మోడీ అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించిన విషయం తెలిసిందే.

## పాక్- భారత్ యుద్ధాన్ని ఆపించా



ట్రంప్ పాత పాట

**వుదయం డెస్క్, ఫిబ్రవరి 25ః**

భారత్, పాకిస్తాన్‌ల మధ్య అణు యుద్ధంతో సహా తాను ఎనిమిది యుద్ధాలను నిలిపివేయించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం నాడు మరొకసారి పాడిన పాటే పాడారు. అయితే, ఆపరేషన్ సిందూర్‌ను తాను నిలిపివేయించి ఉండకపోతే పోతే దాదాపు 35 మిలియన్ల మంది మరణించి ఉండేవారని తనకు షెహబాజ్ షరీఫ్ చెప్పినట్టు కొత్తగా పేర్కొన్నారు.నా తొలి పది నెలల కాలంలో ఎనిమిది యుద్ధాలను నిలిపివేయించాను, భారత్‌పాక్‌ల మధ్య అణుయుద్ధమే జరిగి ఉండేది. నా జోక్యం లేకపోయి ఉంటే 35 మిలియన్ల మంది మరణించి ఉండేవారని పాక్ ప్రధాని అన్నారు అని ట్రంప్ పేర్కొన్నారు.రెండవసారి పదవిని చేపట్టిన తర్వాత తన తొలి స్టేట్ ఆఫ్ యూనియన్ ఉపన్యాసం చేస్తూ తాను సాధించిన విజయాలను ఆయన పట్టిచూపారు. తాను ఓవల్ ఆఫీస్‌లోకి వచ్చిన 10 నెలల్లో ఎనిమిది యుద్ధాలను ఆపానన్నారు.తాను ఇజ్రాయెల్ హమాస్, ఇజ్రాయెల్ ఇరాన్, ఈజిప్ట్ ఇథియోపియా, భారత్‌పాకిస్తాన్, సెర్బియా కొసోవో, ర్వాండా డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, అర్మేనియా అజర్బైజాన్, కంబోడియా థాయ్‌లాండ్ ల మధ్య సంఘర్షణలను నిలిపివేయించానని చెప్పుకున్నారు. నాలుగు రోజుల యుద్ధం సమయంలో ఇరు దేశాల మధ్య శాంతిదూత పాత్ర పోషించానంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత్ ఇంతకు ముందు పదే పదే తిప్పికొట్టింది. ఘర్షణను నిలిపివేయించడంలో ట్రంప్ పాత్ర గురించి ప్రశ్నించినప్పుడు, యుఎస్ అప్పుడు యునైటెడ్ స్టేట్స్‌లో ఉందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ జోక్ వేశారు.మూడవ పక్ష జోక్యాన్ని తిరస్కరిస్తూ, పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డిజిఎంఒ) తన భారత డిజిఎంఒను సైనిక హాట్‌లైన్‌లో సంప్రదించి, దాడిని ఆపమని న్యూఢిల్లీని అభ్యర్థించారని, దీని ఫలితంగా విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి చెప్పినట్లుగా విరమణ ఒప్పందం జరిగిందని భారతదేశం నిరంతరం వాదిస్తోంది.


**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD**
**O.S. No. 98 of 2026**

**Between:**
G Udaya Gouri ...Plaintiffs

AND

1 The Joint Transport Commissioner
2 All Concerned ...Defendants

The General Public are hereby informed that Mrs G Udaya Gouri has filed the suit seeking declaration as legal heirs of Late Kolla Abhishek. If any member of the general public has any objection with respect to the grant of such declaration, they are required to appear in person or through a duly appointed advocate before the Hon'ble I Senior Civil Judge, City Civil Court at Hyderabad on 20-03-2026 at 10:30 AM and place their objections, if any. In absence thereof, the court shall proceed to decide the matter based on the material available on record.

**(BY ORDER OF THE COURT)**

Sd/-
**Ashish Kale**
**Advocate**
**Flat no.502, Lake Melody Apartment, Rajbhavan Road, Somajiguda, Hyderabad.**


## ఇజ్రాయెలకి మోడీ మూడోసారి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (వుదయం)ః**

రెండు రోజుల ఇజ్రాయెల్ పర్యటన కోసం ప్రధాని నరేంద్రమోడీ బుధవారం బయలుదేరి వెళ్లారు. ప్రధానిగా ఆయన ఆ దేశానికి వెళ్లడం ఇది రెండవసారి ప్రధానిగా మోడీ తొలిసారి 2017లో ఇజ్రయెల్ వెళ్లారు. ఆ యూదు దేశానికి వెళ్లిన తొలి భారతీయ ప్రధాని ఆయన. కాగా, ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2006లో ఇజ్రాయెల్‌లో పర్యటించారు.

**గుజరాత్ ముఖ్యమంత్రిగా 2006లో పర్యటన**

రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన 2006 మేలో ఇజ్రాయెల్‌కు వెళ్లారు.ఆ పర్యటన సందర్భంగా, ఇజ్రాయెల్ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ వ్యవసాయ సాంకేతిక ప్రదర్శన అగ్రిటెక్ 2006కు హాజరయ్యారు. ఆయన భారతీయ ప్రతినిధి బృందంలో ఒకరు. భారతీయ బృందంలో దేశ వ్యవసాయ రంగానికి ప్రాతినిధ్యం వహించే ముఖ్యమంత్రులు, సీనియర్ ప్రతినిధులు ఉన్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రిగా, ప్రతి నీటి బిందువుకు మరింత పంట అన్న నినాదం కింద ఇజ్రాయెల్ ఇండియా ఫోరంలో ఆయన గుజరాత్ వ్యవసాయ విజన్‌ను ప్రదర్శించారు. బహిరంగ వేదికలపై ఆ పదబంధాన్ని మోడీ ఉపయోగించడం బహుశ అదే తొలిసారి కావచ్చు. అనంతరకాలంలో ఆ నినాదం దేశ జాతీయ సూక్ష్మ నీటిపారుదల కార్యక్రమమైన ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన ప్రధాన లక్ష్యంగా మారింది. గుజరాత్ అంతర్గత ప్రతినిధి బృందం నివేదిక ప్రకారం, మోడీ ప్రెజెంటేషన్ గరిష్ట ప్రశంసలను అందుకుంది. ఇజ్రాయెల్ కూడా తమ స్వంత వ్యవసాయ పద్ధతికి ప్రాథమిక సూత్రంగా మోర్ క్రాప్ పర్ డ్రాప్ అన్న నినాదాన్ని అందిపుచ్చుకుంది.

భారత ప్రతినిధి బృందం ఇజ్రాయెల్‌లోని ప్రత్యేకమైన సామూహిక వ్యవసాయ క్షేత్రాలైన కిబ్బుట్జిమ్‌ను సందర్శించింది. ఇక్కడ భూమి, శ్రమ, వనరులు సంయుక్త యాజమాన్యంలో, నిర్వహణలో ఉన్నాయి. తర్వాత ఆ దేశంలోని ప్రముఖ వ్యవసాయ పరిశోధనా సంస్థ వోల్కాని సెంటర్‌ను సందర్శించింది. వ్యవసాయానికి నేరుగా ఉపయోగించేందుకు మురుగునీటిని శుద్ధి చేస్తున్న నీటి నిర్వహణ సౌకర్యాలు, క్రియాశీలకంగా ఉన్ననీటి శుద్ధి కర్మాగారాలను కూడా ఈ బృందం సందర్శించింది.

గుజరాత్ ప్రభుత్వ అనుబంధ సంస్థతో అప్పటికే చేతులు కలిపిన నేటాఫిమ్ అధికారులతో కూడా సీఎం మోడీ చర్చించారు. గుజరాత్ కరువు పీడిత జిల్లాలకు బిందు సేద్యం, నర్మదా కాలువ నీటి నెట్‌వర్క్‌లో



నేటాఫిమ్ సంభావ్య పాత్ర వంటి ప్రతిపాదనలను ఆయన చర్చించారు.డీశాలినేషన్, మురుగునీటి రీసైక్లింగ్ , క్లౌడ్ సీడింగ్ టెక్నాలజీలపై తహాల్ గ్రూప్ నిర్వహించిన పూర్తి సాంకేతిక సెమినార్‌లో కూడా ఆయన పాల్గొన్నారు, తరువాత దేశవ్యాప్తంగా అమలు చేసిన నీటి ఇంజనీరింగ్‌పై పని అవగాహనను కూడా కలిగి ఉన్నారు.

**ప్రధానిగా 2017 పర్యటన**

ప్రధాని మోడీ 2017లో తొలిసారి ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లారు. ఆ సమయంలో ఆ దేశాన్ని సందర్శించిన తొలి భారత ప్రధానిగా ఆయన నిలిచారు. జూలై 46 వరకు జరిగిన ఈ పర్యటనలో, ప్రధానమంత్రి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో పరస్పర ఆసక్తి ఉన్న అంశాలపై వివరణాత్మక చర్చలు జరిపారు. ఇరు దేశాలు నీరు వ్యవసాయంలో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయడానికి అంగీకరించాయి.

ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా భారత్ ఇజ్రాయెల్‌తో సైన్స్, వ్యవసాయం, సాంకేతికతలకు సంబంధించిన అనేక ఒప్పందాలపై సంతకాలు చేసింది. పారిశ్రామిక అభివృద్ధి లో పరిశోధన కోసం 40 మిలియన్ డాలర్ల ద్వైపాక్షిక సాంకేతిక ఆవిష్కరణ నిధి ఏర్పాటు చేయాలన్న ఒప్పందం కూడా ఇందులో ఉంది. అణు గడియారాలు, చిన్న ఉపగ్రహాలకు ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ వ్యవస్థల వరకు తమ తమ అంతరిక్ష ఏజెన్సీల మధ్య సహకారంపై కూడా ఇరుదేశాలూ ఒప్పందాలు చేసుకున్నాయి.తొలి రోజున ప్రధాని ఇజ్రాయెల్ అధికారిక హోలోకాస్ట్ మెమోరియల్ యాద్ వాషెంకు వెళ్లారు. అక్కడ ఆయన, నెతెన్యాహూ హాల్ ఆఫ్ నేమ్స్‌ను కలిసి సందర్శించి, అనంతరం స్మారక కార్యక్రమానికి హాజరయ్యారు. మరురోజు మోడీ, 26/11 ముంబై తీవ్రవాద దాడిలో అనాథ అయిన ఇజ్రాయెలీ బాలుడు మోషే హోల్‌ట్‌జ్‌బెర్గ్‌ను కలుసుకున్నారు. దానితో పాటుగా టెల్ అవీవ్‌లోని కన్వెన్షన్ సెంటర్‌లో అక్కడ ఉంటున్న నాలుగువేల మంది భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు.

తన పర్యటన చివరి రోజున ప్రధాని మోడీ మొదటి ప్రపంచ యుద్ధంలో ఒట్టమాన్ సామ్రాజ్య శక్తుల నుంచి ఆ నగరాన్ని కాపాడేందుకు తమ జీవితాలను అర్పించిన భారతీయ సైనికులకు నివాళులు అర్పించేందుకు హైఫాకు వెళ్లారు.ఆ తర్వాత, నెతన్యాహూతో కలిసి ప్రధాని మోడీ ఓల్గా బీచ్‌కు వెళ్లారు. అక్కడ వారు సముద్ర గర్భంలో పని చేసే డీశాలినేషన్ వాహనం ప్రదర్శనను తిలకించారు. బీచ్ లో నడుస్తూ ఇద్దరు నాయకులూ దీర్ఘమైన చర్చ చేశారు.

## హేమంత్ సోరెన్ కు సుప్రీంలో ఊరట



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (వుదయం)ః**

జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కు వ్యతిరేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాఖలు చేసిన కేసులో విచారణ ప్రక్రియను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆరోపిత భూమి సంబంధిత కేసులో ఇడి జారీ చేసిన సమన్లను పదే పదే ధిక్కరిస్తుండడంతో ఈ కేసు నమోదు అయింది.ప్రభుత్వ ఉద్యోగి జారీ చేసిన సమన్లను ధిక్కరించిన వ్యక్తిని శిక్షించడానికి ఉద్దేశించిన ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి) సెక్షన్ 174 కింద సోరెన్‌పై కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇడి ఏడు సమన్లు జారీ చేసినప్పటికీ సోరెన్ విచారణకు హాజరు కావడానికి నిరాకరించారని ఆ సంస్థ ఆరోపించడంతో 2024లో ఈ కేసు నమోదు చేశారు. సీజెఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఇడికి నోటీసు జారీ చేస్తూ, ఈ లోపల కేసులో విచారణను నిలిపివేయాలని తీర్పు చెప్పింది. సెక్షన్ 174 ఐపిసి కింద గరిష్టంగా ఒక నెల సాధారణ జైలు శిక్షను విధించవచ్చు. అదే సమయంలో, ఆరోపిత కేసుకు సంబంధించి దర్యాప్తు చేస్తున్న ఫిర్యాదులలో ఎక్కువ భాగంపై దృష్టి పెట్టాలని కోర్టు ఇడి కి గుర్తు చేసింది.అతడిపై అనేక ఫిర్యాదులు మీ వద్ద ఉన్నాయని మేం వార్తాపత్రికల్లో చదివాం. మీరు వాటిపై దృష్టి పెట్టండి. దానివల్ల ఒక నర్మాణాత్మక ఫలితం మీకు లభిస్తుంది అని జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. మీ ఉద్దేశ్యం నెరవేరింది. ప్రస్తుత ప్రాసిక్యూషన్ ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన అతడిని వేధించడమే లక్ష్యంగా పెట్టుకుందని సోరెన్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి, న్యాయవాది ప్రజ్ఞా బాఘేల్ అన్నారు. విచారణ దాదాపు పూర్తయింది. నాకు సమన్ల తర్వాత సమన్లు వస్తున్నాయి. మీరు ఈ విధంగా ముఖ్యమంత్రిపై ఎందుకు కక్ష సాధించాలనుకుంటున్నారు?

తాము ఏడు సమన్లు జారీ చేశామని, ఒక్కసారి కూడా ఆయన హాజరుకాలేదని ఇడి తరుపు వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ (ఎఎస్‌జి) అనిల్ కౌశిక్ తెలిపారు.సమన్లు జారీ చేసిన భూమి కేసుకు సంబంధించిన ప్రధాన కేసులో సోరెన్ ఇప్పటికే బెయిల్‌పై బయట ఉన్నాడని కోర్టు పేర్కొంది.అంతేకాక, ఇటువంటి సహకారం లేకపోవడం వల్ల తీవ్ర నేరమైన మనీలాండరింగ్ దర్యాప్తుకు ఆటంకం ఏర్పడుతోందని, ఇది వందల కోట్ల రూపాయల విలువైన నేరాలకు సంబంధించిందని, ప్రజా ప్రతినిధి అయిన సోరెన్ సహకరించకుండా, దర్యాప్తులో చేరడానికి ఇష్టపడటం లేదని ఇడి సమర్పించింది.బొగ్గు, మైనింగ్ కాంట్రాక్టు కుంభకోణాల నేరం ద్వారా సోరెన్ సంపాదించిన ఆస్తులపై ఇడి చేపట్టిన దర్యాప్తుకు సంబంధించి సోరెన్‌కు సమన్లు జారీ చేశారు. అతను సంపాదించిన, కలిగి ఉన్న అన్ని ఆస్తుల వివరాలను అందించాలని సమన్లలో కోరారు.ఇడి ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న ట్రయల్ కోర్టు మార్చి 4, 2024 నాటి ఉత్తర్వుతో సహా సెక్షన్ 174 ఐపిసి కింద తనపై ఉన్న కేసు విచారణపై స్టే విధించేందుకు జనవరి 15న జార్ఖండ్ హైకోర్టు నిరాకరించడాన్ని సవాలు చేస్తూ సోరెన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అన్ని సమన్లు పిటిషనర్‌కు అందాయి, కానిఅతడు సంబంధిత అధికారి ఎదుట హాజరు కాలేదు. అయితే, అతడు చట్టానికి కట్టుబడి సంబంధిత అధికారి ముందు వ్యక్తిగతంగా హాజరు కావలసి ఉన్నప్పటికీ హాజరుకాలేదు అని హైకోర్టు ఉత్తర్వు పేర్కొంది.సంబంధిత అధికారి ఎదుట హాజరు కాకపోవడానికి తనకు కారణాలు ఉన్నాయని, ప్రతి సమన్లకు తాను సమాధానం పంపానని సోరెన్ హైకోర్టులో వాదించారు. రికార్డులో అందుబాటులో ఉన్న విషయాల దృష్ట్యా, పిటిషనర్ కోరిన అంశాన్ని ఈ దశలో అంగీకరించాల్సిన సందర్భం ఇది కాదు అని హైకోర్టు పేర్కొంది.


**IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS COMPLEX, AT HYDERABAD**
**O.S.No. 472 OF 2026**

**Between:**
1. C.K. Srinivas S/o Late Dr C. Krishnaswamy Rao,. Aged about 75 yrs, Occ: Retd employee, R/o Flat No. 401, Block-B, 1-8-506/55A, Nishchal Tanmay Apts, Prakash Nagar, Begumpet, Secunderabad.500016.
2. C.S. Bharath, S/o C.K.Srinivas, Aged about 48 yrs, Occ: Pvt Employee, R/o B-602, G-Corp Residence, St Bed 1st Block, Opp Nirguna Mandir, Koramangala, Banglore, Karnataka-560034.
3. C.S. Sharath, S/o C. K. Srinivas, Aged about 45 yrs R/o Flat No. 401, Block-B,1-8-506/55A, Nishchal Tanmay Apts, Prakash Nagar, Begumpet, Secunderabad.500016.
4. C.S.Rohit, S/o C. K. Srinivas, Aged about 38 yrs R/o Flat No. 401, Block-B,1-8-506/55A, Nishchal Tanmay Apts, Prakash Nagar, Begumpet, Secunderabad.500016.

...Plaintiffs

AND

1. LIC Housing Finance Ltd. 304, 3rd Floor, Mythrivanam, HMDA Complex, Ameerpet, Hyderabad. 500038.
2. All Concerned.

...Defendants

**NOTICE**

To,
AllConcerned

Please take notice that the above named Plaintiffs filed O.S.No. 472 of 2026, against ALL CONCERNED to declare them as the legal heirs of Late Smt. C.S. Sandhya W/o C.K. Srinivas. In case if any of them have any claims or objections, they may appear before the Hon'ble XXI Junior Civil Judge, City Civil Court, At Hyderabad, on 13-03-2026 at 10:30 AM, either in person or through your counsel on the said date, failing which order will be passed on your absence.

**(By Order of Hon'ble Court)**


Sd/-
**M/s VENNAMRAJ VENKATESHWAR RAO**
**VENNAMRAJ VIJAY KUMAR**
**VENNAMRAJ PRANAY KUMAR**
**ADVOCATES**
**Office at: "VENNAMRAJ ASSOCIATES" #110 & 111, 1st FLOOR, JADE ARCADE, M.G. ROAD, PARADISE CIRCLE, SECUNDERABAD – 500003**



> ఇది అమెరికాకు స్వర్ణయుగం కాంగ్రెస్ (పార్లమెంట్) సభ్యులు నాతోటి అమెరికన్లకు నేను చెబుతున్నదేమిటంటే మనజాతి మళ్లీ తన పూర్వస్థానానికి చేరుకున్నది. పూర్వం కంటే బలంగా గొప్పగా పెద్దగా సంపన్నంగా తయారైంది. ఏడాది క్రితం మనదేశం ఒక మృతదేశం ఇప్పుడు ప్రపంచమంతటా ఆకర్షణీయమైన దేశంగా ప్రకాశిస్తోంది. నేను మళ్లీ అధ్యక్ష పదవి చేపట్టడానికి ముందు నాలుగేళ్లలో అమెరికాకు వచ్చిన కొత్త పెట్టుబడులు ఒక ట్రిలినియన్ డాలర్లు మాత్రమే కాగా గత పన్నెండు మాసాల్లో ప్రపంచమంతటినుంచీ పద్దెనమిది ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులకు అంగీకారాలు వెల్లువెత్తి వచ్చాయి.
>
> **- స్టేట్ ఆఫ్ యూనియన్ ప్రసంగంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్**

## వే'మన'పద్యం

**అనువుగాని చోట నధికుల మనరాదు**
**గొంచమైన నదియు గొదువగాదు**
**గొండ యద్దమందు గొంచమైయుండదా**
**విశ్వదాభిరామ! వినురవేమ**



## సంపాదకీయం

# సి జె ఐ ఆగ్రహం

సంయమనానికి , సమగ్ర దృష్టికి చిహ్నమైన దేశ అత్యున్నత న్యాయస్థానానికి కోపం వచ్చిందంటే దానిని ఆకారణ ఆగ్రహం అని అనుకోలేము. అందుకు గల కారణాలు తెలుసుకోవడం జాతి హితం రీత్యా అవసరం.జాతీయస్థాయిలో పాఠ్య పుస్తకాల ప్రచురణను పర్యవేక్షించే జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ ఎన్ సి ఇ ఆర్ టి, ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్ర పాఠ్య పుస్తకంలో కొత్తగా చేర్చిన'మన సమాజంలో న్యాయవ్యవస్థ పాత్ర:అనే పాఠం భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) దృష్టికి వెళ్ళింది.న్యాయవ్యవస్థలో అవినీతి సవాలుగా మారిందని ఈ పాఠంలో చేసిన వ్యాఖ్యపై జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా కేసులు పేరుకుపోవడం, న్యాయమూర్తుల కొరత వంటి అంశాలను పాఠంలో ప్రస్తావించారు.ఈ పాఠంలోని అంశాలు న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బ తీసే ఉద్దేశంతో చేర్చినవిగా ఉన్నాయని సూర్యకాంత్ అభిప్రాయ పడ్డారు న్యాయవ్యవస్థ పేరు ప్రతిష్ఠలకు విఘాతం కలిగించేందుకు, దానికి అపఖ్యాతి తెచ్చేందుకు ఎవరినీ అనుమతించబోమని సిజెఐ చేసిన వ్యాఖ్యానం ఇది ఆయనను ఎంతగా కలత చెందించిందో తెలియజేస్తున్నది.అగ్ర న్యాయస్థానం దీనిని తనంతటతానుగానే కేసుగా తీసుకున్నది. చట్టం తనపని తాను చేసుకుపోతుందని సి జె ఐ ప్రకటించారు .సి జె ఐ అభ్యంతరం తో ఎన్ సి ఇ ఆర్ టి ఆ పుస్తకాన్ని తన వెబ్ సైట్ నుంచి వెనువెంటనే తొలగించివేసింది.ఈ పాఠాన్ని సమీక్షస్తున్నామని వెల్లడించింది. అంతటితో ఆ వ్యవహారం ముగిసిపోయింది అని అనుకోలేము.జాతీయ స్థాయి పాఠ్య పుస్తకాల కూర్పరి సంస్థకు ఈ మాత్రం ఇంగిత జ్ఞానం లేదనుకుందామా? ఇది పైనుంచి ఎవరో ఉద్దేశపూర్వకంగా చేయించిన పనే అనిపిస్తే తప్పు పట్టగలమా?ఎన్ సి ఇ ఆర్ టి పాఠ్య పుస్తకం లోని ఈ పాఠాన్ని సీనియర్ న్యా యవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వీ లు కోర్టు నడుస్తున్నప్పుడే తన దృష్టికి తీసుకు రాగా సి జె ఐ ఆ విధంగా స్పందించారు.ఆయనతో బాటు ధర్మాసనంలో గల జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి వ్యాఖ్యానిస్తూ ఇలాంటి పాఠాన్ని పాఠ్య పుస్తకంలో చేర్చడం రాజ్యాంగ సమగ్రతను దెబ్బతీస్తుందని అన్నారు.రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో భాగమైన శాసన నిర్మాణ, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థల మధ్య అధికారాల విభజన సూత్రానికి విఘాతమని అభిప్రాయపడ్డారు.న్యాయవ్యవస్థలో లంచగొండి తనానికి సంబంధించిన ఒకటి రెండు ఉదంతాలు బయటపడిన సంగతి వాస్తవమే. అంతటా అవినీతి ఉన్నప్పుడు ఒక్క న్యాయవ్యవస్థనే ఎందుకు ఇలా బజారు పాలు చేయడం అనేది సరైన ప్రశ్న.భారత రాజ్యాంగ విధి విధానాల పట్ల మన పాలకులకు గౌరవం లేదా అనే ప్రశ్నకు ఆస్కారమిచ్చే సందర్భాలు లేకపోలేదు. న్యాయవ్యవస్థతో ముఖ్యంగా కొల్లీజియమ్ విషయంలో తలెత్తిన తేడాలు కూడా తెలిసినవే. వాటినన్నిటినీ ప్రజాస్వామ్య విశాల చట్రంలో భాగంగానే స్వీకరించాలి గాని తమకున్న అధికారాలను సాటి వ్యవస్థలపై బురద చల్లడానికి దుర్వినియోగం చేయకూడదు. కాని కేంద్రంలోని బిజెపి హయాంలో ఎదుటివారి మీద లేనిపోని ఆరోపణలు చేసి స్వవర్గీయుల అవినీతి అక్రమాల జోలికి పోకుండా వారిని కడిగిన ఆణిముత్యాల్లా చూడడం అలవాటైపోయింది, ఈ క్రీడలో గవర్నర్లను దుర్వినియోగం చేయడమూ మామూలుగా మారింది. సుప్రీం కోర్టు దానిని కూడా ప్రశ్నించిం ది. గవర్నర్ల అత్యుత్సాహాన్ని ఖండించింది. ఎన్ డి ఎ ఏకపక్ష దూకుడు సుప్రీం కోర్టును కూడా విడిచిపెట్టకపోవడం బాధాకరం.పర్వత ప్రమాణంగా పెరిగిపోయిన రాజకీయ అవినీతిని ప్రశ్నించలేని ఆత్మన్యూనతలోకి న్యాయవ్యవస్థను నెత్తివేయడమే పాలకుల ఉద్దేశమా అనే ప్రశ్నకు అవకాశం కలగడం దేశానికే మంచిది కాదు.

## రచనలు పంపండి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.


voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# ప్రశ్న దేశద్రోహం కాదు: ఠాగూర్ చూపిన దేశభక్తి

సొంత దేశాన్ని ప్రేమించడం నేరం కాదు అది మన మట్టిని, మన మూలాలను, మన పూర్వీకుల వీరోచిత త్యాగాలను అక్కున చేర్చుకునే ఒక సహజాత గుణం. కానీ, నేటి సామాజిక ముఖచిత్రం పూర్తిగా భిన్నంగా ఉంది. దేశభక్తి అనే ముసుగులో వీధుల్లో హింస రాజ్యమేలుతోంది. జాతీయత అనే నినాదం ఒక వర్గాన్ని అణచివేసే ఆయుధంగా మారుతోంది. మేమే అసలైన దేశభక్తులం అని ప్రకటించుకుంటూ, తమతో విభేదించే వారిపై నిస్సంకోచంగా దేశద్రోహులు అనే ముద్ర వేస్తున్నారు. అసలు ప్రేమిస్తూ అక్కున చేర్చుకోవాల్సిన జాతీయవాదం, ద్వేషాన్ని వెదజల్లే మతంగా ఎప్పుడు రూపాంతరం చెందింది? ఈ సంక్లిష్ట ప్రశ్నకు సమాధానం దొరకాలంటే మనం వందేళ్ల కాలగర్భంలోకి వెనక్కి వెళ్లి, రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలోచనలను తట్టి లేపాల్సిందే రవీంద్రనాథ్ ఠాగూర్ అంటే కేవలం అక్షరాలతో అల్లికలు చేసే కవి మాత్రమే కాదు ఆయనొక దార్శనిక తత్వవేత్త, సమాజపు లోతుల్ని తడిమిన సంస్కర్త. వందేళ్ల క్రితం, అంటే 1917లో ఆయన రాసిన నేషనలిజం (Nationalism) అనే గ్రంథం నేటి అల్లకల్లోల రాజకీయ వాతావరణంలో మనల్ని నిలదీస్తున్నట్లుగా అనిపిస్తుంది. అందులోని ప్రతి వాక్యం నేటి పరిస్థితులకు అద్దం పడుతూ గుండెను పిండేస్తుంది.

ఠాగూర్ దృష్టిలో జాతీయత అనేది కేవలం ఒక రాజకీయ, ఆర్థిక యంత్రాంగం మాత్రమే. అది మానవ ఆత్మకు స్వేచ్ఛను ప్రసాదించదు సదా, మనిషిని యంత్రంగా మార్చేస్తుంది. సృజనాత్మకతను, తోటి మనిషిపై కరుణను, ప్రశ్నించే తత్వాన్ని చంపేసే ఈ భావనను ఆయన సామూహిక అహంకారం (Collective Ego) గా అభివర్ణించారు. అది ప్రేమ కాదు, ఒక విషపూరితమైన అహం అని ఆయన ఆనాడే హెచ్చరించారు. ఠాగూర్ విశ్లేషణలో జాతీయత అనేది వ్యక్తిని ఒక గుంపుగా మార్చేస్తుంది. ఆ జనారణ్యంలో మనిషి తన సొంత విచక్షణను, వివేకాన్ని తాకట్టు పెడతాడు. తోటి మనిషి ఆర్తనాదం పట్ల ఉండాల్సిన కనీస సానుభూతి కూడా ఆవిరైపోతుంది. నా దేశం గొప్పది అనే మధురమైన భావన, నెమ్మదిగా నా దేశం తప్ప మిగతావన్నీ హీనమైనవి అనే అహంకారంగా రూపాంతరం చెందుతుంది. సరిగ్గా అక్కడే ద్వేషం అనే విషబీజం నాటబడుతుంది. జాతీయతకు అంత శక్తి ఎక్కడిది? అంటే అది తర్కంతో (Logic) కాకుండా, కేవలం భావోద్వేగాలతో (Emotions) మమేకమవుతుంది కాబట్టి. జాతీయ గీతం విన్నప్పుడు కలిగే ఆ తన్మయత్వం, జెండాను చూసినప్పుడు ఉప్పొంగే ఆ గర్వం అత్యంత పవిత్రమైనవి. కానీ, అదే స్వచ్ఛమైన భావోద్వేగాన్ని రాజకీయ శక్తులు, మీడియా, సోషల్ మీడియా ఒక అస్త్రం గా మార్చినప్పుడే అసలైన ప్రమాదం పొంచి ఉంటుంది. మీరు నిజంగా దేశాన్ని ప్రేమిస్తే, ఈ ప్రశ్న అడగరు ఈ ఒక్క మాట చాలు, విమర్శనాత్మక ఆలోచనను ఒక నేరంగా మార్చేయడానికి. ఎప్పుడైతే ప్రశ్నించడం దేశద్రోహం గా ముద్ర వేయబడుతుందో, అప్పుడే ప్రజాస్వామ్యానికి అసలైన ముప్పు మొదలవుతుంది. జాతీయత అనే ముసుగులో పౌరుడి ప్రాథమిక హక్కు అయిన ప్రశ్నించే తత్వం క్రమంగా హరించుకుపోతోంది. దీని వెనుక ఉన్న మనస్తత్వ శాస్త్రాన్ని గమనిస్తే ఒక విస్తుపోయే నిజం కనిపిస్తుంది. ఒక వ్యక్తి తన గుర్తింపు ను (Identity) దేశంతో ఎంత బలంగా ముడిపెట్టుకుంటాడంటే, ఆ గుర్తింపుకు ఎదురయ్యే చిన్న సవాలునైనా తన ఉనికికే ప్రమాదంగా భావిస్తాడు. అక్కడ తర్కానికి (Logic) తావుండదు,కేవలం భయం, క్రోధం మాత్రమే రాజ్యమేలుతాయి. అందుకే నేడు జాతీయత మీద జరిగే చర్చలు సంవాదాలుగా కాక, హింసాత్మక యుద్ధాలుగా మారుతున్నాయి. ఎందుకంటే అక్కడ పణంగా ఉన్నది కేవలం అభిప్రాయాలు కాదు.నేను ఎవరు?అనే అస్తిత్వ ప్రశ్న. జాతీయతపై చర్చ జరిగినప్పుడు ఠాగూర్, గాంధీల మధ్య ఉన్న సైద్ధాంతిక వైవిధ్యాన్ని మనం గుర్తుచేసుకోవాలి. గాంధీ జాతీయ ఉద్యమాన్ని ఒక పోరాట సాధనంగా మలిస్తే, ఠాగూర్ అందులో పొంచి ఉన్న ప్రమాదాల గురించి హెచ్చరించారు. భావోద్వేగాలు మనుషులను కలిపినా, అవి తరచూ విచక్షణను హరిస్తాయని ఆయన భయం. విదేశీ వస్తు బహిష్కరణ పేదవాడిని మరింత కృంగదీస్తుందని ఆయన ధైర్యంగా నిలదీశారు. అప్పుడు చాలామంది ఠాగూర్‌ను దేశభక్తుడు కాదు అని ఈసడించుకున్నారు. కానీ ఆయన మౌనంగా ఉన్నా, తన నిశ్చయంతో ఒక స్పష్టతనిచ్చారు దేశం మీద నాకున్న మమకారం నన్ను గుడ్డివాడిని చేయకూడదు. నిజమైన దేశభక్తి అంటే కళ్లు మూసుకుని జై కొట్టడం కాదు, కళ్లు తెరిచి లోపాలను ఎత్తిచూపడం. సరిగ్గా ఇదే మన నేటి సమాజానికి అత్యవసరమైన పాఠం ఠాగూర్ కాలంలో ఒక జాతీయ భావం ప్రజల్లోకి వెళ్లాలంటే పత్రికలు, బహిరంగ సభలు వేదికలయ్యేవి. కానీ నేడు? ఒక వాట్సాప్ సందేశం చాలు క్షణాల్లో లక్షల మెదళ్లను కమ్మేయడానికి. ఒక చిన్న వీడియో నిమిషాల్లో వైరల్ అవుతూ, తర్కం కంటే వేగంగా భావోద్వేగాలను ఉరకలెత్తిస్తోంది. ఈ వేగమే ఇప్పుడు ప్రమాదకరంగా మారింది. ఒక సందర్భం లేని వీడియో, ఒక నకిలీ వార్త,జాతీయత అనే నిప్పును రాజేసి హింసకు దారి తీస్తున్నాయి. నేడు ట్రోలింగ్ అనే ఒక కొత్త తరహా సామాజిక దాడి జాతీయత ముసుగులో యథేచ్ఛగా సాగుతోంది.

> ఠాగూర్ దృష్టిలో జాతీయత అనేది కేవలం ఒక రాజకీయ, ఆర్థిక యంత్రాంగం మాత్రమే. అది మానవ ఆత్మకు స్వేచ్ఛను ప్రసాదించదు సదా, మనిషిని యంత్రంగా మార్చేస్తుంది. సృజనాత్మకతను, తోటి మనిషిపై కరుణను, ప్రశ్నించే తత్వాన్ని చంపేసే ఈ భావనను ఆయన సామూహిక అహంకారం (Collective Ego) గా అభివర్ణించారు. అది ప్రేమ కాదు, ఒక విషపూరితమైన అహం అని ఆయన ఆనాడే హెచ్చరించారు. ఠాగూర్ విశ్లేషణలో జాతీయత అనేది వ్యక్తిని ఒక గుంపు గా మార్చేస్తుంది. ఆ జనారణ్యంలో మనిషి తన సొంత విచక్షణను, వివేకాన్ని తాకట్టు పెడతాడు. తోటి మనిషి ఆర్తనాదం పట్ల ఉండాల్సిన కనీస సానుభూతి కూడా ఆవిరైపోతుంది. నా దేశం గొప్పది అనే మధురమైన భావన, నెమ్మదిగా నా దేశం తప్ప మిగతావన్నీ హీనమైనవి అనే అహంకారంగా రూపాంతరం చెందుతుంది. సరిగ్గా అక్కడే ద్వేషం అనే విషబీజం నాటబడుతుంది. జాతీయతకు అంత శక్తి ఎక్కడిది? అంటే అది తర్కంతో (Logic) కాకుండా, కేవలం భావోద్వేగాలతో (Emotions) మమేకమవుతుంది కాబట్టి. జాతీయ గీతం విన్నప్పుడు కలిగే ఆ తన్మయత్వం, జెండాను చూసినప్పుడు ఉప్పొంగే ఆ గర్వం అత్యంత పవిత్రమైనవి. కానీ, అదే స్వచ్ఛమైన భావోద్వేగాన్ని రాజకీయ శక్తులు, మీడియా, సోషల్ మీడియా ఒక అస్త్రం గా మార్చినప్పుడే అసలైన ప్రమాదం పొంచి ఉంటుంది. మీరు నిజంగా దేశాన్ని ప్రేమిస్తే, ఈ ప్రశ్న అడగరు ఈ ఒక్క మాట చాలు, విమర్శనాత్మక ఆలోచనను ఒక నేరంగా మార్చేయడానికి. ఎప్పుడైతే ప్రశ్నించడం దేశద్రోహం గా ముద్ర వేయబడుతుందో, అప్పుడే ప్రజాస్వామ్యానికి అసలైన ముప్పు మొదలవుతుంది.



ఒక చరిత్రకారుడు వాస్తవాలను వెలికితీసినా, ఒక శాస్త్రవేత్త విధానాలను విమర్శించినా, ఒక కవి సామాజిక అన్యాయాన్ని ప్రశ్నించినా, వారందరికీ దేశద్రోహులు అనే ముద్ర వేసి నోరు నొక్కేస్తున్నారు. స్వేచ్ఛగా ఆలోచించే పౌరుడు లేని దేశం పురోగమించలేదు; ప్రశ్నించే గొంతుక లేని ప్రజాస్వామ్యం మనగడ సాగించలేదు.నిజమైన దేశభక్తి ఎప్పుడూ అందరినీ కలుపుకుపోతుంది. కానీ నేడు జాతీయత పేరుతో ఒక వింతైన ఆధిపత్య ధోరణి కనిపిస్తోంది. చిన్న భాషలను, వైవిధ్యమైన సంప్రదాయాలను జాతీయవాదం పేరుతో అణచివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక్కడ ఐక్యత అంటే అందరూ కలిసి ఉండటం కాదు, అందరూ ఒకే అచ్చులో ఇమడాలనే బలవంతం కనిపిస్తోంది. ఠాగూర్ దీనికి పూర్తి భిన్నమైన మార్గాన్ని చూపారు. శాంతినికేతన్ సాక్షిగా ఆయన భిన్నత్వానికి పట్టం కట్టారు. అక్కడ ఏ భాషా తక్కువ కాదు, ఏ సంస్కృతీ శ్రేష్ఠమైనది కాదు. బలవంతంగా రుద్దే ఏకరూపత (Uniformity) కంటే, సహజంగా వికసించే వైవిధ్యమే (Diversity) దేశానికి నిజమైన బలం అని ఆయన ఆచరించి చూపారు. ఠాగూర్ కలలుగన్న ఆ విశాలమైన ప్రపంచమే నేటి కాలానికి అసలైన అవసరం. నిజమైన జాతీయత అనేది ఒక విశాలమైన హృదయం,అది అన్ని వర్గాలను, అన్ని భాషలను, అన్నీ విశ్వాసాలను తనలో ఇముడ్చుకోగలగాలి. ఒక వర్గాన్ని మాత్రమే సింహాసనంపై కూర్చోబెట్టి, మిగిలిన వారిని అణగదొక్కేది జాతీయత అనిపించుకోదు అది కేవలం ఆధిపత్య దాహం మాత్రమే. దేశాన్ని ప్రేమించడం అంటే దాని లోపాలను అంధత్వంతో కప్పిపుచ్చడం కాదు. తన బిడ్డ తప్పు చేసినప్పుడు తల్లి చూపే కఠినమైన ప్రేమలో, ఆ బిడ్డను సరిదిద్దాలనే తపన ఉంటుంది. దేశభక్తి కూడా అంతే. తన దేశంలో అన్యాయం జరిగినప్పుడు గుడ్డిగా తలవంచక, గొంతెత్తి ప్రశ్నించేవాడే అసలైన ప్రేమికుడు. ఇది గుడ్డి విధేయత కాదు,ఇది బాధ్యతతో కూడిన, నిబద్ధత గల ప్రేమ అంబేద్కర్ ఈ మట్టిని ప్రాణప్రదంగా ప్రేమించారు. అందుకే, ఆ ప్రేమే ఆయనను ఇక్కడి కుల వ్యవస్థలోని అన్యాయాలపై గర్జించేలా చేసింది. రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ దేశాన్ని అమితంగా ఆరాధించారు. అందుకే, ఆ మమకారమే ఆయనను జాతీయవాదంలోని సంకుచితత్వాన్ని ఎత్తిచూపేలా పురికొల్పింది. 1919లో జలియన్ వాలాబాగ్ రక్తపాతం జరిగినప్పుడు, నిరసనగా తన నైట్‌హుడ్ బిరుదును బ్రిటిష్ ప్రభుత్వానికి విసిరికొట్టారు ఠాగూర్. ఇది దేశభక్తి కాక మరేమిటి? విమర్శనాత్మక ఆలోచన అంటే దేశాన్ని ద్వేషించడం కాదు,అది దేశాన్ని మరింత ఉన్నతంగా చూడాలనుకునే ఒక తపన. ఈ సత్యాన్ని మనం గ్రహించినప్పుడే,ప్రశ్నించడం అంటే దేశద్రోహం అనే అపోహ నుంచి బయటపడగలం. రవీంద్రుని జన గణ మన ను ఒక్కసారి గమనిస్తే, అందులో ఒక అఖండ భారత ముఖచిత్రం కనిపిస్తుంది. వివిధ ప్రాంతాలను, విభిన్న సంస్కృతులను ఆయన ఒకే తాటిపైకి తెచ్చారు. ఠాగూర్ భారతదేశాన్ని ఒక నిర్దిష్ట వర్గానికో, మతానికో చెందిన సొత్తుగా ఎప్పుడూ భావించలేదు. అన్ని వైవిధ్యాల కలబోతగా రూపొందిన ఒక అపురూపమైన శక్తిగా ఈ దేశాన్ని చూశారు. ఆయన ఆశించిన భారతదేశం నేటి కాలానికి ఒక గొప్ప పాఠం. మనసు భయం లేనిది, తల నిటారుగా ఉన్న దేశం అన్నది ఆయన ఆశయం. అక్కడ జ్ఞానంపై ఆంక్షలు ఉండవు, ప్రశ్నించే గొంతుకలకు నిషేధాలు ఉండవు. వైవిధ్యమే ఆ దేశపు బలంగా నిలుస్తుంది. మనం నేడు మళ్ళీ ఠాగూర్ వైపు చూడటం అంటే,ఆ స్వేచ్ఛాయుతమైన, భయం లేని భారతదేశాన్ని తిరిగి నిర్మించుకోవడమే మనం ఇవాళ ఒకసారి మన చుట్టూ జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనిద్దాం. మనం కలలుగన్న భారతం వైపే పయనిస్తున్నామా? ఈ ప్రశ్న అడగడమే ఠాగూర్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి. ఎందుకంటే ప్రశ్నించడం ఆయన నేర్పిన పాఠం. జాతీయత అనేది ద్వేషానికి వేదిక కాదు, అది వైవిధ్యాలను కలిపే ఒక అపురూపమైన బంధం. ఆ వివేకాన్ని, ఆ మమకారాన్ని రేపటి తరానికి అందించడమే మనందరి కర్తవ్యం. అప్పుడే మనసు భయం లేకుండా, తల నిటారుగా నిలబడే ఆ స్వతంత్ర భారతం సాధ్యమవుతుంది.

> **ఒక చరిత్రకారుడు వాస్తవాలను వెలికితీసినా, ఒక శాస్త్రవేత్త విధానాలను విమర్శించినా, ఒక కవి సామాజిక అన్యాయాన్ని ప్రశ్నించినా, వారందరికీ దేశ ద్రోహులు అనే ముద్ర వేసి నోరు నొక్కేస్తున్నారు. స్వేచ్ఛగా ఆలోచించే పౌరుడు లేని దేశం పురోగమించ లేదు; ప్రశ్నించే గొంతుక లేని ప్రజాస్వామ్యం మనగడ సాగించలేదు. నిజమైన దేశభక్తి ఎప్పుడూ అందరినీ కలుపుకుపోతుంది. కానీ నేడు జాతీయత పేరుతో ఒక వింతైన ఆధిపత్య ధోరణి కనిపిస్తోంది. చిన్న భాషలను, వైవిధ్యమైన సంప్రదాయాలను జాతీయవాదం పేరుతో అణచివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక్కడ ఐక్యత అంటే అందరూ కలిసి ఉండటం కాదు, అందరూ ఒకే అచ్చులో ఇమడాలనే బలవంతం కనిపిస్తోంది. ఠాగూర్ దీనికి పూర్తి భిన్నమైన మార్గాన్ని చూపారు. శాంతినికేతన్ సాక్షిగా ఆయన భిన్నత్వానికి పట్టం కట్టారు. అక్కడ ఏ భాషా తక్కువ కాదు, ఏ సంస్కృతి శ్రేష్ఠమైనది కాదు. బలవంతంగా రుద్దే ఏకరూపత (Uniformity) కంటే, సహజంగా వికసించే వైవిధ్యమే (Diversity) దేశానికి నిజమైన బలం అని ఆయన ఆచరించి చూపారు.**



డా. సూర్యదేవర రామకృష్ణ
9490754169

# మోడీకి నెతన్యాహు ముల్లదండ




ప్రధాని నరేంద్ర మోదీ తనదైన వ్యూహాత్మక అవసరాలకోసం రెండు రోజుల పర్యటనకు ఇజ్రాయెల్ లో అడుగుపెట్టేందుకు రెండో రాజుల ముందుగానే జెరూసలేం నుంచి ఒక కొత్త భౌగోళిక రాజకీయ కూటమిపై ప్రకటన రావడం ఓ విధంగా భారత్ ను ఇరకాటంలోకి నెట్టివేస్తుంది. పశ్చిమాసియాలో 'రాడికల్ గొడ్డలి'ని ఎదుర్కోవడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు 'షడ్భుజ కూటమి'ని ప్రతిపాదించారు. ఇందులో ఇజ్రాయెల్, గ్రీస్, సైప్రస్‌లతో పాటు భారత దేశాన్ని ప్రధాన భాగస్వామిగా పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక పక్క ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉండగా, మరో పక్క నాటో తరహాలో కూటమి ఏర్పాటుకు తుర్కియే ఉత్సాహం చూపిస్తున్న వేళ ఈ కూటమి గురించిన ప్రతిపాదన వెలువడటం గమనార్హం. "రాడికల్" సున్నీ, షియా 'గొడ్డలి'గా విభజిస్తూ ఇజ్రాయెల్, భారతదేశం, గ్రీస్, సైప్రస్‌తో పాటు ఇతర పేరులేని అరబ్, ఆఫ్రికన్, ఆసియా దేశాలు కూడా ఉండే ప్రతిపాదిత "కూటమిల షడ్భుజి"ని నెతన్యాహు వివరించారు. "రాడికల్" విరోధులు అని తాను పిలిచే వాటికి వ్యతిరేకంగా సమిష్టిగా నిలబడటానికి వారు కలిసి ఐక్యమవుతారని ఆయన వెల్లడించారు. ఈ కూటమి గురించి ఆయన భావిస్తున్న భాగస్వామ్య దేశాల మధ్య ఇప్పటివరకు ఎటువంటి ప్రాథమిక సంప్రదింపులు కూడా జరిగిన దాఖలాలు లేవు. అయినా, ఏకపక్షంగా అటువంటి ప్రకటన మోదీ పర్యటన సమయంలో రావడం ఇబ్బందికరంగా మారింది. "నా ముందు నేను చూస్తున్న దృష్టిలో, మనం మొత్తం వ్యవస్థను సృష్టిస్తాము, ముఖ్యంగా మధ్యప్రాచ్యం చుట్టూ లేదా లోపల ఉన్న పొత్తుల 'షడ్భుజి'" అని నెతన్యాహు తెలిపారు. "ఇక్కడ ఉద్దేశ్యం ఏమిటంటే, రాడికల్ గొడ్డలిలకు వ్యతిరేకంగా వాస్తవికత, సవాళ్లు, లక్ష్యాలను, మనం చాలా తీవ్రంగా ఎదుర్కొన్న రాడికల్ షియా అక్షం మరియు, ఉద్భవిస్తున్న రాడికల్ సున్నీ షియా గొడ్డలి-రెండింటినీ ప్రత్యక్షంగా చూసే దేశాల కూటమిని సృష్టించడం."

అయితే, ఏ ప్రభుత్వం కూడా ఈ ప్రణాళికను లేదా దాని సెక్టారియన్ ఫ్రేమ్‌వర్కింగ్‌ను బహిరంగంగా ఆమోదించలేదు. నెతన్యాహు పేర్కొన్న మూడు దేశాలలో రెండు — గ్రీస్, సైప్రస్ — అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) సభ్యులు. ఇది గాజాలో యుద్ధ నేరాలకు సంబంధించి నెతన్యాహుపై అరెస్ట్ వారెంట్‌ను జారీచేసింది. ఆయన అక్కడ అడుగు పెడితే అరెస్టు చేయడానికి చట్టబద్ధంగా బాధ్యత వహిస్తుంది.

ప్రస్తుతం నెలకొన్న భౌగోళిక పరిస్థితులలో ఇటువంటి కూటమి తాత్కాలిక భద్రతా సమన్వయం, లావాదేవీల దౌత్యం రూపంలో ఉండవచ్చు, కానీ తప్పనిసరిగా నాటో-శైలి ఒప్పందం లేదా ఒప్పందాన్ని పోలి ఉండే విధంగా ఉండకపోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్, పాశ్చాత్య ప్రభావాన్ని వ్యతిరేకించే అనుబంధ సమూహాల అనధికారిక, ఇరాన్-కేంద్రీకృత నెట్‌వర్క్ పై తన "విజయాలు" అని వర్ణించిన వాటిని ప్రతిబింబించడానికి ప్రయత్నిస్తున్నారు. అలీన ఉద్యమం వ్యవస్థాపక సభ్యుడిగా, న్యూఢిల్లీ చారిత్రాత్మకంగా ఇటువంటి కఠినమైన కూటమి రాజకీయాలను నివారిస్తూ వస్తుంది. భారత్ ఏకకాలంలో చైనా, రష్యా, అమెరికాలతో సంబంధాలను కొనసాగిస్తున్నది. భారతదేశం గల్ఫ్ అంతటా విస్తృతమైన సంబంధాలను కొనసాగిస్తుంది. ఈ ప్రాంతంలోని కార్మికులు ఏటా బిలియన్ల కొద్దీ చెల్లింపులను స్వదేశానికి పంపుతున్నారు. అమెరికా, చైనాల తర్వాత ఈ ప్రాంతం భారత్ కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. సౌదీ అరేబియాతో వ్యూహాత్మక సహకారాన్ని కూడా భారత్ విస్తరిస్తోంది. భారత్ ఇరాన్‌తో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్నది. మధ్య ఆసియాలో ఘర్షణల విషయంలో సహితం భారత్ జాగురతతో అడుగులు వేస్తున్నది. ఇటువంటి పరిస్థితులలో ఓ విధంగా ముస్లిం దేశాలకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్ ఏర్పరచాలి అనుకొంటున్న కూటమిలో భారత్ భాగస్వామిగా చేరే అవకాశాలు అంతంతమాత్రంగానే ఉంటాయి. ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన ముఖ్య ఉద్దేశ్యం కృత్రిమ మేధస్సు, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, భద్రతా సమన్వయం, వాణిజ్యంలలో సంబంధాలను బలోపేతం చేసుకోవడం కోసం మాత్రమే. "ఈ పర్యటన ద్వారా రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న ఉమ్మడి సవాళ్లను ఎదుర్కోవడానికి, భాగస్వామ్యాన్ని మరింత దృఢతరం చేయడానికి అవకాశం కలుగుతుంది" అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ పర్యటనలో కుదరబోయే అత్యంత కీలకమైన ఒప్పందం రక్షణ రంగానికి సంబంధించింది కావడం గమనార్హం. ముఖ్యంగా ఇజ్రాయెల్ అభివృద్ధి చేసిన అత్యాధునిక లేజర్ ఆధారిత గగనతల రక్షణ వ్యవస్థ 'ఓర్ ఐతాన్'లో భారత్‌ను విలీనం చేసే దిశగా చర్చలు జరగనున్నాయి. ఇప్పటి వరకు అందుబాటులో లేని అత్యంత రహస్య రక్షణ సాంకేతికతలను పంచుకోవడానికి ఇరు దేశాల మధ్య ఒక ప్రత్యేక ఒప్పందం కుదురుతుందని భావిస్తున్నారు. అయితే, ఇజ్రాయిల్ భారత్ ను తన రక్షణపరమైన వ్యూహంలో భాగస్వామిగా చేసుకోవాలని ఎదురు చూస్తున్నట్లు ఆ దేశం ప్రధాని మాటలు స్పష్టం చేస్తున్నాయి. పైగా, ఆయుధాల విక్రయం గురించి కూడా ఆసక్తి కనపరుస్తున్నది. ముఖ్యంగా బ్రహ్మోస్ క్షిపణి కన్నా వేగంగా ప్రయాణించే గోల్డెన్ హోరైజన్ క్షిపణిని భారత్‌కు అమ్మేందుకు ఇజ్రాయిల్ ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఆపరేషన్ సిందూర్ తర్వాత బ్రహ్మోస్ క్షిపణిల సామర్ధ్యం అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. వాటి సామర్ధ్యాన్ని మరింత పెంచుకొనే ప్రయత్నం చేయడమే గాని ఇజ్రాయిల్ నుండి క్షిపణుల కొనుగోలుపట్ల భారత్ ఆసక్తి చూపడం లేదు. పైగా, గోల్డెన్ హోరైజన్ క్షిపణిల సామర్ధ్యం ఇప్పటివరకు బహిర్గతం కాలేదు. ఇటువంటి సమయంలో నెతన్యాహు ప్రతిపాదిస్తున్న 'షడ్భుజ కూటమి' ప్రాంతీయ ధ్రువణతను కఠినతరం కావిస్తుంది. ఇజ్రాయెల్ ప్రత్యర్థులకు (ఇరాన్, తుర్కియే, ఇతరులు కూడా) చుట్టుముట్టడం లక్ష్యంగా చేసుకుంటుంది. 2025లో ఇజ్రాయెల్ ఈ ప్రాంతంలోని పాలస్తీనా, ఇరాన్, లెబనాన్, సిరియా. యెమెన్‌లతో సహా కనీసం ఆరు దేశాలపై దాడి చేసింది. ట్యునీషియా, గ్రీస్‌లోని అంతర్జాతీయ జలాల్లో గాజాకు సంబంధించిన దాడులను నిర్వహించింది. ఇది ఈజిప్ట్, టర్కీ, సౌదీ అరేబియా, ఇరాక్, జోర్డాన్‌లను కూడా బెదిరించింది. ఈ ప్రాంతంలోని అనేక సున్నీ-మెజారిటీ దేశాలు ఇజ్రాయెల్ ప్రాంతీయ యుద్ధానికి ప్రతిస్పందనగా దౌత్యపరంగా సమన్వయం చేసుకున్నాయి. ఈ సమన్వయంలో సోమాలిలాండ్‌ను స్వతంత్ర దేశంగా గుర్తించడానికి ఇజ్రాయెల్ ప్రయత్నాలను ఖండిస్తూ, సిరియాపై ఇజ్రాయెల్ దాడులను, గాజాలో కొనసాగుతున్న మారణహోమాన్ని ఖండిస్తూ ఉమ్మడి ప్రకటనలు ఉన్నాయి. ఫిబ్రవరి ప్రారంభంలో టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ సౌదీ అరేబియా, ఈజిప్ట్‌లలో జరిపిన అధికార పర్యటనల కారణంగా కూడా ఇజ్రాయెల్ చర్యలను ఎదుర్కోవాల్సిన అవసరం ఏర్పడింది. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ప్రాంతీయ దేశాల ఉమ్మడి ప్రయత్నాలు, ఉమ్మడి ప్రకటనలు, ఉమ్మడి దౌత్య ప్రయత్నాలు, ఉమ్మడి సైనిక చర్యలు, ఉమ్మడి రక్షణ సాహసాలకు అవకాశాల అన్వేషణ పెరుగుతున్నట్లు స్పష్టం అవుతుంది. ఈ ప్రయత్నాలకు విరుగుడుగా నెతన్యాహు ప్రతిపాదిస్తున్న 'షడ్భుజ కూటమి'లో భారత్ చేరడం ప్రశ్నార్థకమే కాగలదు. అయితే, నెతన్యాహు వాక్చాతుర్యం "భారతదేశాన్ని మధ్యప్రాచ్య అగాధంలోకి మరింత లాగే" ప్రయత్నం చేయవచ్చు. అయితే భారత్ సాధారణంగా సైద్ధాంతికంగా కాకుండా ఆచరణాత్మకంగా సంబంధాలను నెలకొల్పుకొనేందుకు ఇష్టపడుతుంది. భారతదేశం ప్రధాన ప్రయోజనాలు ఇజ్రాయెల్ ప్రాంతీయ ఆశయాలకు చేదోడుగా ఉండటం కంటే రక్షణ, సాంకేతికత, వాణిజ్యంలో ఉన్నాయని గుర్తించాలి. ఈ పర్యటన నుండి ఉమ్మడి పరిశోధన కేంద్రాలు, సహ-అభివృద్ధి కేంద్రాలను అభివృద్ధి చేసుకొనే ప్రక్రియను వేగవంతం కావాలని భారత్ ఆశిస్తున్నది. భారతదేశం ఈ వ్యవస్థలను ముక్కలుగా దిగుమతి చేసుకోవడానికి బదులుగా దేశీయంగా స్థాయిలో మోహరించడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇజ్రాయిల్ నుండి పొందేందుకు చూస్తున్నది. ఎనిమిది సంవత్సరాల తర్వాత మోదీ ఇజ్రాయెల్ పర్యటన సమయం కూడా చాలా కీలకం.

ఇజ్రాయిల్ కు బయలుదేరేముందు "సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇన్నోవేషన్, వ్యవసాయం, నీటి నిర్వహణ, టెక్నాలజీ, రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడి, అలాగే ప్రజల నుండి ప్రజల సంబంధాలతో సహా వివిధ రంగాలలో మా సహకారాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రధానమంత్రి నెతన్యాహుతో నా చర్చల కోసం నేను ఎదురు చూస్తున్నాను" అని మాత్రమే ప్రధాని మోదీ పేర్కొనడం గమనార్హం. పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, పంచ అంశాలపై కూడా తాము అభిప్రాయాలను మార్పిడి చేసుకుంటామని చెప్పారు.



చలసాని నరేంద్ర
9849569050



## నారా చంద్రబాబు నాయుడుపై బురదజల్లితే రోడ్ల పై తిరగనివ్వం

**దమ్మపేట ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కట్రం స్వామి దొర మాట్లాడుతూ నీతికి, నిజాయితీకి మారుపేరుగా నిలిచే ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై సోషల్ మీడియా ముసుగులో కొందరు కిరాయి జర్నలిస్టులు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించారు.వాస్తవాలు ఇలా ఉంటే, ఏ చిన్న అవినీతి మచ్చ లేని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై బురద అంటించాలని చూడటం సూర్యునిపై ఉమ్మేయ్యడమేనని ఎద్దేవా చేశారు.గతంలో రఘు,ను ఒక సంస్థ నుండి ఎందుకు వెళ్లగొట్టారో,ఖమ్మం ప్రజలందరికీ తెలుసని గుర్తు చేశారు. అటువంటి క్రిమినల్ చరిత్ర ఉన్న వ్యక్తి మీడియా ముసుగులో వేషాలు వేస్తే సహించేది లేదు. అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు

# పదోతరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మార్చిలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఎంఈవోలకు అవగాహన కార్యక్రమం**





**హనుమకొండ, ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి) :**

పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు,ఎంఈవోలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో మార్చిలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఎంఈవోలకు అవగాహన కార్యక్రమం( ఓరియంటేషన్ ప్రోగ్రాం ) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై డీఈవో గిరిరాజ్ గౌడ్, ఏసీజీఈ భువనేశ్వరి, హెడ్మాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామకృష్ణ, సుదర్శన్ రావు, రాంధన్ లు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఎంఈవోలకు అవగాహన కల్పించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ**

జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలకు కేటాయించిన పాఠశాలలను నియామక ఉత్తర్వులు తీసుకున్న చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు సందర్శించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో మౌలిక వసతులను పరిశీలించాలన్నారు. జిల్లాలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని, ఏయే సెంటర్లకు వెళ్తారనే వివరాలను అందజేయాలన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా ఆ శాఖ అధికారులకు తెలియజేయాలని డీఈవోకు సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, అధికారులు సమన్వయంతో వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల కృషితో జిల్లాలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మహిళల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**





**కరీంనగర్, ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి) :**

మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. లైంగిక వేధింపుల నిర్మూలన చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత కేంద్రం ద్వారా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిర్మూలన చట్టం - 2013 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో లోకల్ కమిటీ మెంబర్ రాజారెడ్డి ఈ చట్టంపై అవగాహన కల్పించారు. పని ప్రదేశాల్లో మహిళల రక్షణ కోసం ఈ చట్టం ఎంత ముఖ్యమో వివరించారు. లైంగిక వేధింపుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఫిర్యాదులకు సంబంధించిన అంశంపై వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హాజరై మాట్లాడారు. జిల్లాలో మండల స్థాయిలో ఎంపీడీవోలు నోడల్ అధికారులుగా, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని తెలిపారు.ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు ఏర్పాటు చేసి, మహిళల ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. నోడల్ అధికారులు చట్టం గురించి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాల్లో మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం అధికారులపై ఉందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, మున్సిపల్ కమిషనర్లు, సిడిపిఓలు, ఎంపీడీవోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## బడికి తాళం బడిపంతులుకు జీతం

ఐటీడీఏ బడిలో పంతులు ఇష్టారాజ్యం
సంబంధిత అధికారుల పర్యవేక్షణ శూన్యమైన..?

**గంగారం ,ఫిబ్రవరి 23 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో గిరిజన విద్యార్థులకు ఉచిత విద్య వసతి కల్పించే సంక్షేమ సంస్థ ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఐటీడీఏ గిరిజన విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే సంకల్పంతో 1970లో ఏర్పాటు చేశారు.కానీ గిరిజన విద్యార్థులకు పాఠాలు చెప్పే బడిపంతులు ఎప్పుడు చూసినా బడికి తాళం వేసి ఇంట్లో ఉండి జీతాలు తీసుకుంటూ గిరిజన విద్యార్థులకు విద్యను అందించాలనే ఐటీడీఏ అధికారుల ఆదేశాలను బేఖాతారు చేస్తూ మారుమూల ప్రాంతాల్లో మేము ఏం చేసినా నడుస్తుంది అని చెలరేగిపోతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇలా నిబంధనలకు విరుద్ధంగా బడికి రాకుండా బడిపంతులు జీతాలు తీసుకుంటూ అధికారుల ఆదేశాలను బేఖాతారు చేస్తూ వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని సంబంధిత పర్యవేక్షణ విద్య అధికారుల దృష్టికి చేరవేసిన పట్టించుకోకపోవడం గమనార్హం. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని గంగారం ఐటీడీఏ ప్రైమరీ బడిలో బడిపంతుల బడికి తాళం వేసి ఇంట్లో ఉండే ప్రభుత్వ జీతాన్ని అందుకోవడం విస్మయం. సంబంధిత బడిపంతులును మందలించిన నేను సెలవులో ఉన్నాను వేరే సారు ఉంటాడు స్కూలు నడుస్తుంది అని చెప్పడం చర్చనీయాంశం. ఇలా వ్యవహరిస్తున్న బడిపంతులకు సంబంధిత బడిపంతుల్లా సానుభూతి చూపించడం చర్చనీయాంశం. ఇలా బడికి రాకుండానే బడిపంతులు ఎన్ని రోజుల నుంచి ఈ తంతు నడుస్తుందో అధికారుల పరిశీలనలో తేలాల్సి ఉంది. బడిపంతులు బడికి సెలవు పెడితే మరొక పంతులుతో గిరిజన విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సి ఉంటుంది. అలా జరగలేదు అంటే అక్కడ ఏం జరుగుతుందో అనే విషయంపై సంబంధిత అధికారులు దృష్టి సారించి సంబంధిత బడిపంతులు పై చర్యలు తీసుకుంటారా లేదా అనే విషయంపై వేచి చూడాలి. గారం మండలం పర్యవేక్షణ విద్యాధికారి వివరణ కోరగా....
గంగారం మండలం గంగారం ఐటిడిఏ ప్రైమరీ బడికి సెలవు లేకుండానే తాళం వేసి ఉందని విషయంపై గంగారం విద్య పర్యవేక్షణ అధికారి వివరణ కోరగా వారు మాట్లాడుతూ... ఐటీడీఏ ప్రాథమిక బడికి ఈరోజు ఎలాంటి సెలవులు లేవు బడిలో పాఠాలు చెప్పే బడిపంతులు ఎలాంటి సెలవులు పెట్టలేదు. ఇప్పటికి తాళం వేసిందని మా దృష్టికి రాలేదు బడి మాత్రం నడుస్తూనే ఉంది అని తెలిపారు.

## వుదయం దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారి స్పందన

**గంగారం ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి):**

వుదయం ఎఫెక్ట్

గంగారం మండలం గంగారం గ్రామంలో గిరిజన విద్యార్థులు చదువుకునే ఐటీడీఏ ప్రభుత్వ ప్రాథమిక బడిలో పడి పంతులు బడి తాళం తీయకుండానే గిరిజన విద్యార్థులకు చదువు బోధించకుండానే ఇంటి వద్దనే ఉంటూ ప్రభుత్వ జీతాన్ని అందుకుంటున్నారని "బడికి తాళం బడిపంతులు కు జీతం" అనే శీర్షికతో వుదయం దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మహబూబాబాద్ జిల్లా ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ దేశిరామ్ స్పందించారు. గంగారం ఐ టీ డీ ఏ ప్రాథమిక బ డి లో బడిపంతులు పై విచారణ జరిపామని విచారణకు సంబంధించిన రిపోర్టును ఐటిడిఏ పిఓకు చేరవేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఐటీడీఏ గిరిజన విద్యార్థులకు విద్యను బోధించే బడిపంతులు బడికి రాకుండా ఇండ్లలో ఉంటే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని అన్నారు.

## పారదర్శకంగా, పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు





**కరీంనగర్, ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి):**

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆర్ట్స్& కామర్స్, ముకరంపురాలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ, బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలని అన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలన్నారు. ఒకేషనల్ కోర్సులు కలుపుకొని జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 15,389 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా మొదటిరోజు 400 మంది గైర్హాజరయ్యారు. 14,989 మంది పరీక్షలు రాశారు. మాల్ ప్రాక్టీస్ వంటి ఘటనలు ఏమీ చోటు చేసుకోలేదు.

## ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్ -1 పరీక్షకు 17 వేల 667 మంది హాజరు
- విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి
- గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, వుదయం బ్యూరో ఫిబ్రవరి -25:**

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రం నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తూ, విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగునీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, టాయిలెట్ నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్1 పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 18 వేల 258 మంది హాజరు కావాల్సి ఉండగా, పరీక్షకు 17 వేల 667 మంది హాజరు కాగా, 591 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ వెల్లడించారు., సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 26 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిలి బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం రోజున తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదులలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. పరీక్షకు ఎంతమంది విద్యార్థులకు గాను ఎంతమంది హాజరయ్యారని డిఐఈవో ఎ. గోపాల్, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీత, డిపార్ట్మెంటల్ అధికారి రమేష్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను అడిగి అక్కడి పరిసరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నాపత్రాలను ఓపెన్ చేసి ఇన్విజిలెటర్లకు అందజేసే గదిని కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ సజావుగా ఉండేలా చర్యలు చేపట్టాలని, పరీక్షల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలను కలెక్టర్ చేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్ కోటేష్, తదితరులు ఉన్నారు. అదేవిధంగా వడ్డేపల్లిలోని ఎస్సార్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను డీఐఈవో గోపాల్, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## వెలుగుమట్ల బాధితులకు బాసటగా కేటీఆర్

**రేపు ఖమ్మం పర్యటన**

**ఖమ్మం వెలుగుమట్లలో ప్రభుత్వ విధ్వంసం.. బాధితులను పరామర్శించనున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**

**వెలుగుమట్ల బాధితులకు బాసటగా నిలవనున్న గులాబీ దళపతి**

**పేదల జీవించే హక్కును కాలరాస్తున్న రేవంత్ సర్కార్**

**కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యంలో 'దమనకాండ'..**

**పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి దుర్మార్గం..**

**ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు**

**తెలంగాణ భవన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం**






**ఖమ్మంవుదయం బ్యూరో ఫిబ్రవరి 25**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 25 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీపై బురద జల్లే కార్యక్రమానికి తెరలేపిందని బిఆర్ఎస్ నాయకత్వం తీవ్రంగా విమర్శించింది. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ధ్వంసం చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడింది. లగచర్లలో గిరిజన సోదరుల విచక్షణారహితంగా దాడి చేసిన చరిత్ర ఈ ప్రభుత్వానిది. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో 40 ఏళ్లుగా నివసిస్తున్న పేదల ఇళ్లను కూల్చివేసి వారిని రోడ్డున పడేశారు. "రేవంత్ అంకుల్.. మంచి చేస్తారని ఓటు వేస్తే మా ఇళ్లు కూల్చారు" అని చిన్న పిల్లలు ఏడుస్తున్నా ఈ ప్రభుత్వానికి కనీసం జాలి కలగడం లేదని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఖమ్మం నడిబొడ్డున వెలుగుమట్ల గ్రామంలో జరిగిన ఘటన అత్యంత అమానుషం. భూదాన్ ట్రస్ట్ బోర్డు ద్వారా పట్టాలు పొంది, గత కొంతకాలంగా నివసిస్తున్న 1895 మంది పేద కుటుంబాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. కోర్టులో స్టేటస్ కో (Status Quo) ఆర్డర్ ఉన్నప్పటికీ, వేల సంఖ్యలో పోలీసులను మోహరించి ఒక యుద్ధ వాతావరణాన్ని సృష్టించారు. పత్రికా స్వేచ్ఛను హరించి, మీడియాను కూడా అనుమతించకుండా ఒక ఎన్‌కౌంటర్ సీన్‌ను తలపించేలా బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు. బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారు రేపు మధ్యాహ్నం 12:00 గంటలకు ఖమ్మం చేరుకోనున్నారు. వెలుగుమట్ల బాధితులను పరామర్శించి, ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని స్వయంగా పరిశీలిస్తారు. వెలుగుమట్ల బాధితులందరికీ తక్షణమే పునరావాసం కల్పించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని. మానవ హక్కుల ఉల్లంఘనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం. రేపటి కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు మరియు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొంటారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని, బాధితులకు అండగా నిలవాలని పార్టీ తరపున విజ్ఞప్తి చ మరియు తదితరులు పాల్గొన్నారు.





## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి, ఫిబ్రవరి 25 (వుదయం):-**



రాజంపేట మండలంలో గల కొండాపూర్ గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా కొండాపూర్ ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవల గురించి అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీల కు సంబంధించిన సేవలు చిన్నపిల్లలకు సంబంధించిన వ్యాధి నిరోధక టీకాల వివరాలు, ఇతర వైద్య సేవల గురించి తెలుసుకోవడం జరిగింది. ఆరోగ్య కేంద్రం లో గల హాజరు పట్టికను , అవుట్ పేషెంట్ రిజిస్టర్ వివరాలను , మందులు ఔషధాల యొక్క నిలువ రిజిస్టర్ , మందుల పంపిణీ వివరాలను గురించి ఆరోగ్య కార్యకర్తను అడిగి తెలుసుకున్నారు.
కలెక్టర్ పర్యవేక్షణ సమయంలో ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలను ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఇక్కడ సిబ్బందికి కావలసినటువంటి సదుపాయాల గురించి కలెక్టర్ ఆరా తీయగా సిబ్బందికి కావలసినటువంటి మూత్రశాలలు, మరుగుదొడ్ల విషయంలో ఇబ్బంది ఉన్నందున వెంటనే తగిన చర్యలు చేపట్టాలని స్థానిక గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు.కొండాపూర్ గ్రామంలో గల ప్రజలకు వివిధ వైద్య సేవల కోసం ఎర్రపహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళవలసి వస్తుంది అట్టి సేవలు అన్నిటిని రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందేలా చూడాలని అక్కడి ప్రజలు విజ్ఞప్తి చేయగా కలెక్టర్ వెంటనే స్పందించి అన్ని రకాల వైద్య సదుపాయాలు ఆరోగ్య సేవలు రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందేలా తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డా. రవీందర్ గౌడ్, జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామిరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఖాసీం, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ



**అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**కరీంనగర్, ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి) :**

వచ్చే నెల 14 నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఉపాధ్యాయులకు సూచించారు. చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం అడిషనల్ కలెక్టర్ సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలు సమీపిస్తున్నందున రోజు విధిగా పాఠశాలకు రావాలని, ఉపాధ్యాయులతో సందేహాలు నివృత్తి చేసుకుంటూ పరీక్షలకు సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. మోడల్ పరీక్ష జవాబు పత్రాలను పరిశీలించి విద్యార్థుల ప్రగతిని తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థితో మాట్లాడి వెనుకబడిన సబ్జెక్టుపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ ప్రత్యేక తరగతులకు హాజరై పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని సూచించారు. 100 శాతంమంది ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. అడిషనల్ కలెక్టర్ వెంట విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి ఆనందం, ప్రధానోపాధ్యాయులు శోభారాణి పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**కామారెడ్డి, ఫిబ్రవరి 25 (వుదయం):-**



జిల్లాలో బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షల సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రశ్నాపత్రాల భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణ, విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, మాల్ ప్రాక్టీసుకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు తీసుకురాకుండా చూడాలని, సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు.కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి, తహసిల్దార్ హిమబిందు, ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

# మంత్రి తుమ్మలపై బురదజల్లితే సహించేదే లేదు

◆ మాజీ జడ్పీటీసీ పైడి

దమ్మపేట ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి )



నీతికి, నిజాయితీకి మారుపేరుగా నిలిచే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై సోషల్ మీడియా ముసుగులో కొందరు కిరాయి జర్నలిస్టులు చేస్తున్న అసత్య ప్రచారాలను మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల అంశాన్ని అడ్డం పెట్టుకుని వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న తొలివెలుగు రఘు, కాళోజీ టీవీ దాసరి శ్రీనివాస్ లపై ఆయన నిప్పులు చెరిగారు."వీరిద్దరి బ్రతుకులు బ్లాక్మెయిల్ బ్రతుకులు" అని పైడి ధ్వజమెత్తారు.కొంతమంది రాజకీయ నాయకుల కనుసన్నల్లో నడుస్తూ, ఎంగిలి మెతుకులకు ఆశపడి పారితోషికాలు తీసుకుని వార్తలు రాస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా వెలుగుమట్ల ప్రాంతంలో పేదలను రెచ్చగొట్టేందుకు వీరు పది లక్షల రూపాయల డీల్ కుదుర్చుకున్నారని, వీరికి పేదలపై ఉన్నది ప్రేమ కాదు, కేవలం పైసల మీద ఉన్న యావ అని మండిపడ్డారు.వెలుగుమట్ల భూములకు మంత్రి తుమ్మల కు ఎలాంటి సంబంధం లేదని, కోర్టు తీర్పు మరియు భూదాన్ బోర్డు ఫిర్యాదు మేరకే అక్కడ అధికారులు చర్యలు చేపట్టారని వివరించారు. వాస్తవాలు ఇలా ఉంటే, ఏ చిన్న అవినీతి మచ్చ లేని మంత్రి తుమ్మల పై బురద అంటించాలని చూడటం సూర్యునిపై ఉమ్మెయ్యడమేనని ఎద్దేవా చేశారు.గతంలో రఘును ఒక సంస్థ నుండి ఎందుకు వెళ్లగొట్టారో, దాసరి శ్రీనివాస్ తన భార్యను వేధించి పోలీసులతో ఎందుకు దెబ్బలు తిన్నారో ఖమ్మం ప్రజలందరికీ తెలుసని గుర్తు చేశారు. అటువంటి క్రిమినల్ చరిత్ర ఉన్న వ్యక్తులు మీడియా ముసుగులో వేషాలు వేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# రాబోయే మూడేళ్లలో అశ్వారావుపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా





◆ ఎమ్మెల్యే జారె

అశ్వరావుపేట ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి):

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట మండలంలో విస్తృతంగా పర్యటించి వినాయకపురం ఆసుపాక నందిపాడు కోయరంగాపురం గుమ్మడపల్లి బచ్చువారిగూడెం నారాయణపురం గాండ్లగూడెం అనంతారం మళ్ళాయిగూడెం కేశప్పగూడెం ఊట్లపల్లి అశ్వారావుపేట మున్సిపాలిటీ పాత నారవారిగూడెం మద్దికొండ గ్రామ పంచాయితీల పరిధిలో వివిధ గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారుఈ సందర్భంగా ఇటీవల పూర్తి చేసిన సీసీ రోడ్లను అధికారికంగా ప్రారంభించారు అదేవిధంగా కొత్తగా నిర్మించబోయే సీసీ రోడ్లకు శంకుస్థాపనలు కూడా చేశారు కార్యక్రమంలో భాగంగా మండలంలోని స్వయం సహాయక సంఘాల కోసం కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు అన్ని రంగాలలో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, పంచాయతీరాజ్ డిఇ శ్రీధర్, ఏఈ అక్షిత, ఆర్డబ్ల్యూఎస్ డిఈ సాల్మన్, ఏఈ సతీష్, అంగన్వాడీ అధికారులు సర్పంచులు ఉపసర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సూర్యాపేట: 25 ఫిబ్రవరి(వుదయం )

సూర్యాపేట నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం తనిఖీ చేశారు.

పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదులలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను అడిగి అక్కడి పరిసరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేసి ఇన్విజిలెటర్లకు అందజేసే గదిని కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ సజావుగా ఉండేలా చర్యలు చేపట్టాలని, పరీక్షల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలను కలెక్టర్ చేశారు.



# రోడ్డు ప్రమాదంలో మహిళా దుర్మరణం

రామకృష్ణా పూర్/ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి)

రామకృష్ణాపూర్ పట్టణం లోని భగత్ సింగ్ నగర్ లో బుధవారం చోటు చేసుకున్న రోడ్ ప్రమాదం లో మహిళా దుర్మరణం చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు,ప్రత్యక్ష సాక్షులు తెలియజేసిన వివరాలు. మందమర్రి పట్టణానికి చెందిన చంటి మల్లీశ్వరి(38) బైక్ పై వెనకాల కూర్చొని బి. జోన్ సెంటర్ వైపు వెళ్తుండగా, అమరవాది చెరువు పూడిక మట్టి తో చెక్ పోస్ట్ వైపు వెళ్తున్న ట్రాక్టర్ ఢీకొట్టగా మృతి చెందింది. ట్రాక్టర్ అతివేగంగా నడపడం ఒక కారణం అయితే, పట్టణంలో పశువులు యదేచ్ఛగా సంచరిస్తూ వాహనాల పైకి దూసుకు రావడం మరో కారణం అని స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.ప్రమాద విషయమై ఎస్. ఐ శ్రీధర్ ను వివరాలు అడగగా కేసు నమోదు చేసుకొని,సమగ్ర విచారణ చేసి వివరాలు వెల్లడిస్తామని తెలియజేశారు.

# ప్రశాంతమైన వాతావరణంలో మొదటి రోజు ఇంటర్ పరీక్షలు




◆ అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్.

భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి)

జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల తొలి రోజు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించబడినట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణుగోపాల్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పరీక్షలు ఎటువంటి అంతరాయం లేకుండా క్రమబద్ధంగా నిర్వహించబడినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాల్వంచ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల, పాల్వంచ లోని పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును సమగ్రంగా పరిశీలించారు. ప్రశ్నాపత్రాల భద్రతా పంపిణీ విధానం అభ్యర్థుల తనిఖీ ప్రక్రియ ఇన్విజిలేషన్ వ్యవస్థ భద్రతా ఏర్పాట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణ తదితర అంశాలను సమీక్షించి పరీక్షలు పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. జనరల్ వొకేషనల్ విభాగాలు కలిపి మొత్తం 9,685 విద్యార్థులు ఉండగా అందులో 9,210 మంది పరీక్షలకు హాజరయ్యారని వెల్లడించారు.జనరల్ విభాగంలో 7,973 మంది విద్యార్థులు ఉండగా 7,683 మంది హాజరయ్యారు. వొకేషనల్ విభాగంలో 1,712 మంది ఉండగా 1,527 మంది హాజరయ్యారు అని తెలిపారు.పరీక్షల సందర్భంగా ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని పరీక్షా కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు,భద్రతా చర్యలు తదితర అన్ని మౌలిక వసతులు సమృద్ధిగా కల్పించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు .తదుపరి రోజుల్లో నిర్వహించనున్న పరీక్షలు కూడా ఇదే విధంగా పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం అండ చూపి ఎవరినీఇబ్బంది పెట్టొద్దు





◆ ప్రజలకు నాయకులుగా కాదు సేవకులుగాఉండాలి

◆ ధర్మపురి మున్సిపల్ నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

◆ ఇంటింటికి త్రాగునీరు అందించాలి

◆ ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి

◆ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి):

ధర్మపురి మున్సిపల్ నూతన పాలకవర్గం చైర్మన్ వేముల. నాగలక్ష్మి,వైస్ చైర్మన్ ఇందారపు.రామన్న,కౌన్సిలర్లు అయ్యోరి.వేణుగోపాల్, సంఘనబట్ల. సంతోషి,కొమురెల్లి. పవన్ కుమార్, ముదుసుల.ప్రశాంత్, వంకు డోత్. విజయ్ బాబు,జంజీ రిజాని.సువర్ణ,వీరవేణి.నాగలక్ష్మి, సంగి.ఆనంద్,జక్కు. పద్మ,చుక్క. సంధ్య,చిపిరిశెట్టి.రాజేష్, వేముల. రమాదేవి,వొజ్జాల.లక్ష్మణ్ లు జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ ఆధ్వర్యంలో బాధ్యతల స్వీకరణ కార్యక్రమం బుధవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కౌన్సిల్ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.ప్రజలు ఇచ్చిన అధికా రాన్ని దుర్వినియోగం చేయ కుండా,ఎవ్వరినీ ఇబ్బందులకు గురి చేయరాదని మంత్రి స్పష్టం చేశారు. నాయకులుగా కాకుండా ప్రజాసేవకులుగా పనిచేస్తేనే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకో గలమ న్నారు.మున్సిపల్ ఎన్నిక ల్లో 15 వార్డులలో కాంగ్రెస్ పార్టీ మద్దతు పొందిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో మంచి చెడుల కు తానే బాధ్యత వహిస్తానని, అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కౌన్సిల్ సభ్యులు ప్రస్తావించిన సమస్యలతో పాటు ప్రజల సమస్యల ను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం తరపున అవసరమైన నిధుల కోసం ప్రయత్నిస్తానన్నారు. పట్టణంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించా రు.పుష్కరాల నేపథ్యంలో ధర్మ పురి అభివృద్ధికి నిధులు విడుదల చేయడానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లపై ఈనెల 27న ప్రభుత్వం తరపున కన్సల్టెన్సీ ప్రతినిధులు ధర్మపురి సందర్శించనున్నట్లు వెల్లడించారు. పార్టీలకు అతీతంగా సూచనలు అందించాలని కోరారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు అప్పగించి న బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తి స్తామని తెలిపారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేయాలని సూచించారు. పారిశుద్ధ్యం,తాగునీటి సమస్య లపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,తహశీల్దార్ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

◆ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ ,ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి )

# 'లెర్న్ స్మార్ట్ విత్ AI'





ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలనే లక్ష్యంతో కృత్రిమ మేధ (AI) ఆధారిత విద్యాబోధన కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.బుధవారం భుక్తాపూర్‌లోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో టి టి డి ఏ ఉట్నూర్ సహకారంతో ధ్యేయ లెర్నింగ్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'లెర్న్ స్మార్ట్ విత్ AI' కార్యక్రమాన్ని ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు AI టూల్స్‌పై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో పోటీ పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. ప్రస్తుతం 8వ తరగతి విద్యార్థుల కోసం ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో హైబ్రిడ్ లెర్నింగ్ మోడల్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం పెరగడంతో పాటు సబ్జెక్టులపై పట్టు బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తొలి విడతగా ఐటీడీఏ పరిధిలోని 2 పాఠశాలలు, విద్యాశాఖ పరిధిలోని 8 పాఠశాలలు కలిపి మొత్తం 10 పాఠశాలల్లోని 600 మంది విద్యార్థులకు ఈ శిక్షణ అందించనున్నట్లు వివరించారు.ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ప్రభుత్వ పాఠశాలల విద్యా వ్యవస్థకు అనుసంధానం చేస్తూ, చాట్ జిపి టి, గూగుల్ జెమినీ వంటి ఆధునిక AI టూల్స్‌ను విద్యార్థుల పాఠ్యాంశాలకు అనుగుణంగా బోధించనున్నట్లు తెలిపారు. ఎనిమిది నెలలపాటు కొనసాగే ఈ కార్యక్రమంలో రిపోర్ట్ కార్డులు, అసెస్‌మెంట్ల ద్వారా విద్యార్థుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తామని చెప్పారు.కార్యక్రమంలో భాగంగా 'లెర్న్ స్మార్ట్ విత్ AI' పోస్టర్‌ను ఆవిష్కరించి, అనంతరం కంప్యూటర్ AI ల్యాబ్‌ను కలెక్టర్, పీవో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, డివైఎస్ఓ శ్రీనివాస్, ఏటిడిఓ నిహారిక, సెక్టోరల్ అధికారులు లక్ష్మణ్, అజయ్, దేయా సంస్థ సీఈఓ ప్రణవి, ప్రధానోపాధ్యాయులు స్వర్ణలత, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీ అవార్డుల పోటీలో సీతంపేట గ్రామం ఎంపిక

◆ జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి)



జాతీయ పంచాయతీ అవార్డులు 2023-24లో భాగంగా పచ్చదనం పరిశుభ్రత విభాగంలో సుజాతనగర్ మండలం సీతంపేట గ్రామం ఎంపిక కావడం జిల్లా అభినందనీయం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. గ్రామంలోని పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం కార్యక్రమాలు,మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాల్లో సాధించిన పురోగతికి గుర్తింపుగా ఈ ఎంపిక జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం కలెక్టర్ సీతంపేట గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య చర్యలను సమగ్రంగా పరిశీలించారు.గ్రామంలో డ్రైనేజీలు,ఇంకుడు గుంతలు, ఇంటింటి మరుగుదొడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయ సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రతి ఇంటిలో నిర్మించిన మరుగుదొడ్లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని బహిరంగ విసర్జనకు చేయరాదు అని గ్రామస్థులకు సూచించారు.ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని చెత్త వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.డ్రైనేజీలు ఎక్కడా మూసుకుపోకుండా తరచుగా శుభ్రపరచాలని ఇంకుడు గుంతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పురుషులు,మహిళలకు వేర్వేరు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో పచ్చదనం విస్తరించేందుకు విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు.నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలు పెంచి ప్రతి వీధిలో,ఖాళీ ప్రదేశాలలో, పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల పరిసరాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో సీతంపేట గ్రామం ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.గ్రామ లైబ్రరీలో 8వ, 9వ,10వ తరగతి విద్యార్థులకు అవసరమైన అధ్యయన సామగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారులు డ్రైనేజీల వెంట ఉన్న గుంటలను సరిచేయడానికి అవసరమైన రోలర్‌ను అందజేస్తామని హామీ ఇచ్చారు. బయోచార్ తయారీ చేసి వచ్చిన బొగ్గుని డ్రైనేజీలలో చల్లడం ద్వారా డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉంటాయి అని ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.త్వరలో జాతీయ స్థాయి పరిశీలన బృందం గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణ పచ్చదనం పరిరక్షణ మౌలిక సదుపాయాల సంరక్షణలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్థులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ కృష్ణ ప్రసాద్,శిక్షణ డి పి ఓ అనూష,ఎంపీడీవో అనురాధ, ఎంపీఓ శ్రీనివాస్,డిఎల్పిఓ ప్రభాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ, జిల్లా కలెక్టర్





వరంగల్, ఫిబ్రవరి 25 (వుదయం జిల్లా ప్రతినిధి) :

వరంగల్ ఈఎస్ఐ ఆసుపత్రిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అవుట్‌పేషెంట్ విభాగం, ఇన్‌పేషెంట్ వార్డులు, మందుల సరఫరా, వైద్య సేవల పరిస్థితిని ఎంపీ స్వయంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు.వరంగల్ జిల్లాకు త్వరలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మెగా టెక్స్టైల్ పార్క్, విమానాశ్రయం వంటి మూడు ప్రధాన ప్రాజెక్టులు రానున్న నేపథ్యంలో కార్మికుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. ఈ కారణంగా చికిత్స కోసం ఈఎస్ఐ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య మరింత పెరుగుతుందని పేర్కొంటూ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రి సౌకర్యాలను ఇప్పటినుంచే బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ఈఎస్ఐ ఆసుపత్రిని తనిఖీ చేసినట్లు ఎంపీ వెల్లడించారు.అనంతరం ఆసుపత్రి వైద్యులు, నర్సులు, సిబ్బందితో సమావేశమై ఆసుపత్రి నిర్వహణ, సౌకర్యాల లోటుపాట్లు, సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వైద్యుల ఖాళీల భర్తీ, మందుల కొరత, శానిటేషన్ పరిస్థితులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.ఆసుపత్రికి అవసరమైన నిధులు, వసతులు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు జంగిల్ క్లియరెన్స్ చేపట్టి తక్షణమే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య సూచించారు.

**ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ** డాక్టర్ బి. సాంబశివరావు, ఆసుపత్రి సివిల్ సర్జన్స్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ అశోక్, డాక్టర్ రామచంద్ర, ఆర్ ఎం ఓ డాక్టర్ యుగేందర్ ఇతర వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష





కామారెడ్డి, ఫిబ్రవరి 25 (వుదయం):-

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పురోగతి, పీఎంఏవై యు పనుల ప్రగతి, అమృత్ పనుల అమలు స్థితి, ఆస్తి పన్ను, ఇతర పన్నుల వసూళ్లు విపత్తు నిర్వహణ చర్యలు, ప్రకటన బోర్డుల ద్వారా ఆదాయం పెంపు, ఏబీసీ సెంటర్ నిర్వహణ శానిటేషన్ వాహనాల అందుబాటు వినియోగం, టీజీ బిపాస్ అమలు స్థితి, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరా కార్యాచరణ ప్రణాళిక ప్లాంటేషన్ నిర్వహణ, అక్రమ ఆక్రమణలపై చేపట్టిన చర్యలు, తదితర అంశాల పై సమగ్రంగా చర్చించి పురోగతిని సమీక్షించారు. మున్సిపల్ వార్డ్ అధికారులు, సిబ్బంది ప్రతీ రోజూ ఫీల్డ్ కు వెళ్లాలని, సంబంధిత పనుల పర్యవేక్షణ చేసి ఫోటో పంపాలని శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యం వహించకుండా విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన గృహాలు మంజూరు చేసి గ్రౌండింగ్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పీఎంఏవై యు, అమృత్ పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు. ఆస్తి పన్ను వసూళ్లలో శాతం పెంపు సాధించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, ప్రకటన బోర్డుల ద్వారా ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి కాలంలో తాగునీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని ఆదేశించారు. శానిటేషన్, ప్లాంటేషన్ నిర్వహణ, అక్రమ ఆక్రమణల తొలగింపు వంటి అంశాలలో నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. ప్రతి అంశంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాల

◆ జిల్లా కలెక్టర్, పిఐసి చైర్మన్ రాజర్షిషా

ఆదిలాబాద్ ,ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి )

బ్యాంకింగ్ లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్, పిఐసి చైర్మన్ రాజర్షిషా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డిసిసిబి బ్యాంక్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన ఉమ్మడి జిల్లా బ్యాంక్ మేనేజర్లు, నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపునకు వస్తున్న తరుణంలో బ్యాంక్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మార్చి నెలాఖరు నాటికి నిర్దేశించుకున్న అన్ని బ్యాంకింగ్ లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా మొండి బకాయిల (NPA) వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే డిపాజిట్ల సేకరణను భారీగా పెంచాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలోని మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలోని బ్యాంక్ మేనేజర్లు తమకు కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో చొరవ చూపాలని కోరారు.ఈ సమావేశంలో సీఈఓ సిహెచ్. రవి, జనరల్ మేనేజర్ సూర్యప్రకాష్, డిఆర్ఓ వై.ఎస్.డి సింహాచలం, డీజీఎంలు, ఏజీఎంలు మరియు ఉమ్మడి జిల్లాలోని వివిధ శాఖల మేనేజర్లు, నోడల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వుదయం


# బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు

★ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్
★ బాల్య వివాహాలపై అవగాహన కై ప్రచార రథం ప్రారంభం
బాల్యావా వివాహాల నిర్మూలన మనందరి బాధ్యత
చిన్నారుల బాల్యాన్ని పరిరక్షించుకుందాం



వరంగల్ క్రైం, ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి) :

బాల్యవివాహాలను చేసిన ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. నిర్వహించిన బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ షేర్ ఎన్టీవో మరియు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వరంగల్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార రథాన్ని వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, బాల్యం అమూల్యమైన దశ అని పేర్కొన్నారు. బాల్యవివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరక–మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అడిషనల్ డి సి పి రవి, ఏ. హెచ్. టి. యూ ఇన్స్ స్పెక్టర్ శ్యామ్ సుందర్, ఎస్.ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ సమీయుద్దీన్,షేర్ స్వచ్ఛంద సంస్థ జిల్లాల కో –ఆర్డినేటర్ శిరీష, జ్యానేశ్వరి, జమున, ప్రశాంతి, కల్పన, గాయత్రి, చామంతి,

ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు

# పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ

● ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు...
● పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల ,ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి)

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా బుధవారం జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ (బాలుర) జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పరిశీలించారు పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం ప్రశ్నపత్రాల భద్రత హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు పరీక్షా గదుల్లో వెలుతురు తాగునీరు శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు పరీక్షా కేంద్ర పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు విషయాన్ని అధికారులు పాటించాలని సూచించారు మొబైల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు పరీక్షల సమయంలో పారదర్శకత క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని కోరారు పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో భాధ్యతగా నిర్వహించాలని సూచించారు ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో ఒకే విధమైన ప్రమాణాలు పాటించాలని తెలిపారు వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ పరిశీలనలో డిఐఈవో నారాయణ తహసీల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు



# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్ర్రాన్ని పరిశీలించిన



కలెక్టర్ బి.యం. సంతోష్

గద్వాల ,ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి)

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలోని జ్ఞాన ప్రభ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని బుధవారం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అయిన దృష్ట్యా కళాశాలలో ఇంటర్ పరీక్షలు నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షకు విద్యార్థుల హాజరు వివరాలు, నిఘా కెమెరాల ఏర్పాటు, వాటి పనితీరు, సిట్టింగ్ ఏర్పాట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ తదితర అంశాలపై పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు కళాశాల ప్రాంగణంలోకి తీసుకరాకుండా ఖచ్చితమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరిపై ప్రవేశ ద్వారం వద్దనే కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల నిఘా నడుమ పరీక్షలు నిబంధనలకు అనుగుణంగా జరగాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. మాల్ ప్రాక్టీసులను పూర్తిగా నివారించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది పరీక్షలు ముగిసే వరకు అందుబాటులోనే ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాలు, పరీక్ష అనంతరం జవాబు పత్రాలు సహా అన్ని గోప్యమైన పత్రాలను నిబంధనల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటిస్తూ సురక్షితంగా రవాణా చేయాలని ఆదేశించారు. అనంతరం పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తగిన మౌలిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని పరీక్షల సిబ్బంధికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, డిఎస్పీ మొగలయ్య, పరీక్ష కేంద్రం సిబ్బంధి,

తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో బిఎంఎస్ భారీ ధర్నా

## ప్రభుత్వాలు కార్మికులను నిర్లక్ష్యం చేశాయంటూ భారతీయ అధ్యక్షుడు సుంకరి మల్లేశం, విమర్శలు



సిద్దిపేట, (వుదయం ప్రతినిధి) :

సిద్దిపేట జిల్లా కేంద్రంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది. కార్మికుల వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్వహించిన ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో కార్మికులు, బి ఎం ఎస్ కార్మికుల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిఎంఎస్ నేతలు మాట్లాడుతూ ఈపీఎఫ్–95 కనీస పెన్షన్‌ను ప్రస్తుతం ఉన్న రూ.1000 నుండి రూ.7500కు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల వేతనాలకు సంబంధించిన జీఓలను వెంటనే అమలు చేయాలని కోరారు. బీడీ కార్మికుల జీవన భృతి, మరణ భృతి రూపంలో ప్రకటించిన ఆర్థిక సాయాన్ని తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బీడీ కార్మికులకు 1000 బీడీలకు కనీసం రూ.500 కూలి ఇవ్వాలని పేర్కొన్నారు.స్కీమ్ వర్కర్స్ అయిన ఆశా, అంగన్‌వాడి, మిడ్‌డే మీల్స్, సీహెచ్‌ఓ, ఫార్మా ల్యాబ్స్ లిమిటెడ్ ఉద్యోగులు ధర్నాలో పాల్గొని తమ సమస్యలను వెల్లడించారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, సామాజిక భద్రతతో పాటు గ్రాట్యుటీ, పెన్షన్ వంటి ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బిఎంఎస్ జాతీయ అధ్యక్షులు సుంకరి మల్లేశం మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. 2019లో కేంద్ర ప్రభుత్వం కార్మికుల పక్షాన చట్టపరమైన మార్పులు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఆ చట్టం ప్రకారం దేశవ్యాప్తంగా 44 కోట్లకు పైగా అసంఘటిత కార్మికులు లబ్ధి పొందే విధంగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నిబంధనలు 2026 ఏప్రిల్ నుండి అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కార్మికులకు సామాజిక భద్రత విస్తరించేందుకు కృషి జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. కార్మిక సంక్షేమం విషయంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, కానీ రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యాయని ఆరోపించారు.కార్యక్రమంలో బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్, నాయకులు ముద్దం రాజిరెడ్డి, ఉమేష్, కొండల్ రెడ్డి రాజన్న (ఆర్టీసీ), పయ్యావుల భూపాల్ తదితరులు పాల్గొన్నారు.సిద్దిపేట మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నా కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని కార్మిక నాయకులు హెచ్చరించారు.






## కాపుగల్లులో బ్యాంకింగ్

# సైబర్ క్రైమ్ అవగాహన

కోదాడ ఫిబ్రవరి 25(వుదయం)

గ్రామస్థాయిలో బ్యాంకింగ్ సేవల వినియోగం, సైబర్ మోసాల నివారణపై అవగాహన కల్పించేందుకు కాపుగల్లు గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను చైతన్యపరిచారు.బ్యాంకు సిబ్బంది సురక్షిత బ్యాంకింగ్ విధానాలపై విపులంగా వివరించారు. ఓటీపీ, ఏటీఎం పిన్, బ్యాంకు ఖాతా వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని సూచించారు. సందేహాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

అలాగే ప్రభుత్వ పథకాల వివరాలను అధికారిక వనరుల ద్వారా మాత్రమే తెలుసుకోవాలని, మోసగాళ్ల మాటలకు మోసపోవద్దని ప్రజలకు హెచ్చరించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు దేవరశెట్టి సత్యనారాయణ,

చింతకుంట్ల సతీష్, బ్యాంకు సిబ్బంది, బిజినెస్ కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## దశాబ్ద కాలం నిర్లక్ష్యం

# ప్రజలకు నరకయాతన

● కొల్లూరు రింగ్‌రోడ్ అప్రోచ్ పనులపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం
● డిసెంబర్ 31లోపు పూర్తి చేయాలి

రామచంద్రాపురం, ఫిబ్రవరి 25(వుదయం)





గత ప్రభుత్వం హయాంలో నాయకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా తెల్లాపూర్, కొల్లూరు ప్రాంత ప్రజలు రింగ్‌రోడ్డు చేరుకునేందుకు దాదాపు పదేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు.బుధవారం కొల్లూరు పరిధిలోని రింగ్‌రోడ్ అప్రోచ్ రోడ్డు, ఎగ్జిట్–టి2 మార్గాన్ని ఆయన పరిశీలించారు. ట్రాఫిక్ రద్దీతో ప్రజలు, ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.రింగ్‌రోడ్డు పక్కనే ఎంతోమంది ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ ,ఇదే రోడ్డును ఉపయోగిస్తున్నప్పటికీ దశాబ్ద కాలంగా అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి కాకపోవడం విచారకరమని పేర్కొన్నారు.

ఈ విషయమై రైల్వే శాఖ అధికారులతో పాటు హెచ్‌ఎండీఏ అధికారులతో పలు మార్లు చర్చలు జరిపినట్లు వెల్లడించారు. తాను ఎంపీగా గెలుపొందిన తర్వాతే ఎగ్జిట్–టి2 రోడ్ విస్తరణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అధికారులతో మాట్లాడి టెండర్లు పిలిపించి పనులు ప్రారంభించామని, ప్రస్తుతం దాదాపు 50 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు.ఈ ఏడాది డిసెంబర్ 31లోపు పూర్తి పనులు ముగించాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వంలో మంత్రులు, అధికారులు ఈ ప్రాంత సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు.ఈదుల నాగులపల్లి, కొల్లూరు, తెల్లాపూర్ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఈ విస్తరణ పనులు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఎగ్జిట్–టు–ఎంట్రీ, ఎగ్జిట్ రోడ్ల విస్తరణ పనులను అధికారులు దశలవారీగా వేగవంతం చేసినట్లు వివరించారు.ఉద్యోగుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రాత్రివేళల్లో ప్రధానంగా పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నట్లు చెప్పారు. రోడ్ల విస్తరణతో వాహన రాకపోకలు సులభతరమయ్యాయని, ముఖ్యంగా ఆఫీస్ సమయాల్లో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గిందని ఎంపీ పేర్కొన్నారు.

## సిద్దిపేట మున్సిపాలిటీలో

# అవినీతి రాజ్యం

గాధగోని చక్రధర్ గౌడ్

సిద్దిపేట, (వుదయం ప్రతినిధి) :



సిద్దిపేట మున్సిపాలిటీలో అవినీతి రాజ్యం ఏలుతుందని సామాజిక కార్యకర్త గాధగోని చక్రధర్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ జాతీయ వజ్రోత్సవాల సందర్భంగా జరిగిన నిధుల గోల్‌మాల్‌పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు సమర్పించిన ఆయన, మున్సిపల్ చైర్‌పర్సన్ కడవెరుగు మంజుల రాజనర్సు పై చర్యలు తీసుకోవాలని కోరారు. అవినీతి ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ ( ఏసీబీ ) ద్వారా విచారణ జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ జాతీయ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా రూ.7.5 లక్షల నిధుల గోల్‌మాల్ జరిగిందని ఆరోపించారు. ఈ అంశంపై ఏసీబీ విచారణ ప్రారంభమై మూడు నెలలు గడిచినా ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.మున్సిపల్ బాక్స్ టెండర్ల పేరిట చైర్‌పర్సన్ మరియు కమిషనర్ ఆధ్వర్యంలో ప్రజా ధనాన్ని దారి మళ్లించి జేబులు నింపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. మున్సిపల్ అవినీతి విషయంపై ప్రతిపక్ష పార్టీల నాయకులు మౌనం వహించడం శోచనీయమని విమర్శించారు.మున్సిపల్ అవినీతిలో భాగస్వామ్యులైన అధికారులు, రాజకీయ నాయకులపై రాజీలేని పోరాటం కొనసాగిస్తానని చక్రధర్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ ఆరోపణలపై మున్సిపల్ అధికారుల స్పందన ఇంకా వెలువడాల్సి ఉంది.

# ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత





జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
ఫుట్ పాత్ లు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలి. ఫుట్‌పాత్‌ల నడక ద్వారా ప్రజల రోడ్డు భద్రతకు, ఆరోగ్యానికి అత్యంత కీలకమని అన్నారు.
విద్యార్థులు, ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితులు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లు అత్యంత నాణ్యతతో, సౌకర్యవంతంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.
ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు జరగాలని అధికారులను ఆదేశించారు.
బల్లేపల్లి పరిసర ప్రాంతంలో నిర్మిస్తున్న ఫుట్ పాత్ పనులను, టైల్స్ డిజైన్ అకృతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఫిబ్రవరి 25(వుదయం)

ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, నగరంలో ఆధునిక మౌలిక వసతులతో పాటు ప్రజలకు నడకలో సౌకర్యం, భద్రత కల్పించే విధంగా ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. నగరంలోని 2వ డివిజన్ బల్లేపల్లి పరిసర ప్రాంతంలో నిర్మిస్తున్న ఫుట్ పాత్ పనులను, టైల్స్ డిజైన్ అకృతులను కలెక్టర్ పరిశీలించారు. ఫుట్‌పాత్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఫుట్‌పాత్‌లు ప్రజలకు సౌకర్యవంతంగా, భద్రతతో ఉండేలా నిర్మించాలని, చిన్న పిల్లలు, వికలాంగులు, వృద్ధులు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిచే విధంగా పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగరంలో ముఖ్యమైన ప్రాంతాలలో ఫుట్‌పాత్‌ల నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఫుట్‌పాత్‌ల నడక ద్వారా ప్రజల రోడ్డు భద్రతకు, ఆరోగ్యానికి అత్యంత కీలకమని అన్నారు.విద్యార్థులు, ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితులు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లు అత్యంత నాణ్యతతో, సౌకర్యవంతంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు జరగాలని అధికారులను ఆదేశించారు.నగరంలో తొలిసారిగా వినూత్నంగా టైల్స్‌తో ఫుట్‌పాత్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మంచి అకృతితో ఉపయోగించడం వలన ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా, దీర్ఘకాలికంగా నిలిచి ఉండేవిధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.దివ్యాంగులు, వృద్ధులు సులభంగా నడిచేలా స్లోప్‌లు, ఎడ్జ్‌లు సరిగ్గా రూపకల్పన రాత్రి వేళ అసౌకర్యం లేకుండా లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. నగరం అంతా ఒకే విధమైన డిజైన్‌తో గ్రానైట్ ఫుట్‌పాత్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

నగరంలో ఫుట్‌పాత్‌ల అభివృద్ధి వల్ల ప్రజలు జరుగుతున్న నిర్మాణ అభివృద్ధి పనుల అమలులో ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ చేస్తూ పను పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కమీషనర్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మెర బాధితులకు సంఘీభావంగా

# దీక్షలో కూర్చున్న కేటీఆర్

మహబూబ్‌నగర్ ఫిబ్రవరి 25(వుదయం)

నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన దాడిలో మరణించిన రెండు నెలల పసిపాప కుటుంబాన్ని పరామర్శించేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించారు.మల్లన్న జాతరలో కాంగ్రెస్ నాయకులు కుల వివక్ష చూపుతూ చాకలి చంద్రకళ కుటుంబంపై అమానుషంగా దాడికి దిగడంతో ,రెండు నెలల పాప తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది.ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులే దాడికి గురైన బాధిత కుటుంబంపైనే కేసు నమోదు చేయడంతో వారంతా భయపడి గ్రామం వదిలి నాగర్‌కర్నూల్‌లో తలదాచుకుంటున్నారు.

ఈ ఘటనలో బాధితులకు న్యాయం జరగకపోగా వేధింపులు ఎక్కువయ్యాయి.కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడి పసిపాపను కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ మంత్రులు ,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు మర్రి జనార్ధన్ రెడ్డి, అలా వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుమ్మెర బాధితులకు సంఘీభావంగా దీక్షలో కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవు వేసి నివాళి అర్పించారు.

# యూరియా యాప్ రద్దు చేయాలి

● రైతాంగానికి సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి
● రైతులతో కలిసి సిపిఎం ధర్నా

నల్లగొండ ,ఫిబ్రవరి 25(వుదయం)



యూరియా కొరత తీవ్రంగా ఉన్నదని, యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యూరియా యాప్ ను ఎత్తివేసి రైతులకు సరిపడా అందించాలని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు. బుధవారం పానగల్లు పిఏసిఎస్ గోదాం ముందు రైతులతో కలిసి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా పంపిణీ పై సరైన ప్రణాళిక లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు పొలాలు పొట్టదశలో ఉన్నాయని, ఈ సమయంలో వ్యవసాయానికి యూరియా ఎంతో అవసరం అన్నారు. యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,

చాలామంది అవగాహన లేని రైతులు యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. యాప్ ద్వారా యూరియా కోసం సబ్మిట్ టచ్ చేయగానే యూరియా స్టాక్ లేనట్లు వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు యూరియా కొనుగోలు కోసం యాప్ ప్రక్రియను వెంటనే ఎత్తివేయాలన్నారు. రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచాలని కోరారు. యాప్ ద్వారా వస్తున్న ఓటీపీ నెంబరు చెప్పడం ద్వారా సైబర్ నేరాలు పెరిగే ప్రమాదం ఉందని అన్నారు ప్రభుత్వం వెంటనే యూరియా యాప్ రద్దుచేసి రైతాంగానికి సరి పడ అన్ని షాపులలో నిల్వ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రోజు వందల మంది రైతులు పనులు వదులుకొని యూరియా కోసం ఎదురుచూస్తున్నారని నిమిషంలో స్టాక్ అయిపోయినట్టుగా చూపిస్తుందని అన్నారు విడతల వారీగా ఇవ్వడం ద్వారా యూరియా వేసిన పంట పెరిగి వేయని పంట ఎదగకపోవడం వలన దిగుబడి తగ్గి రైతు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు యాప్ రద్దుచేసి పంటకు అనుగుణంగా అన్ని షాపులలో యూరియా అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు అవుట రవీందర్, మైల యాదయ్య, ఆకిటి లింగమ్మ ,పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ, గుండాల నరేష్, కన్నెకంటి సత్యనారాయణ, రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు ఊట్కూరి మధుసూదన్ రెడ్డి సిపిఎం మరియు రైతు సంఘాల నాయకులు సింగం రాములు ఆదిరెడ్డి రుద్రాక్ష యాదయ్య,

నకరికంటి జానయ్య, ఆవుల అనురాధ, కనుకుంట్ల ఉమారాణి, రుద్రాక్షి రామచంద్రు, సోములు తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి ప్రజలకు ఋణ పడి ఉంటా

- ధర్మపురి అభివృద్ధి, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తా
- మున్సిపల్ చైర్మన్ గా నాగలక్ష్మి బాధ్యతల స్వీకరణ
- ప్రజల సేవకే నా ప్రథమ ప్రాధాన్యం
- గురువుగా కపోయినా ప్రజా సేవకురాలిగా సేవలందిస్తా
- వేసవి తాగునీటి సమస్యకు శాస్వత పరిష్కారం వేముల.నాగలక్ష్మి



ధర్మపురి, ఫిబ్రవరి 25 (వు దయం ప్రతినిధి):

ధర్మపురి మున్సిపల్ చైర్మన్ గా వేముల నాగలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాగలక్ష్మి మాట్లాడుతూ ధర్మపురి అభివృద్ధి, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తానని , ధర్మపురి ప్రజలకు ఋణ పడి ఉంటానని,టీచర్ కావాలనుకు ని రాజకీయాల్లోకి తన ప్రయాణా న్ని గుర్తు చేసు కున్నారు.చిన్నప్పు డు టీచర్గా స్థిరపడి పది మందికి విద్యాబుద్ధులు నేర్పాలని కలలు కన్నాను.కానీ విధి మరోలా తల చింది.నా భర్త రాజేష్ ప్రోత్సాహం తో రాజకీయాల్లోకి అడుగుపె ట్టాను. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో సవాళ్లు,కష్టాలు ఎదుర్కొ న్నాం.వాట న్నింటినీ తట్టుకుని ఈ రోజు ఈ స్థానంలో ఉన్నానంటే దానికి కారణం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్న దీవెనలు,నా భర్త అండదండలే అని ఆమె పేర్కొన్నా రు.పట్టణ అభివృద్ధిపై తన ప్రణా ళికను వివరిస్తూ ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు.కౌన్సిలర్ అంటే కూర్చొని ఫైల్ పై సంతకం చేయకుండాఅది ఒక బాధ్యతగా తీసుకుని ప్రజలకుప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలన్నారు. మున్సిపల్ లో చిన్న స్థాయి,పెద్ద స్థాయి అని ఆలోచనే రాకుండా 15 మంది సమన్వయం తో పనిచేయాలని సూచించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచు కుని పట్టణంలో నీటి ఎద్దడి తలె త్తకుండా ముందస్తు చర్యలు చేపడతా మన్నారు.త్వరలో జరగనున్న శ్రీ లక్ష్మీనర సింహ స్వామి బ్రహ్మోత్స వాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామన్నారు.ధర్మపురిని రాష్ట్రం లోనే ఒక ఆదర్శవం తమైన మున్సిపా లిటీగా తీర్చిదిద్దుతానని ఆమె హామీ ఇచ్చా రు.ఈ అవకాశం ఇచ్చిన మంత్రి అడ్లూరి కి నాగలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో స్థానిక నాయ కులు,కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నాగలక్ష్మి కి శుభాకాంక్షలు తెలిపారు.

# సమాజసేవలో ఎన్జీవోలు ముందుండాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, ఫిబ్రవరి 25(వుదయం)

సమాజసేవలో ప్రతీఒక్కరు ముందుండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. డాక్టర్స్ ఫర్ యు ఎన్జీవో సహకారంతో హెచ్సిఎల్ ఫౌండేషన్ విరాళంగా ఇచ్చిన అత్యాధునిక వైద్య పరికరాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్ హాస్పిటల్ కు అత్యాధునిక పరికరాలు అందించిన హెచ్సిఎల్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారు డొనేట్ చేసిన అత్యాధునిక వైద్య పరికరాలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పరికరాలు రోగి సంరక్షణ మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని బాగా పెంచుతాయని ప్రస్తుత రోజుల్లో ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకోలేని పేదవారికి ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక వైద్య పరికరాలు సమకూర్చుకోవడం వలన పేదవారికి



వైద్యభారం తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో కూడ ప్రైవేటు హాస్పిటల్స్ కు దీటుగా వైద్యం లభిస్తుందనే నమ్మకం ప్రతి పేదవాడికి కలుగుతుందని తెలిపారు. దీనివల్ల సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని. హెచ్సిఎల్ వారి ఆలోచన వెనుకబడిన ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ పట్ల నిబద్ధతను మరియు ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయ డానికి ఉపయోగపడతాయని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు DME ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. జయలత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అదనపు DME మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శ్రావణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ HCL ఫౌండేషన్ అసోసియేట్ డైరెక్టర్ సీమి సూరి,డాక్టర్ చేతన తీర్థహళ్లి, డాక్టర్ ప్రవీణ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# యూరియా, పత్తి ఆన్‌లైన్ బుకింగ్ విధానం రద్దు చేయాలి

సిపిఎం డిమాండ్


సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం

గట్టుప్పల్, ఫిబ్రవరి 25 (వుదయం విలేఖరి)

యూరియా, పత్తి ఆన్‌లైన్ బుకింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. బుధవారం గట్టుప్పల్ మండల కమిటీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. చదువు రాని, సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు ఆన్‌లైన్ బుకింగ్ విధానాన్ని ఎలా వినియోగించగలరో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలని సూచించారు.

ఈ విధానం వల్ల చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రైతులకు నష్టం కలిగించే మూడు వ్యవసాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నాలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కేంద్రం తన ఆధీనంలోకి తీసుకోవడం సమాఖ్య వ్యవస్థకు విరుద్ధమని విమర్శించారు.

కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించడం సరైన నిర్ణయం కాదని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి బదులుగా తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ బిల్లు, 2025 (జీఆర్ఏఎంజీ)'ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.నిత్యావసర సరుకుల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, పెద్ద కార్పొరేట్ కంపెనీలు, బహుళజాతి ఎరువుల సంస్థలకు అనుకూల విధానాలు అవలంబిస్తున్నదని ఆరోపించారు. పేదల సంపదను పెద్దలకు మళ్లించే విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. వామపక్ష మేధావులు, విద్యావంతులు, కవులు, కళాకారులు ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా



కమిటీ సభ్యుడు, మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, రైతు సంఘం జిల్లా నాయకుడు చాపల మారయ్య, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, పగిళ్ల శ్రీనివాస్, ఖమ్మం రాములు,

పెదగాని నరసింహ, టేకుమట్ల కృష్ణ, రావుల నరసింహ, పర్సగోని యాదగిరి, మూసుకు బుచ్చిరెడ్డి, జి విశ్వనాథ చారి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాజీపేటలో ఆధ్యాత్మిక వైభవం

## 400 ఏళ్ల పురాతన శివాలయ కోనేరుకు పునఃప్రక్షాళన!



- గ్రామ యువత చొరవతో శిథిలావస్థలో ఉన్న కోనేరు పునరుదరణ

సిద్దిపేట ,ఫిబ్రవరి 25 (వు దయం ప్రతినిధి):

ధర్మాజీపేట గ్రామంలో ఉన్న దాదాపు 400 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన శివాలయంలోని కోనేరు శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామ యువత ముందుకొచ్చి ఆదర్శప్రాయంగా పునఃప్రక్షాళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం వేద సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగింది.సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని ఈ ప్రాచీన శివాలయం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచింది. కాలక్రమేణా కోనేరు మురికి, చెత్తతో నిండిపోవడంతో పాటు పరిసర ప్రాంతాలు కూడా నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఈ నేపథ్యంలో గ్రామ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కోనేరు శుభ్రపరిచే పనులు చేపట్టారు. కోనేరు లోని చెత్త, మురికిని తొలగించి, ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు.ఈ సందర్భంగా వేద సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుతారి సందీప్ మాట్లాడుతూ, యువత ఇలాగే చారిత్రక కట్టడాలను పరిరక్షించేందుకు ముందుకు రావాలని, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రామ అభివృద్ధికి యువత భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమానికి సహకరించిన వేద సేవా ఫౌండేషన్ సభ్యులను గ్రామ పెద్దలు, యువకులు మరియు శివాలయ కమిటీ సభ్యులు సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డు, 8వ వార్డు కౌన్సిలర్లు విష్ణువర్ధన్ రెడ్డి, మెరుపుల సాయి కుమార్ గౌడ్, గ్రామ పండితులు విజయ లక్ష్మణ శర్మ, సందుగుల లక్ష్మణాచార్యులు (వేద పండితులు),



శివాలయం అధ్యక్షులు కారంపురి రవి, నాగరాజు గౌడ్, లోకాని నర్సింలు, సుతారి కనుకయ్య, గ్రామ యువకులు రామస్వామి, శంకర్, సాయి కృష్ణ, రాజశేఖర్, సాయితేజ, దివిటీ రాజు, సురేష్, నరేష్, భాను, సందేశ్, రవితేజ, బాబు, రవి, బొల్లి సాయి, విజయ్, అరవింద్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజలంతా ఏకమై పురాతన కట్టడాన్ని పరిరక్షించేందుకు ముందుకు రావడం ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలవనుంది.

# బీరం భరత్ అద్భుత సేవలు

## నాలుగో వార్డు ప్రజల ఘన అభినందనలు!

- గత నాలుగు సంవత్సరాలుగా ఉన్న సమస్యని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన భరత్.
- నర్సంపేటను అభివృద్ధి చేయడమే లక్ష్యం చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్.



నర్సంపేట ఫిబ్రవరి 25 (వు దయం ప్రతినిధి):

నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చేయడమే లక్ష్యమని నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మిషన్ భగీరథ పైపు లైన్ గత నాలుగు సంవత్సరాలుగా లీకేజీ అవుతున్న ఇప్పటివరకు పట్టించుకున్న వారు లేరన్నారు. కొత్తగా ఎన్నికైన నాలుగవ వార్డు స్థానిక కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి సమస్యను గుర్తించి చైర్మన్, వైస్ చైర్మన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. సమస్యపై చైర్మన్, వైస్ చైర్మన్, అధికారులు స్పందించి వార్డులో ఉదయం పర్యటించినారు. అనంతరం చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఉదయం 4వ వార్డులో పర్యటించి వార్డు సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. వార్డులో లీకైన మిషన్ భగీరథ పైప్ లైన్ రిపేర్ చేయించి వార్డు ప్రజలకు నీరు అందించడానికి చర్యలు చేపట్టడం జరిగిందని అదేవిధంగా వరమ్మతోటలోని నల్లాల బావిని శుభ్రం చేయించి వార్డు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో వార్డులో ఇంటివలే బోర్లు వేయించడం జరిగిందని అదే విధంగా సీసీ రోడ్లు, సైడ్ కాలువలు, తోపాటు వార్డుకు అవసరమైన పనులను ముందుండి చేయించి వార్డు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, ఎ ఈ కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మాదాసి రవి,

ముత్తినేని వెంకన్న, పొన్నాల మనీషాప్రకాష్, బాణాల ప్రసన్నశ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం రవీందర్ రెడ్డి, ముత్యాల సాంబయ్య, బీరం భాస్కర్ రెడ్డి, జన్ను మురళీ, ఎదరబోయిన రాజేందర్, ప్రశాంత్, సదానందం, కృష్ణమూర్తి, సద్దాం, సుధాకర్, రాజకుమార్, రాములు, వాటర్ మ్యాన్ శ్రీనివాస్, జవాన్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో ఆధ్యాత్మిక శోభ

## ఈనెల 27 నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు!



వేంసూరు ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి)

వేంసూరు మండల పరిధిలోని కందుకూరు గ్రామం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవములు ఈనెల 27 నుండి మార్చి 4 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు చైర్మన్ బండి వెంకటకృష్ణారెడ్డి, దేవాదాయ శాఖ కార్యనిర్వాహన అధికారి ప్రతాపురం నారాయణాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ది 27న ధజారోహణము, శ్రీ స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం, మార్చి 1న రాత్రి 9 గంటల 15 నిమిషాలకు శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం, మార్చ్ 2న శ్రీ స్వామివారి దివ్య రథోత్సవము, మార్చి 3న దొంగల దీపోత్సవం, ది. 4 న శ్రీ స్వామివారి పవళింపు సేవ ఉత్సవము , తీర్థ ప్రసాద వినియోగము,

రుత్వికులకు సన్మానం కార్యక్రమం, ది.2న మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, అదేవిధంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని చైర్మన్ బండి వెంకటకృష్ణారెడ్డి , దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి ప్రతాపురం నారాయణాచార్యులు కోరారు.

## జిల్లా కలెక్టర్‌తో మంచిర్యాల మేయర్, డిప్యూటీ మేయర్ మర్యాదపూర్వక భేటీ!



జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్

మంచిర్యాల /ఫిబ్రవరి 25, 2026 (వుదయం ప్రతినిధి)

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లుగా ఎన్నికైన ధరణి మధుకర్,

సల్ల రమ్య బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు.

## వుదయం' క్యాలెండర్ ఆవిష్కరణ

వుదయం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ



భూపాలపల్లి ఫిబ్రవరి 25 వుదయం ప్రతినిధి.

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి ఆధ్వర్యంలో వుదయం పేపర్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఎంఎస్పీ జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళిమాట్లాడుతూమాట్లాడుతూ మీడియా అనేది ప్రజలకు మరియు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యతాయుతమైన వేదికగా మీడియా సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. నిజాయితీగా, నిబద్ధతతో పనిచేస్తున్న వుదయం పత్రిక మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలు పెద్దఎత్తున ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్కల భద్రయ్య టేకుమట్ల మండల నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో హెల్మెట్ల పంపిణీ

## ప్రాణ రక్షణే లక్ష్యంగా ముందడుగు!



తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిశోర్

పెదవంగర, ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి)

సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిశోర్ అన్నారు. పెద్ద వంగర ఎస్సై చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అరైవ్ అలైవ్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తొర్రూరు సీఐ గణేష్ తో కలిసి మాట్లాడారు. చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్ర గాయాలపాలై గోల్డెన్ అవర్స్ లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేదంటే ఎంవీ నిబంధనల ప్రకారం అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు. ఇంట్లో నుండి వెళ్లిన ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరుకోవడమే అరైవ్ అలైవ్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, పోలీసులు, సుధాకర్, హరీష్, మహేందర్, అనిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి, ఫిబ్రవరి 25 (వుదయం):

రాజంపేట మండలంలోని కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. భోజన నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేసి, 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి భోజనం పై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమై తరగతి గదిలో 10 వ తరగతి విద్యార్థులతో కలిసి లెక్కల ప్రక్రియ (గణిత సమస్యలు) చేయించి వారి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, గణితం పై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. సమస్యలను సులభంగా పరిష్కరించే పద్ధతులను వివరించి, నిరంతర అభ్యాసం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ప్రోత్సహించారు.విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగాలని, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు బోధనలో నూతన పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు.అలాగే సి.ఎస్.ఆర్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులు పఠనం పై ఆసక్తి పెంపొందించుకోవాలని, గ్రంథాలయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన అటల్ టింకేరింగ్ లాబ్స్ లో కోడింగ్ , రోబోటిక్స్ విభాగాల్లో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి వారిని అభినందించారు.

సాంకేతిక విద్యలో ముందంజలో ఉండాలని ప్రోత్సహించారు. పాఠశాల వసతులు, బోధన విధానం, తరగతి గదుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించి, విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఎస్.రాజు , మండల విద్యాధికారి పూర్ణచంద్రరావు , మండల ఎండీఓ బాలకృష్ణ , పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర, ఉపాధ్యాయ బృందం, ఇతర అధికారులు పాల్గొన్నారు.





జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమైన

# ఇంటర్ పరీక్షలు

తొలిరోజు 95.70 శాతం హాజరు పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా 25 ఫిబ్రవరి 2026 (వుదయం ప్రతినిధి)

జిల్లా వ్యాప్తంగా బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షల తొలిరోజు జిల్లాలో 95.70 శాతం హాజరు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.నిర్మల్ పట్టణంలోని శాంతినగర్‌లో గల ప్రభుత్వ జూనియర్ బాలబాలికల కళాశాలలోని పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పరీక్ష గదులను సందర్శించి, విద్యార్థులకు కల్పించిన వసతులను పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వెబ్ కాస్టింగ్ ద్వారా నిరంతరం నిఘా ఉంచాలని సూచిస్తూ, పరీక్ష కేంద్రాల్లోని సీసీ కెమెరాల పనితీరును స్వయంగా పరిశీలించారు.

జిల్లాలో మొదటిరోజు పరీక్షకు మొత్తం 7,076 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, వారిలో 6,772 మంది (95.70%) హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల 304 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు ధృవీకరించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (DIEO) పరశురాం, తహసీల్దార్ రాజు, అధికారులు,

తదితరులు ఉన్నారు.

# చక్కని ఆరోగ్యం

## ఖాళీ కడుపుతో కొబ్బరి నీళ్లు తాగితే..



నిద్రలో మన శరీరం కోల్పోయిన నీటిని తిరిగి నింపడానికి కొబ్బరి నీళ్లు అద్భుతంగా పనిచేస్తాయి. ఇందులో ఉండే ఎలక్ట్రోలైట్లు శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. జీర్ణక్రియ మెరుగుదల: ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ శుభ్రపడుతుంది. ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. బీపీ నియంత్రణ: కొబ్బరి నీళ్లలో ఉండే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. చర్మ సౌందర్యం: శరీరం నుండి విషపూరిత వ్యర్థాలను తొలగించడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. అలసట తగ్గి శరీరం పునరుజ్జీవింపబడుతుంది.నిపుణుల ప్రకారం.. రోజుకు ఒక గ్లాసు కొబ్బరి నీళ్లు సరిపోతాయి. ఉదయం ఖాళీ కడుపుతో తాగడం అత్యంత ఉత్తమం. అయితే ఏదీ కూడా అతిగా తీసుకోకూడదు. కొబ్బరి నీళ్లు ఎక్కువగా తాగితే శరీరంలో పొటాషియం స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ.. తీవ్రమైన మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా మధుమేహంఉన్నవారు వీటిని తమ డైట్‌లో చేర్చుకునే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి. కేవలం కొబ్బరి నీళ్లు తాగడమే కాకుండా.. సమయానికి నిద్రపోవడం, వ్యాయామం చేయడం, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండటం వల్ల ఈ సహజ పానీయం యొక్క పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు.

వేసవి వచ్చిందంటే భానుడి భగభగలకు శరీరం త్వరగా అలసిపోతుంది. నీరసం, డీహైడ్రేషన్ మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఇలాంటి సమయంలో ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన వరం కొబ్బరి నీళ్లు. అయితే చాలా మంది వీటిని కేవలం దాహం తీర్చుకోవడానికో లేదా సరదాకో తాగుతుంటారు. వేసవి వేడి మొదలైంది. ఎండలు మండుతుంటే అందరికీ ముందుగా గుర్తొచ్చేది కొబ్బరి నీళ్లు. అధిక చెమట, నీరసం నుంచి ఉపశమనం పొందడానికి ఇది ప్రకృతి ప్రసాదించిన వరం. అయితే కొబ్బరి నీళ్లను ఎప్పుడు పడితే అప్పుడు కాకుండా ఉదయం ఖాళీ కడుపుతో తాగితే కలిగే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. డైటీషియన్ డాక్టర్ అనామిక కౌర్ వివరణ ప్రకారం.. కొబ్బరి నీళ్లు మన శరీరానికి ఒక నేచురల్ ఎనర్జీ డ్రింక్‌లా పనిచేస్తాయి.శరీరానికి రీ–హైడ్రేషన్: రాత్రిపూట

## రాత్రిపూట అన్నం తింటే ఏమవుతుంది..?

నేటి బిజీ లైఫ్ స్టైల్‌లో చాలా మందికి రాత్రి పూట వండుకోవడానికి తేలికగా ఉంటుందని అన్నం తినడం అలవాటు. కానీ ఈ అలవాటే మిమ్మల్ని దీర్ఘకాలిక అనారోగ్యాల పాలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేగంగా బరువు పెరగడం: బియ్యంలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి.




రాత్రిపూట మనం శారీరక శ్రమ చేయం కాబట్టి ఆ కేలరీలు కరగవు. ఫలితంగా అవి కొవ్వుగా మారి శరీరంలో పేరుకుపోతాయి. నిద్రపోతున్నప్పుడు మెటబాలిజం నెమ్మదించడం వల్ల బరువు పెరగడం ఖాయం. చక్కెర స్థాయిలలో హెచ్చుతగ్గులు: తెల్ల బియ్యానికి గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ. అంటే ఇది రక్తంలో షుగర్ లెవల్స్‌ను ఒక్కసారిగా పెంచుతుంది. ఇది డయాబెటిస్ బాధితులకు మాత్రమే కాదు ఆరోగ్యంగా ఉన్నవారికి కూడా ప్–2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. జీర్ణ సమస్యలు: చాలా మంది రాత్రి అన్నం తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, అసిడిటీ లేదా గ్యాస్ వంటి సమస్యలతో బాధపడుతుంటారు. బియ్యం జీర్ణక్రియను నెమ్మదింపజేయడమే ఇందుకు కారణం. ఇవి తింటే మంచిది: మల్టీగ్రెయిన్ రోటీ తింటే ఫైబర్ అధికంగా ఉండటం వల్ల త్వరగా జీర్ణమవుతుంది. బియ్యంతో పోలిస్తే క్వినోవా – మిల్లెట్స్‌లో కార్బోహైడ్రేట్లు తక్కువ, ప్రోటీన్లు ఎక్కువ. చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. దాలియా ఫైబర్ నిధి. జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా కడుపు నిండుగా ఉన్న అనుభూతిని ఇస్తుంది. పప్పులు, కూరగాయలతో చేసే కిచిడి తేలికైన, పోషకాలున్న ఆహారం.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు..

ఫిబ్రవరి నెలలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రానున్న రోజుల్లో ఎండలు మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. వేసవి కాలం అంటేనే వడదెబ్బ, నీరసం, డీహైడ్రేషన్ వంటి సమస్యల సమాహారం. మన అజాగ్రత్త వల్ల ప్రాణాపాయ స్థితి కూడా తలెత్తే ప్రమాదం ఉంది. అందుకే ఎండల బారి నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి ఆహారపు అలవాట్లలో, జీవనశైలిలో కొన్ని కీలక మార్పులు చేసుకోవడం అవసరం. వేసవి తాపాన్ని తట్టుకుని ఆరోగ్యంగా ఉండటానికి నిపుణులు సూచనలేంటో చూద్దాం.. సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. బయటకు వెళ్లాలంటేనే జనం భయపడే పరిస్థితి నెలకొంది. శరీరంలో నీటి శాతం తగ్గిపోతే, అది వడదెబ్బకు దారితీస్తుంది. చాలా మంది దాహం వేస్తేనే నీళ్లు తాగుతారు, కానీ అది పెద్ద తప్పు. దాహంతో సంబంధం లేకుండా గంటకు ఒకసారి నీటిని తీసుకోవడం వల్ల మాత్రమే శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చు. ఎండాకాలంలో కేవలం నీళ్లు తాగడమే కాకుండా, మనం తీసుకునే ఆహారం కూడా మనల్ని రక్షిస్తుంది. తీసుకోవాల్సిన ఆహారాలు.. వేసవిలో శరీరానికి కావాల్సిన ప్రధాన అంశం తేమ. పుచ్చకాయలు ఈ సీజన్‌లో అమృతంలా పనిచేస్తాయి. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరం తాజాగా ఉంటుంది. అలాగే కొబ్బరి బొండం నీళ్లు, తాజా పండ్ల రసాలు ఎలక్ట్రోలైట్లను అందిస్తాయి. మన సంప్రదాయ పానీయమైన 'మజ్జిగ'ను ప్రతిరోజూ డైట్‌లో చేర్చుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడు వెంట ఒక నీళ్ల బాటిల్ ఉంచుకోవడం మర్చిపోవద్దు. మొలకెత్తిన గింజలు, తాజా ఆకుకూరలు తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి అందడమే కాకుండా జీర్ణక్రియ కూడా సాఫీగా సాగుతుంది. తినకూడనివి.. ఎండకాలంలో కొన్ని రకాల ఆహారాలు శరీరంలో వేడిని పెంచుతాయి. ముఖ్యంగా రాత్రి పూట జంక్ ఫుడ్, నూనెలో వేయించిన పదార్థాలకు దూరంగా ఉండాలి. మాంసాహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది, ఇది శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. కాబట్టి మాంసాహారాన్ని వీలైనంత వరకు తగ్గించాలి. కాఫీ, టీలు ఎక్కువగా తాగడం వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గి డీహైడ్రేషన్ కు గురయ్యే అవకాశం ఉంది. ఫాస్ట్ ఫుడ్స్, మళ్లీ మళ్లీ వేడి చేసిన నూనెతో చేసిన పదార్థాల వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.



## కాళ్ల నొప్పులు తగ్గాలంటే...



ముప్పైలు దాటిన మహిళలు ఎదుర్కొనే సమస్యల్లో కాల్షియం లోపం ఒకటి. ఇది కాళ్లు, మోకాళ్ల నొప్పులు, ఎముకల అరుగుదల వంటి అనేక సమస్యలకు దారితీస్తుంది. మెనోపాజ్ తర్వాత ఆస్టియో పోరోసిస్ ముప్పు అధికమవుతుంది. మరి వీటి ప్రభావాన్ని తగ్గించుకోవడానికి కాల్షియం ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా పాలు, పాల ఉత్పత్తులను ఆహారంలో భాగం చేసుకోవాలి. శాకాహారులు చీజ్, పనీర్, బాదం వంటివి తీసుకోవడం వల్ల కావలసినంతగా ఈ విటమిన్‌ని భర్తీ చేసుకోవచ్చు. ఒకవేళ పాల పదార్థాలు పడకపోతే... ఓ కప్పు ఉడికించిన పాలకూరని ఎంచుకుంటే సరి. మీ రోజువారీ అవసరంలో కనీసం 25శాతం భర్తీ చేస్తుంది ఇది. రోజూ గుడ్డు తింటే... కాల్షియం, విటమిన్–డి కొంత మేర లభిస్తుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. మిగిలిన దానికోసం ఎండ తగిలేలా ఓ గంటపాటు తోటలో గడపండి. అయితే, కాల్షియం అధికంగా ఉండే ఆహారం తీసుకున్నాక ఓ గ్లాసు బత్తాయి రసం తాగండి. ఇందులోని విటమిన్ సి ఆ పోషకాన్ని శోషించగలిగే శక్తిని శరీరానికి ఇస్తుంది.

## అదే మూలం.. నిర్లక్ష్యం వద్దు..!

చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ప్రాధాన్యం గురించి మనకు తెలిసిందే. అయినా సరే– కొంతమంది ఈ విషయంలో అశ్రద్ధ చేస్తుంటారు. బయటి నుంచి వచ్చాక, ఆహారం



తీసుకునే ముందు.. ఏదో అలా పైపైన చేతులు కడుక్కుంటారు. ఫలి తంగా చేతులకు అంటుకున్న క్రిములు, బ్యాక్టీరియా తీసుకునే ఆహా రం ద్వారా శరీరంలోకి చేర తాయి. సమస్త ఆరోగ్య సమస్యలకు ఇక్కడే బీజం పడుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో చేతుల శుభ్రత విషయంలో ఏమాత్రం అజాగ్రత్త పనికి రాదని సూచిస్తున్నారు. గతేడాది విడుదలైన ఓ అధ్యయనం ప్రకారం.. సరిగ్గా చేతులు కడుక్కోకపోవడం వల్ల ఏటా సుమారు 14 లక్షల మంది వివిధ అనారోగ్యాలతో ప్రాణాలు కోల్పోతున్నారట. చేతులు శుభ్రం చేసుకోకపోతే చేతిపై ఉన్న వ్యాధికారక క్రిములన్నీ మనం తీసుకునే ఆహారం ద్వారా శరీరంలోకి వెళతాయి. ఇక అపరిశుభ్ర చేతులతో ఇతరులను తాకితే వారి చేతులకు కూడా ఆ క్రిములన్నీ అంటుకుంటాయి. ఇక మొబైల్, టీవీ రిమోట్, డైనింగ్ టేబుల్, తలుపులు, కిటికీలపై కూడా వ్యాధికారక క్రిములుంటాయి. ఒక టాయిలెట్ కమోడ్ పైనే లక్షల సంఖ్యలో క్రిములు దాగి ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. కాబట్టి తరచూ చేతులు శుభ్రం చేసుకుంటే మీతో పాటు మీ కుటుంబ సభ్యులు కూడా ఆరోగ్యంగా ఉంటారు. చేతులు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల డయేరియా, హెపటైటిస్, జలుబు.. వంటి వివిధ రకాల అనారోగ్యాలు తలెత్తే అవకాశాలు ఎక్కువ. చేతులు అపరిశుభ్రంగా ఉండడం వల్ల కంటి సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి సబ్బు, హ్యాండ్‌వాష్, శానిటైజర్‌తో కనీసం 20 సెకన్ల పాటు చేతులు శుభ్రం చేసుకుంటే ఇలాంటి వ్యాధులకు దూరంగా ఉండచ్చని సూచిస్తున్నారు.

## బరువు తగ్గాలనుకునే వారికి వరప్రసాదం

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఉదయాన్నే ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం అందరికీ ఒక సవాలుగా మారింది. చాలామంది సమయం లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ఇన్‌స్టంట్ ఫుడ్స్ తినడానికి మొగ్గు చూపిస్తున్నారు. కానీ, మన పూర్వీకులు అందించిన చిరు ధాన్యాల్లో రాగులు అత్యంత శక్తివంతమైనవి. కాల్షియం, ఐరన్, ఫైబర్ వంటి పోషకాల గని అయిన రాగులతో వంటలంటే కేవలం రాగి ముద్ద లేదా అంబలి మాత్రమే కాదు.. నోరూరించే వెరైటీలు కూడా చేసుకోవచ్చు. ఆరోగ్యం కోసం చిరుధాన్యాలు తినాలని అందరూ చెబుతుంటారు. కానీ, రాగి అంబలి లేదా సంగటి తినడం అందరికీ నచ్చకపోవచ్చు. ముఖ్యంగా ఇంట్లో ఉండే చిన్న పిల్లలు వీటిని చూస్తేనే దూరంగా పారిపోతుంటారు. మరి రాగుల్లో ఉండే అద్భుతమైన పోషకాలు శరీరానికి అందాలంటే ఏం చేయాలి? అదే రాగి పిండితో హోటల్ స్టైల్‌లో కలర్‌ఫుల్‌గా, టేస్టీగా ఉండే ఒక అల్పాహారాన్ని సిద్ధం చేయవచ్చు. ఇది తింటే రాగులతో చేశారంటే ఎవరూ నమ్మరు. కావలసిన పదార్థాలు: ఈ హెల్తీ బ్రేక్ ఫాస్ట్ కోసం ఒక కప్పు రాగి పిండి, అర కప్పు రవ్వ, ముప్పావు కప్పు పెరుగు సిద్ధం చేసుకోవాలి. రుచి కోసం ఒక సన్నగా తరిగిన ఉల్లిపాయ, సగం గ్రీన్ క్యాప్సికం, చిన్న అల్లం తురుము, రెండు పచ్చిమిర్చి తీసుకోవాలి. తాలింపు కోసం జీలకర్ర, ఆవాలు అర స్పూన్ చొప్పున, చిటికెడు బేకింగ్ సోడా, కొద్దిగా కరివేపాకు, కొత్తిర, రుచికి సరిపడా ఉప్పు, కాల్చడానికి తగినంత నూనె ఉండాలి. తయారు చేసుకునే విధానం: ముందుగా ఒక గిన్నె తీసుకుని అందులో రవ్వ, పెరుగు వేసి బాగా కలపాలి. ఆ తర్వాత రాగి పిండిని చేర్చి ఉండలు లేకుండా కలుపుకోవాలి. ఇప్పుడు ఇందులో సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, క్యాప్సికం, అల్లం తురుము, పచ్చిమిర్చి, జీలకర్ర, ఆవాలు వేసి బాగా మిక్స్ చేయాలి. అవసరమైతే కొన్ని నీళ్లు పోసి దోశ పిండి కంటే



కొంచెం మందంగా కలుపుకుని 5 నిమిషాల పాటు పక్కన పెట్టాలి. దీనివల్ల రవ్వ మెత్తబడి ఊతప్పం సాఫ్ట్‌గా వస్తుంది. స్టవ్ ద నాన్‌స్టిక్ తవా పెట్టి వేడి చేయాలి. ఈలోపు పక్కన పెట్టిన పిండిలో ఉప్పు, బేకింగ్ సోడా, కరివేపాకు వేసి మరోసారి కలపాలి. పెనం వేడెక్కాక కొద్దిగా నూనె రాసి, ఒక గరిటె పిండిని తీసుకుని మందపాటి ఊతప్పంలా వేయాలి. దీనిపై కొద్దిగా నూనె వేసి, మూత పెట్టి తక్కువ మంట మీద ఉడికించాలి.

## క్యాబేజీ శరీరానికి మంచిదే.. కానీ..

క్యాబేజీని పోషకాల పవర్‌హౌస్‌గా పరిగణిస్తారు. విటమిన్ సి, కె, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అయితే కొందరు మాత్రం దీనికి దూరంగా ఉండాలి.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. క్యాబేజీని పోషకాల పవర్‌హౌస్ అని



అంటుంటారు. ఇందులో విటమిన్ సి, విటమిన్ కె, ఫైబర్, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, బరువు తగ్గడంలో సహాయపడతాయి. క్యాబేజీ గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అయితే, క్యాబేజీ అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలను అందించదు. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తినడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణ సమస్యలు ఉన్నవారు క్యాబేజీని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇందులో ఉండే రాఫినోస్ అనే కార్బోహైడ్రేట్ జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది, దీనివల్ల ఉబ్బరం, గ్యాస్ ఏర్పడవచ్చు. కిడ్నీ స్టోన్స్ ఉన్నవారు, థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారు(ముఖ్యంగా గాయిటర్), రక్తాన్ని పలుచబరిచే మందులు వాడేవారు క్యాబేజీని తినే ముందు వైద్యుల సలహా తీసుకోవాలి. క్యాబేజీలోని ఆక్సాలిక్ ఆమ్లం కిడ్నీ రాళ్లను ప్రభావితం చేయగలదు. గాయిట్రోజన్‌లు థైరాయిడ్ పనితీరును దెబ్బతీస్తాయి. గుండె సమస్యల కోసం రక్తాన్ని పలుచబరిచే మందులు తీసుకునే వ్యక్తులు కూడా క్యాబేజీ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. క్యాబేజీలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. విటమిన్ కె రక్తం గడ్డకట్టడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది మరియు రక్తాన్ని పలుచబరిచే మందుల ప్రభావాన్ని తగ్గించగలదు. ఇది రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి, ఇటువంటి మందులు వాడే వ్యక్తులు కేవలం వైద్యుల సలహాతో మాత్రమే క్యాబేజీని తమ ఆహారంలో చేర్చుకోవాలి. అలర్జీలు, ఉబ్బసం (ఆస్తమా) ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా క్యాబేజీని మితంగా తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. కొంతమందికి క్యాబేజీ తిన్న తర్వాత హిస్టామిన్ ప్రతిచర్య వల్ల చర్మంపై దద్దుర్లు, దురద లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగవచ్చు. ఈ ప్రతిచర్యలు అరుదుగా ఉన్నప్పటికీ, జాగ్రత్త వహించడం అవసరం. చివరగా, క్యాబేజీ ఆరోగ్యకరమైన కూరగాయ అయినప్పటికీ, పైన పేర్కొన్న ఆరోగ్య సమస్యలు ఉన్న కొన్ని వర్గాల ప్రజలకు ఇది హానికరం కావచ్చు. వైద్యుడి సలహా లేకుండా ఈ సమస్యలు ఉన్నవారు క్యాబేజీని తినకపోవడం మంచిది.

## మట్టికుండ నీళ్లు ఆరోగ్యానికి వరం?

ఎండాకాలం సీజన్ వచ్చేసింది. ఫిబ్రవరి చివరి వారంలోనే ఎండలు దంచి కొడుతున్నాయి. ఇప్పటికే చాలా మంది కూలర్లు, ఏసీల దుమ్ము దులపటం మొదలుపెట్టారు. దాంతో పాటు చల్లటి నీళ్ల కోసం కూల్‌డ్రింక్స్‌తో పాటుగా ఫ్రిజ్ వాటర్‌ను ఆశ్రయిస్తున్నారు. కానీ, ఎండాకాలంలో మట్టికుండల్లో నిల్వ ఉంచిన నీరు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

మట్టి కుండలో నిల్వ చేసిన నీటిని తాగడం వల్ల మంచి లాభాలు పొందుతారని అంటున్నారు. ఎండాకాలంలో ఉదయాన్నే మట్టికుండలో నీటిని తాగడం వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు దూరం అవుతాయి. రోజు మూడు నుంచి నాలుగు లీటర్ల మట్టి కుండలో నీటిని తాగడం వల్ల విశేషమైన లాభాలు పొందుతారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సమ్మర్‌లో మట్టికుండలో నీటిని తాగితే గ్యాస్టిక్ సమస్యలతో పాటు పొట్టకు సంబంధించిన అన్ని సమస్యలు దూరమవుతాయి. మటి కుండలో ఉంచిన నీళ్లలో సహజ మినరల్స్, ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి తాగడం వల్ల శరీరానికి మినరల్స్, ఎలక్ట్రోలైట్స్ అందుతాయి. బాడీ ఎనర్జిటిక్‌గా ఉంటుంది. కుండలో నీరు తాగితే శరీరానికి రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు, ఆస్తమాతో బాధపడే



వాళ్లు కుండ నీళ్లు తాగడం వల్ల.. ఆ సమస్యల నుంచి బయటపడొచ్చు. మట్టి కుండలో నిల్వ చేసిన నీటిని వేసవికాలంలో రోజు రెండు నుంచి మూడు లీటర్లు తాగితే శ్వాసకోశ సంబంధిత సమస్యలు కూడా తగ్గిపోతాయి. ఎండాకాలంలో ఎక్కువగా డిహైడ్రేషన్ సమస్యల బారిన పడుతూ ఉంటారు. అయితే ఈ సమస్యలను తగ్గించేందుకు కూడా మట్టికుండలో నీళ్లు క్రియాశీలక పాత్ర పోషిస్తాయి. మట్టి కుండలో నీరు సహజంగా రుచిగా ఉంటాయి. మట్టి కుండలో నిల్వ చేసిన నీళ్లు తాగటం వల్ల గ్యాస్, అసిడిటీ, శ్వాసకోశ సమస్యలు రావు. జీర్ణక్రియ కూడా మెరుగవుతుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ నీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ నుంచి తప్పించుకోవచ్చు అంటున్నారు. మట్టి కుండలో నీరు సహజంగా రుచిగా ఉంటాయి. మట్టి కుండలో నిల్వ చేసిన నీళ్లు తాగటం వల్ల గ్యాస్, అసిడిటీ, శ్వాసకోశ సమస్యలు రావు. జీర్ణక్రియ కూడా మెరుగవుతుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ నీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ నుంచి తప్పించుకోవచ్చు అంటున్నారు.

## చెమట పట్టకుండా ఫిట్‌గా..!



రోజంతా ఇంటిపని... ఆఫీసు పనితోనే సరిపోతుంది. ఇక వ్యాయామం చేసే తీరికెక్కడిది. రేపు చేద్దాంలే అను కుంటూ వ్యాయామాన్ని వాయిదా వేస్తున్నారా? ఇలా చేయడం మంచిది కాదంటున్నాయి అధ్యయనాలు. శారీ రక శ్రమ లేకపోతే కండరాల పటుత్వం తగ్గడంతోపాటు కొవ్వు పెరుగుతుందని చెబుతున్నారు నిపుణులు. అందుకే 'జోన్ జీరో ఎక్సర్‌సైజ్'ని పాటించమంటున్నారు. ఈ వ్యాయామంలో పెద్దపెద్ద బరువులు ఎత్తనక్కర్లేదు. ట్రెడ్‌మిల్‌పై పరుగులూ పెట్టనక్కర్లేదు. ఎక్కడంటే అక్కడ ఎప్పుడంటే అప్పుడు చెమట పట్టకుండా ఎక్సర్‌సైజ్ చేసి ఫిట్‌గా ఉండొచ్చన్నది దీని ఉద్దేశం. దీన్నెలా చేయాలంటే... ఆఫీసులో ఉంటే గంటకోసారి లేచి నెమ్మదిగా నడవడం, ఇంటి పనుల్లో కాస్త వేగంగా కదలడం, కుర్చీలో కూర్చునే మధ్య మధ్యలో స్ట్రెచ్ చేయడం, సహోద్యోగులను కలవటానికి వెళ్లడం, మెట్లు ఎక్కడం... వంటివన్నీ ఈ జోన్ జీరో ఎక్సర్‌సైజ్ కోవకే వస్తాయట. రోజంతా కదలకుండా కూర్చుంటే జీవక్రియ నెమ్మదిస్తుంది. దాంతో బరువు పెరుగుతారు. బదులుగా శరీరానికి ఈ తేలికపాటి కదలికల్ని అందించడం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యాలు మెరుగుపడతాయి అంటున్నారు నిపుణులు. కీళ్ల నొప్పులున్నవాళ్లకి ఉపశమనం కలుగుతుంది. అంతే కాదు, టైమ్ లేదు అనే వాళ్లకీ, కొత్తగా ఫిట్‌నెస్ మొదలుపెట్టాలనుకున్న వాళ్లకీ ఇది బాగా ఉపయోగపడుతుందట. అయితే రోజూ ఇది చేసినా వారంలో రెండు రోజులైనా పూర్తి స్థాయిలో కసరత్తులు చేయాలి. దాంతోపాటు పోషకాహారం తీసుకోవాలి అంటున్నారు.



## అన్‌లిస్టెడ్ కంపెనీల జాబితాలో రిలయన్స్ రిల్ అగ్రస్థానం

దేశీయ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కాకుండా ఉన్న కంపెనీల్లో రిలయన్స్ రిల్ సంస్థ భారీ ఆదాయంతో అగ్రస్థానం సొంతం చేసుకుంది. మంగళవారం జేఎమ్ ఫైనాన్షియల్, హురున్ ఇండియా విడుదల చేసిన అన్‌లిస్టెడ్ జెమ్స్-2026 జాబితాలో రిలయన్స్ రిల్ రూ. 2.7 లక్షల కోట్ల భారీ ఆదాయంతో దేశంలోనే అతిపెద్ద అన్‌లిస్టెడ్ కంపెనీగా అగ్రస్థానంలో నిలిచింది. దీని తర్వాత రూ. 83,105 కోట్ల ఆదాయంతో ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ రెండో స్థానం దక్కించుకుంది.




## పెరగనున్న ఏసీ ధరలు!



ఈ ఏడాది వేసవి కాలం రాకముందే ఎండలు మండిపోతున్నాయి. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం గతంతో పోలిస్తే.. భారీగా ఎండల తీవ్రత ఉండనుంది. ఈ క్రమంలో ఎండ వేడి నుంచి రక్షించుకునేందుకు సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఏసీ లు కొనుక్కోవాలనే ప్రణాళికల్లో ఉన్నారు. అలాంటి వారికి తాజా పరిణామాలు షాక్ ఇస్తున్నాయి. ఏసీల తయారీలో ఉపయోగించే ముడి సరుకుల ధరలు భారీగా పెరగడం, రూపాయి విలువ పడిపోవడంతో ఏసీల ధరలను 5 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఎండీ ముకుందన్ మేనన్ చెప్పుకొచ్చారు. ముఖ్యంగా ఏసీల తయారీలో అత్యంత కీలకమైన రాగి ధర అంతర్జాతీయ మార్కెట్లో టన్నుకు 13 వేల డాలర్లకు చేరడం ఉత్పత్తి వ్యయంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దీనికి తోడు కొత్త ఎనర్జీ సేవింగ్ నిబంధనల వల్ల ఏసీల తయారీలో అదనపు మెటీరియల్ వాడాల్సి వస్తోందని, దీంతో ఒక యూనిట్ ధర గణనీయంగా పెరుగుతుందని వోల్టాస్ ఎండీ ముకుందన్ మేనన్ స్పష్టం చేశారు. ధరలు పెరిగినప్పటికీ, ఈ ఏడాది ఏసీల అమ్మకాలు మాత్రం 15 నుంచి 20 శాతం మేర పెరుగుతాయని కంపెనీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా మొదటిసారి ఏసీ కొనేవారి సంఖ్య పెరగడం, తీవ్రమైన ఎండల ప్రభావం వల్ల డిమాండ్ అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో 18 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉన్న వోల్టాస్, పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకునేలా తన ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా పెంచుకుంటోంది.

# వ్యవసాయ ఎగుమతులకు సుంకం ప్రయోజనాలు తగ్గవ్



దిల్లీ: ఎగుమతిదార్లకు మద్దతునిచ్చే పథకం కింద పన్ను ప్రయోజనాలను తగ్గించినప్పటికీ.. అవి వ్యవసాయ, ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తులకు వర్తించవని కేంద్రం మంగళవారం స్పష్టం చేసింది. ద రెమిషన్ ఆఫ్ డ్యూటీస్ అండ్ టాక్సెస్ ఆన్ ఎక్స్‌పోర్టెడ్ ప్రోడక్ట్స్(ఆర్‌ఓడీటీఈపీ) పథకం కింద వస్తువుల తయారీ, పంపిణీ ప్రక్రియలో ఎగుమతిదార్లు కట్టే సుంకాలను రిఫండ్ చేస్తున్నారు. ఈ పథకం కింద వర్తించే రేట్లను తక్షణం అమల్లోకి వచ్చేలా సగానికి తగ్గిస్తున్నట్లు సోమవారం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్(డీజీఎఫ్‌టీ) ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే తగ్గింపు రేట్లు ఐటీసీ హెచ్ చాప్టర్ 1-24 కింద వచ్చే ఎగుమతి ఉత్పత్తులకు వర్తించవని డీజీఎఫ్‌టీ స్పష్టం చేసింది. చాప్టర్ 1-24లో వ్యవసాయ, ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తులుంటాయి. ఆర్‌ఓడీటీఈపీ పథకానికి 2025-26లో రూ.18,232 కోట్లు కేటాయించగా, 2026-27లో రూ.21,709 కోట్లకు పెంచాలన్న ప్రతిపాదన ఉండేది. అయితే బడ్జెట్‌లో రూ.10,000 కోట్లు మాత్రమే కేటాయించారు.

# సెమాగ్లుటైడ్ కోసం నాట్కోతో ఎరిస్ లైఫ్‌సైన్సెస్ భాగస్వామ్యం

దీర్ఘకాలిక ఊబకాయం, టైప్-2 మధుమేహం నియంత్రణ కోసం వినియోగిస్తున్న సెమాగ్లుటైడ్ ఔషధాన్ని భారత మార్కెట్లో విక్రయించేందుకు ఎరిస్ లైఫ్‌సైన్సెస్, నాట్కో ఫార్మా కీలక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచి, చక్కెర స్థాయిలను నియంత్రించే జీఎల్‌పీ-1 రిసెప్టార్ అగోనిస్ట్ అయిన సెమాగ్లుటైడ్.. బరువు తగ్గించడంలోనూ వైద్యపరంగా మెరుగైన ఫలితాలను ఇస్తుండటంతో.. ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక చికిత్సగా ఆవిర్భవించింది. దీన్ని దేశీయంగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఈ రెండు దేశీయ సంస్థలూ చేతులు కలిపాయి. నాట్కో ఫార్మాకు ఉన్న ఔషధ తయారీ నైపుణ్యంతో దీన్ని ఉత్పత్తి చేస్తుంది. ఎరిస్ లైఫ్‌సైన్సెస్‌కు డయాబెటిస్ విభాగంలో ఉన్న బలమైన పంపిణీ వ్యవస్థతో మార్కెట్లోకి తీసుకెళ్తుంది. 'ఇటీవలి కాలంలో జీవక్రియ (మెటబాలిక్) సంరక్షణ విభాగంలో వచ్చిన అత్యంత ముఖ్యమైన చికిత్సా విధానంలో సెమాగ్లుటైడ్ ఒకటి. వినూత్న, అత్యంత ప్రభావవంత చికిత్సలతో మా డయాబెటిస్ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యానికి ఈ భాగస్వామ్యం తోడ్పడుతుంది' అని ఎరిస్ లైఫ్‌సైన్సెస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ బక్షి తెలిపారు. ఎరిస్‌కున్న వాణిజ్య మౌలిక సదుపాయాలు, దీర్ఘకాలిక చికిత్సల విభాగంలో ఉన్న విస్తృత అనుభవంతో ఈ ఔషధ వినియోగాన్ని వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, దేశీయంగా సులభంగా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.

# విద్యాసంస్థల ఐరో, ఈథర్ 2026 ఉత్సవం

మహీంద్రా యూనివర్సిటీ తన వార్షిక క్రీడా, టెక్నో-సాంస్కృతిక ఉత్సవాలైన ఐరో, ఈథర్ తాజా సంచికలను విజయవంతంగా నిర్వహించింది. దేశవ్యాప్తంగా 50కు పైగా కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్న ఈ వారాంత వేడుకలు క్రీడాకా



రులు, కళాకారులు, సృజనశీలులను ఒకే వేదికపైకి తీసుకువచ్చాయి. సమగ్ర విద్యా విధానం నాయకత్వాభివృద్ధిపై విశ్వవిద్యాలయం కట్టుబాటును ఈ వేడుకలు మరింత బలపరిచాయి. ఐరో 2026 సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రాంగణం ఉత్సాహభరిత క్రీడా వేదికగా మారింది. 20కు పైగా క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించబడ్డాయి. ఖో-ఖో, పవర్‌లిఫ్టింగ్, పూల్ మరియు స్నూకర్, ఈత (ఫ్రీ స్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్), టేబుల్ టెన్నిస్, టెన్నిస్, త్రోబాల్, వాలీబాల్, యోగా వంటి విభాగాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.ఈ క్రీడా ఉత్సవంలో బిట్స్ పిలాని, ఐ ఐ టి మద్రాస్, ఐ ఐ టి హైదరాబాద్, వోక్సెన్ యూనివర్సిటీ, నల్సార్ లా యూనివర్సిటీ, అనురాగ్ యూనివర్సిటీ, సింబయోసిస్ హైదరాబాద్, ఓ.పి. జిందాల్ యూనివర్సిటీ తదితర విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. మహీంద్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ యాజులు మేదురి మాట్లాడుతూ, "మహీంద్రా యూనివర్సిటీ ఆత్మ అకాడెమిక్ కఠినతను సృజనాత్మకత, నాయకత్వం, బాధ్యతతో సమన్వయం చేయడంలో ఉంది. ఐరో ఈథర్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలు. ఇవి యువతలో బాధ్యతాభావాన్ని పెంపొందించి, భారీ స్థాయి ఈవెంట్లను నిర్వహించే సామర్థ్యాన్ని, నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి. టోర్నమెంట్ల నిర్వహణ, సాంస్కృతిక అనుభవాల రూపకల్పన, దేశవ్యాప్తంగా సహ విద్యార్థులతో పరస్పర చర్యల ద్వారా వారు నాయకత్వం, నిర్ణయాత్మకత, జట్టు భావనను ఆచరణలో నేర్చుకుంటారు. ఈ అనుభవాలు వారికి వృత్తి, సామాజిక రంగాల్లో విశ్వాసంతో ముందుకు సాగేందుకు దోహదపడతాయని యాజులు మేదురి అన్నారు.క్రీడా ఉత్సాహానికి తోడుగా ఈథర్ 2026 సాంస్కృతిక వేదికగా ఆకట్టుకుంది. విద్యార్థులు మరియు విశ్వవిద్యాలయ నాయకత్వం సంయుక్తంగా రూపకల్పన చేసిన ఈ వేడుకలో సాహిత్య పోటీలు, వాదోపవాదాలు, క్విజ్‌లు, సినిమా మరాథాన్‌లు, ఇంటరాక్టివ్ అడ్వెంచర్ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# చంద్రశేఖరన్ పునర్నియామకంపై నిర్ణయాన్ని వాయిదా వేసిన బోర్డు

టాటా గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్ ఛైర్మన్‌గా ఎన్.చంద్రశేఖరన్‌ను మూడోసారి పునర్నియమించడంపై నిర్ణయాన్ని బోర్డు వాయిదా వేసినట్లుగా తెలుస్తోంది. మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో 'కొత్త వ్యాపారాల్లో నష్టాలపై భేదాభిప్రాయాలు తలెత్తడమే' ఇందుకు కారణమని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అలాగే చంద్రశేఖరన్ పునర్నియామకానికి టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయల్ టాటా కొన్ని షరతులు పెట్టినట్లు అవి వెల్లడించాయి. టాటా గ్రూపులో కొన్ని కంపెనీలకు నష్టాలు వస్తున్న అంశాన్ని కూడా సమావేశంలో నోయల్ లేవనెత్తారు. అయితే ఏ కొత్త వ్యాపారమైనా, పెట్టుబడులపై ప్రతిఫలాలు రావాలంటే కొంత కాలం వేచిచూడాల్సి ఉంటుందని చంద్రశేఖరన్ పునర్నియామకానికి మద్దతిస్తున్న బోర్డు సభ్యులు పేర్కొన్నట్లు సమాచారం. పునర్నియామక కమిటీకి సారథ్యం వహిస్తున్న అనితా జార్జ్ కూడా చంద్రశేఖరన్ పునర్నియామకానికి అనుకూలంగా మాట్లాడుతూ.. కొత్త ప్రాజెక్టుల్లో నష్టాలు ఊహించినవేనని తెలిపారు. ఒకటి రెండు కంపెనీలు నష్టాల్లో ఉన్నంత మాత్రాన, గ్రూపు మొత్తం పనితీరుకు దానిని సంకేతంగా చూడలేమని కొందరు బోర్డు సభ్యులు వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఇన్నేళ్లుగా సంస్థ పురోగతిలో ఛైర్మన్ అందించిన సహకారాన్ని తక్కువ చేసి చూడకూడదని వాళ్లు పేర్కొన్నట్లు సమాచారం. కాగా.. చంద్రశేఖరన్ పునర్నియామకం అంశంపై ఓటింగ్ నిర్వహించాలని బోర్డు సభ్యులు ప్రతిపాదించినా, 'దీని కంటే, ఆ నిర్ణయాన్ని వాయిదా వేయడమే ఉత్తమమని' చంద్రశేఖరన్ అన్నట్లు తెలుస్తోంది. నిర్ణయాలు తీసుకోవడంలో టాటా సన్స్, టాటా ట్రస్ట్స్ ఐక్యంగా



ఉంటేనే.. టాటా గ్రూపు సమర్థంగా పనిచేయగలదని ఆయన చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. టాటా సన్స్ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్ ప్రస్తుత పదవీకాలం ముగియడానికి ఇంకా ఏడాది సమయం (2027 ఫిబ్రవరి) ఉంది. 2017 నుంచి ఈ బాధ్యతల్లో ఆయన కొనసాగుతున్నారు. చంద్రశేఖరన్ హయాంలో టాటా గ్రూపునకు చెందిన 15 అతిపెద్ద నమోదిత కంపెనీల ఆదాయాలు, లాభాలు దాదాపు రెట్టింపయ్యాయి. చంద్రశేఖరన్ పునర్నియామకం కావాలంటే, టాటా ట్రస్ట్ ఛైర్మన్ నోయల్ టాటా పెట్టిన షరతులివే.. టాటా సన్స్‌ను స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదుచేయకూడదు. అదనపు అప్పుల జోలికి వెళ్లకూడదు. అధిక ముప్పు ఉండే వ్యాపారాల్లో భారీగా మూలధన వ్యయాలను వెచ్చించడాన్ని అదుపులో పెట్టుకోవాలి. ఎయిరిండియా, బిగ్‌బాస్కెట్ లాంటి సంస్థల కొనుగోళ్ల వల్ల వస్తున్న నష్టాలు నివారించాలి.






## జట్టును వీడిన రింకు!

టీమిఇండియా మిడిలార్డర్ బ్యాటర్ రింకు సింగ్ గురువారం జింబాబ్వేతో టీ20 ప్రపంచకప్ సూపర్-8 మ్యాచ్‌కు అనుమానంగా మారాడు. కుటుంబ అత్యవసర పరిస్థితి కారణంగా అతడు జట్టును వీడినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. చిదంబరం స్టేడియంలో జరిగిన నెట్ ప్రాక్టీస్‌కు కూడా రింకు హాజరు కాలేదు. రింకు తండ్రి కంచన్‌చంద్ సింగ్ అనారోగ్యంతో గ్రేటర్ నోయిడాలోని ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం. రింకు స్థానంలో తుది జట్టులోకి బ్యాటర్‌ను తీసుకోవాలనుకుంటే, సంజు శాంసన్ అవకాశం దక్కుతుంది. బౌలర్‌ను ఎంచుకోవాలనుకుంటే కుల్‌దీప్ యాదవ్ తుది జట్టులోకి వస్తాడు. సూపర్-8తో కలిపి ప్రస్తుత ప్రపంచకప్‌లో రింకు అయిదు మ్యాచ్‌లు ఆడాడు. దక్షిణాఫ్రికాపై డకౌట్ అయిన అతడు.. నెదర్లాండ్స్‌పై 6, పాకిస్థాన్‌పై 11, నబియాపై 1, అమెరికాపై 6 పరుగులే చేశాడు.


## పాక్ సెస్ చేరాలంటే అద్భుతం జరగాల్సిందే..

టీ20 ప్రపంచకప్ 2026 సూపర్-8 దశలో పాకిస్థాన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఇంగ్లండ్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో పాక్ 2 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ అద్భుత సెంచరీతో చెలరేగి పాకిస్థాన్ సెస్ ఆశలపై నీళ్లు




చల్లాడు. ఈ విజయంతో ఇంగ్లండ్ ఈ టోర్నీలో సెమైనల్ చేరిన తొలి జట్టుగా నిలిచింది. మరో వైపు, ఈ ఓటమితో పాక్ సెస్ అవకాశాలు అత్యంత క్లిష్టంగా మారాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. పాక్‌బ్యాటర్లలో సాహిబ్జాదా ఫర్హాన్ (63) ఒక్కడే రాణించాడు. అనంతరం 165 పరుగుల లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ (51 బంతుల్లో 100) అద్వితీయ శతకంతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. పాక్ బౌలర్ షాహీన్ అఫ్రిది 4 వికెట్లు పడగొట్టినా ఫలితం లేకపోయింది. ఇంగ్లండ్ 19.1 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ ఫలితంతో గ్రూప్-2లో ఇంగ్లండ్ రెండు విజయాలతో 4 పాయింట్లు సాధించి సెస్ బెర్తును ఖరారు చేసుకుంది. ఇక పాకిస్థాన్ ఆడిన రెండు మ్యాచ్‌లలో ఒక ఓటమి, ఒక రద్దుతో కేవలం ఒక్క పాయింట్‌తో ఉంది. పాక్ సెస్ చేరాలంటే తన చివరి మ్యాచ్‌లో శ్రీలంకపై భారీ తేడాతో గెలవాలి. అదే సమయంలో, న్యూజిలాండ్ తన మిగిలిన రెండు మ్యాచ్‌లలో ఓడిపోవాలి. దీంతో గ్రూప్‌లో మిగిలిన ఒక్క సెస్ స్థానం కోసం పాకిస్థాన్, న్యూజిలాండ్, శ్రీలంకల మధ్య పోటీ తీవ్రంగా మారింది.

# రంజీ సమరంలో కర్ణాటక కోటను కశ్మీర్ కుర్రాళ్లు బద్దలు కొడతారా



భారత దేశవాళీ క్రికెట్ చరిత్రలో నేడు ఒక కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. ఎనిమిది సార్లు ఛాంపియన్‌గా నిలిచిన అజేయ కర్ణాటక జట్టుతో, తొలిసారి ఫైనల్ చేరి సంచలనం సృష్టించిన జమ్మూకశ్మీర్ అతు తేల్చుకోనుంది. అనుభవం ఒకవైపు, ఆశయం మరోవైపు తలపడుతున్న ఈ పోరులో గెలుపు ఎవరిని వరిస్తుందన్నది సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది. నేటినుంచే ప్రారంభం కానున్న ఈ తుది పోరు కోసం ఇరు జట్లు సర్వసన్నద్ధమయ్యాయి.కర్ణాటక జట్టును చూస్తుంటే బ్యాటింగ్ లైనప్ ఒక పటిష్ఠమైన గోడలా కనిపిస్తోంది. స్టార్ ఓపెనర్ కేఎల్ రాహుల్ ఫామ్ జట్టుకు కొండంతఅండగా ఉండగా, కరుణ్ నాయర్ అనుభవం మధ్య ఓవర్లలో కీలకం కానుంది. యువ సంచలనాలు దేవదత్ పడిక్కల్, స్మరణ్‌లు తమ దూకుడైన ఆటతీరుతో ప్రత్యర్థి బౌలర్లకు సవాల్ విసరడానికి సిద్ధంగా ఉన్నారు. పరు గుల వరద పారించగల సత్తాఉన్న ఈ బ్యాటర్లను కట్టడి చేయడం జమ్మూ బౌలర్లకు కత్తిద సామే అని చెప్పాలి.మరోవైపు, జమ్మూకశ్మీర్ జట్టు ఈసారి 'జమ్మూ ఎక్స్‌ప్రెస్' ఆకిబ్ నబీపైనే ఆశలన్నీ పెట్టుకుంది. తన నిలకడైన లైన్ అండ్ లెంగ్త్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేయడం లో నబీ దిట్ట. ఆకిబ్ నేతృత్వంలోని బౌలింగ్ విభా గం కర్ణాటక స్టార్ ఆటగాళ్లను తక్కువ స్కోరుకే పరిమితం చేస్తే, మ్యాచ్ పై పట్టు సాధించే అవకా శం ఉంటుంది. ఇప్పటివరకు అద్భుత ప్రదర్శనతో ఫైనల్‌కు దూసుకొచ్చిన కశ్మీర్ బౌలర్లు, నేటి మ్యాచ్‌లో ఏ మేరకు ప్రభావం చూపుతారో చూడాలి. ఈ ఫైనల్ కేవలం ఒక మ్యాచ్ మాత్రమే కాదు, జమ్మూకశ్మీర్ క్రికెట్ చరిత్రలో ఒక సువర్ణ అవకాశం. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత తొలిసారి ట్రోఫీని ముద్దాడాలన్న కశ్మీర్ కల నెరవేరుతుందా లేదా అనుభవజ్ఞులైన కర్ణాటక ఆటగాళ్లు తమ ఆధిపత్యాన్ని చాటుకుంటారా అనే ది ఆసక్తికరంగా మారింది. బలమైన కర్ణాటకను ఓడించి కశ్మీర్ కొత్త చరిత్ర లిఖిస్తుందో లేదో తెలియాలంటే మరికొద్ది గంటలు వేచి చూడాల్సిందే.

# దక్షిణాఫ్రికా చేతిలో భారత్ ఓడిపోయి మంచి పనే చేసింది!



సూపర్ 8 మొదటి మ్యాచ్ లోనే భారత జట్టు ఓడిపోవడంపై రవి శాస్త్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. దక్షిణాఫ్రికా చేతిలో భారత జట్టు ఓడిపోయి మంచి పని చేసిందని బాంబు పేల్చారు. లేకపోతే ఇదే ఓవర్ కాన్ఫిడెన్స్ తో టోర్నమెంట్ లో ముందుకు భారత జట్టు వెళ్లి ఉంటే, పెద్ద ప్రమాదమే జరిగేదని హింట్ ఇచ్చారు. సూపర్ 8 మొదటి మ్యాచ్ లోనే భారత జట్టు నెగిటివ్ పాయింట్లు మొత్తం బయటపడ్డాయని వివరించారు. ఇక దక్షిణాఫ్రికా చేతిలో భారత్ జట్టు ఎందుకు ఓడిపోయింది ? ఏ రంగాల్లో భారత జట్టు విఫలమైంది ? ఎక్కడ మెరుగు కావాలి ? కొత్త ప్లేయర్లను తీసుకోవాలా ? లేదా? ఇలా అన్ని అంశాలపై సూర్య కుమార్ యాదవ్ సేన కసరత్తు చేయాలని సూచనలు చేశారు. జట్టును కోచ్ గంభీర్ ముందుండి నడిపించాలని కోరారు. ఓటమి నుంచి కచ్చితంగా గుణపాఠం నేర్చుకొని బరిలోకి దిగాలని వెల్లడించారు. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ సందర్భంగా చేసిన తప్పిదాలు రిపీట్ కాకుండా, తర్వాత మ్యాచ్ లలో భారత్ ఇరగదీయాలని కోరారు. అలా జరిగితే టోర్నమెంట్ లో ఛాంపియన్ గా భారత్ నిలవడం గ్యారెంటీ అని సూచించారు. దీంతో రవి శాస్త్రి చేసిన కామెంట్లు వైరల్ గా మారాయి. అయితే సూపర్ 8 లో మొదటి మ్యాచ్ ఓడిపోయిన భారత జట్టు, తన తర్వాతి మ్యాచ్ జింబాబ్వే తో రేపు ఆడనుంది. చెన్నై వేదికగా ఈ మ్యాచ్ ఉంటుంది. మార్చి ఒకటో తేదీన వెస్టిండీస్ తో భారత్ మ్యాచ్ ఆడనుంది. ఈ రెండు జట్లపైన విజయం సాధించాలి. లేకపోతే సెమైనల్ వెళ్లడం కష్టమే అవుతుంది.

# జూన్ 14న పాక్‌తో భారత్ ఢీ

జూన్ 14న పాకిస్థాన్‌తో పోరుతో భారత జట్టు మహిళల టీ20 ప్రపంచకప్ టైటిల్ వేటను ఆరంభించనుంది. ఇంగ్లాండ్ ఆతిథ్యమిచ్చే ఈ టోర్నీ షెడ్యూలును ఐసీసీ.. ప్రకటించింది. జూన్ 12 నుంచి జులై 5 వరకు జరిగే ప్రపంచ కప్‌లో 12 జట్లు పోటీపడనున్నాయి. పాకిస్థాన్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్‌లతో పాటు భారత్ గ్రూప్-1లో ఉంది.



వెస్టిండీస్, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, శ్రీలంక, ఐర్లాండ్, స్కాట్లాండ్ జట్లు గ్రూప్-2లో పోటీపడతాయి. టోర్నీ తొలి మ్యాచ్‌లో జూన్ 12న ఎడ్జ్‌బాస్టన్‌లో శ్రీలంకతో ఆతిథ్య ఇంగ్లాండ్ తలపడుతుంది. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ కూడా ఎడ్జ్‌బాస్టన్‌లోనే జరుగుతుంది. భారత్ తన తర్వాతి మ్యాచ్‌ల్లో జూన్ 17న నెదర్లాండ్స్‌తో, 21న దక్షిణాఫ్రికాతో, 25న బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. తన చివరి గ్రూప్ మ్యాచ్‌లో 28న ఆస్ట్రేలియాను ఢీకొంటుంది. గ్రూపులో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమైనల్లోకి ప్రవేశిస్తాయి. జూన్ 30, జులై 2న సెమైనల్స్ జరుగుతాయి. జులై 5న ఫైనల్‌కు లార్డ్స్ ఆతిథ్యమిస్తుంది.


# సూపర్ 8లో పాకిస్తాన్‌పై ఇంగ్లండ్ విజయం

ఐసీసీ టీ20 వరల్డ్‌కప్‌లో హ్యారీ బ్రూక్ కెప్టెన్ ఇన్నింగ్స్‌కు అద్దం పట్టేలా ఆడాడు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ఎలా ఆదుకోవాలి.. ఎలా గెలిపించాలో బ్రూక్ చూయించాడు.పల్లెకెలె వేదికగా జరిగిన సూపర్ 8 కీలక మ్యాచ్‌లో హ్యారీ బ్రూక్ సెంచరీతో సత్తా చాటడంతో ఇంగ్లండ్ విజయం సాధించింది. ఆఖర్లో వరుస వికెట్ల పడటంతో కాసేపు ఇంగ్లండ్ టెన్షన్ పెట్టినా ఆఖరి ఓవర్‌లో గెలిచింది. డూ ఆర్ డై మ్యాచ్‌లో పాకిస్తాన్ ఓడిపోవడంతో టీ20 వరల్డ్‌కప్ 2026 నుంచి దాదాపు ఇంటిదారి పట్టినట్టే అని చెప్పొచ్చు. ఇక ఇంగ్లండ్ సె ఫైనల్‌లో అధికారికంగా అడుగుపెట్టింది.సూపర్ 8లో భాగంగా పల్లెకెలె వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. టాప్ ఆర్డర్ విఫలమయినప్పటికీ ఓపెనర్ షాహిబ్‌జాదా ఫర్హాన్ 65 పరుగులతో రాణించడం.. ఆఖర్లో ఫఖర్ జమాన్ 25, షాదాబ్ ఖాన్ 23 పరుగులు బాదడంతో పాకిస్తాన్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది.


165 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ జట్టును పాక్ పేసర్ షాహీన్ షా అఫ్రిది దెబ్బ కొట్టాడు. తొలి బంతికే ఫిలిప్ సాల్ట్‌ను అవుట్ చేసిన షాహీన్.. వరుస ఓవర్లలో జోస్ బట్లర్, జాకబ్ బేతెల్‌ను పెవిలియన్‌కు పంపాడు. దాంతో ఇంగ్లండ్ పవర్ ప్లేలోనే టాప్ ఆర్డర్‌ను కోల్పోయింది. 4.5 ఓవర్లలోనే ఇంగ్లండ్ 35 పరుగులకు 3 వికెట్లు కోల్పోయింది. ఆరంభంలోనే వికెట్ పడటంతో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ హ్యారీ బ్రూక్ ఎంతో చాకచక్యంగా ఆడాడు. అటాకింగ్ బ్యాటింగ్‌తో పాకిస్తాన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. పాక్ బౌలర్లపై ప్రజర్ పెంచి పరుగులు రాబట్టాడు. టామ్ బాంటన్‌తో 23 పరుగులు, సామ్ కరన్‌తో 28 బంతుల్లోనే 45 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈ క్రమంలోనే బ్రూక్ కేవలం 28 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. జట్టు ఒత్తిడిలో ఉన్న ప్రతిసారీ బ్రూక్ బౌండరీ బాదుతూ ఇంగ్లండ్ విజయాన్ని సుగమమం చేశాడు. 50 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సర్లతో సెంచరీ పూర్తి చేసుకున్న హ్యారీ



బ్రూక్.. శతకం బాదిన తర్వాత బంతికే షాహీన్ షా అఫ్రిది బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అప్పటికే ఇంగ్లండ్ విజయం ఖరారయింది. సామ్ కరన్ అవున తర్వాత విల్ జాక్స్ బ్రూక్‌కి అండగా నిలబడి ఇంగ్లండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. విజయానికి 5 పరుగుల దూరంలో 28 పరుగులు చేసిన జాక్స్ అవుటయ్యాడు. ఆఖర్లో వరుస వికెట్లు పడినా ఇంగ్లండ్ 19.1 ఓవర్లలో 166 పరుగులు చేసి రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది.



# వుదయం సినిమా



## ఉత్తుత్త హీరోలు బెస్ట్ ఆఫ్ లక్

### బెస్ట్ విషెస్ తెలిపిన హీరో ప్రదీప్ మాచిరాజు



'ఉత్తుత్త హీరోలు' సినిమాను ఎంవిఎం పిక్చర్స్ బ్యానర్ పై మహేష్ విట్టా నిర్మించారు . హాస్య నటనకు పేరు గాంచిన మహేష్ విట్టా తొలిసారిగా నిర్మాణంలోకి అడుగుపెట్టారు, రాయలసీమ నేపథ్యంలో సాగే కథనాన్ని ఎంచుకున్నారు. ఈ చిత్రానికి హర్ష కొడాలి దర్శకుడు. ఫిబ్రవరి 27న థియేటర్స్ లో విడుదల కాబోతున్న ''ఉత్తుత్త హీరోలు'' సినిమా సక్సెస్ అయ్యి మహేష్ విట్టకు అలాగే చిత్ర యూనిట్ సభ్యులకు మంచి పేరు రావాలని హీరో ప్రదీప్ మాచిరాజు తెలిపారు. మహేష్ విట్ట ఈ ప్రాజెలో నిర్మాత హీరోగా రాబోతున్నాడు. ఈ రాయలసీమ నేపథ్యంలో సాగే ఈచిత్రంలో నాలుగు ప్రధాన పాత్రలు ఉంటాయి.

"ఉత్తుత్త హీరోలు" రాయలసీమ ప్రాంతం నేపథ్యంలో హాస్యం మరియు ఉత్కంఠభరితమైన అంశాలను మిళితం చేస్తూ ఆకర్షణీయమైన కథనాన్ని అందిస్తుందని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు, అలాగే "రాయలసీమ నుండి వచ్చిన మొదటి కల్ట్ ఫిల్మ్" మరియు చిత్ర షూటింగ్ మొత్తం కడప జిల్లాలో చేసినట్లు, కడప జిల్లా నుండి ఎంచుకున్న 75 మంది నూతన నటీనటులను పరిచయం చేస్తున్నట్లు మహేష్ విట్ట తెలిపారు. ప్రామాణికమైన రాయలసీమ భాష, యాసలతో, ఈ చిత్రం ప్రేక్షకులను ఆకర్షించడానికి ఫిబ్రవరి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మహేష్ విట్టాతోపాటు ప్రవీణా సోని, తారక్ సతీష్, వాల్తేర్ వినయ్, రాహుల్ రాజ్ వనం, హర శ్రీనివాస్, భరత్ బెహరా తదితరులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. జాన్ కె జోసెఫ్ సంగీతం సమకూర్చగా, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ జీవన్ బాబు (జెబి). ఎడిటింగ్: చోటా కె ప్రసాద్.

## థియేటర్‌లో సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని ఎంజాయ్ చేస్తారు

**- హీరో శివాజీ**



ప్రముఖ నటుడు శివాజీ నిర్మాతగా, హీరోగా శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతున్న క్రైమ్ కామెడీ ఫ్యామిలీ థ్రిల్లర్ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. ఇంతకు ముందు శివాజీతో పలు హిట్ చిత్రాల్లో నటించి హిట్ జోడిగా ఖ్యాతి పొందిన శివాజీ, లయలు ఈ సినిమాలో మరోసారి జోడిగా కనిపిస్తున్నారు. శివాజీ, ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్‌లు కలిసి నిర్మించిన ఈ చిత్రానికి సుధీర్ శ్రీరామ్ దర్శకుడు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటిలు తమ సంస్థల ద్వారా మార్చి 6న థియేటర్స్‌లో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా హీరో, నిర్మాత శివాజీ మాట్లాడుతూ.. సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' మార్చి 6న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్‌లో రిలీజ్ కానుంది. లక్కీ కాంబినేషన్ ఈటీవీ విన్, బన్నీవాస్, వంశీ నందిపాటి ఆధ్వర్యంలో ఈ సినిమా విడుదల కావడం ఆనందంగా ఉంది. మంచి కంటెంట్ ఈటీవీ వర్జినల్‌లో ఫ్రెష్ కంటెంట్ వాళ్ల ఓటీటీకి కావాలనుకున్నారు. కానీ ఈ సినిమాను థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలనుకున్నాం. అందుకే థియేటర్‌లో విడుదల చేస్తున్నాం. బన్నీవాస్ సినిమా చూసి మెచ్చుకున్నారు. వంశీకి కూడా నచ్చింది. అందరికి నచ్చే సినిమా తీశానని ధైర్యంగా చెప్పగలను. అందరూ ప్రేమించి చేసిన సినిమా ఇది. ఇది అందరి ప్రేమను పొందుతుందనే నమ్మకం ఉంది. ఈ సినిమా థియేటర్‌లో రావడానికి కారణమైన దర్శకుడు అనిల్ రావిపూడికి నా కృతజ్ఞతలు ' అన్నారు. ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయికృష్ణ మాట్లాడుతూ.. ఈ సినిమాలో శివాజీ, లయ చాలా గ్యాప్ తరువాత కలిసి నటించడం హ్యాపీగా ఉంది. ఈసినిమా క్రైమ్ కామెడీ ఫ్యామిలీ థ్రిల్లర్. ఈ సినిమాను అందరూ థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేసే సినిమా ఇది. తప్పకుండా సినిమా అందరి ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉందన్నారు.

కథానాయిక లయ మాట్లాడుతూ.. ఓటీటీలో వస్తుంది ఈ సినిమా అనగానే ఒక హ్యాపీనెస్‌తో పాటు ఎక్కడో ఒక అసంతృప్తి ఉండేది. చిన్నప్పటి నుంచి సినిమాలు అంటే థియేటర్ అనే అలవాటు.. ఈ సినిమా థియేటర్‌లో చూడలేకపోతానేమో అని బాధ ఉండేది. కానీ ఇప్పుడు ఈసినిమా థియేటర్‌లో రిలీజ్ కావడం ఆనందంగా ఉంది. దీనికి కారణమైన అందరికి నా కృతజ్ఞతలు. ఈ సినిమాతో నా సెకండ్ ఇన్నింగ్స్‌కు మంచి శ్రీకారం అని నమ్ముతున్నాను. ఈ సినిమాను అందరూ థియేటరలోనే చూడాలి. థియేటర్ ఎక్స్‌పీరియన్స్‌లో ఎమోషన్ ఉంటుందన్నారు.

బన్నీవాస్ మాట్లాడుతూ..ఈ సినిమా విడుదల చేయడానికి కారణం దర్శకుడు అనిల్ రావిపూడి. ఈ సినిమాను చూసిన ఆయన ఇది పక్కా థియేట్రికల్ సినిమా, థియేటర్‌లో రిలీజ్ చేయమని చెప్పారు. శివాజీ కూడా ఇచ్చిన ధైర్యంతో ఈ సినిమాను థియేటర్‌లో రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా చూశాను. శివాజీ నటన మిమ్మలను ఆకట్టుకుంది. ఈటీవీ కాంబినేషన్‌తో మా ప్రయాణం ఇలాగే కొనసాగాలి అన్నారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ.. ఈ సినిమా థ్రిల్లర్ అండ్ ఎంటర్‌టైనర్. ఈ టీవీ ట్రేడ్ మార్క్ సినిమా ఇది. ఈ సినిమాను విడుదల చేయడం ఆనందంగా ఉంది. తప్పకుండా ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు.

అలీ మాట్లాడుతూ.. సాంప్రదాయబద్దంగా సుత్తి లేకుండా పూస గుచ్చినట్లు ఈ సినిమాను దర్శకుడు చాలా బాగా తెరకెక్కించాడు. హిట్ పెయిర్ శివాజీ, లయల కాంబినేషన్‌లో రాబోతున్న ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని అన్నారు.

నటీనటులు : శివాజీ, లయ , అలీ ధనరాజ్, ప్రిన్స్, జబర్దస్ ఇమ్మాన్యుయేల్, రాజ్ తిరందాసు, కరణ్ తదితరులు. బ్యానర్ : శ్రీ శివాజీ ప్రొడక్షన్స్, నిర్మాత : శివాజీ సొంటినేని, రచన – దర్శకత్వం : సుధీర్ శ్రీరామ్, సంగీత దర్శకుడు : రంజిన్ రాజ్, ఎడిటర్ : బాలు మనోజ్.డి, కెమెరా మెన్ : రిత్విక్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ప్రసాద్ లింగం, ధీరజ్.పి, కో డైరెక్టర్ : గుడివాక శివ కుమార్, ప్రొడక్షన్ కంట్రోలర్ : బాలాజీ శ్రీను కరెడ్ల.

### అనిల్ రావిపూడి సలహాతోనే..

ఈ సినిమా ఓటీటీ సినిమా అనుకున్నప్పుడు ఓ మిరాకిల్‌లా అనిల్ రావిపూడి ఈ సినిమాను చూడడం . ఆయన సలహాతో ఈ సినిమా థియేటర్‌లోకి తీసుకరావాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈటీవీ సాయి, శివాజీ ఒప్పుకోవడం నిజంగా మిరాకిల్‌గా అనిపించింది. ఈ సినిమా ఏది కావాలో అది చేసుకుంది. మంచి కంటెంట్ థియేటర్స్‌ను వెతుక్కుంది. త్వరలోనే ఓ కొత్త ట్రైలర్‌ను విడుదల చేస్తున్నాం.

**- దర్శకుడు సుధీర్ శ్రీరామ్**

## మార్చి 5న వృషకర్మ ఫస్ట్ గ్లింప్స్



తండేల్ బ్లాక్ బస్టర్ విజయంతో అద్భుతంగా సాగుతున్న యువ సామ్రాట్ నాగ చైతన్య, తన తొలి బ్లాక్‌బస్టర్ 'విరూపాక్ష'తో ఆకట్టుకున్న ఫిల్మ్ మేకర్ కార్తీక్ దండుతో కలిసి ప్రతిష్టాత్మక మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ' చేస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని ఎస్విసిసి, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి, బాపినీడు ఈ ప్రాజెక్ట్‌ను సమర్పిస్తున్నారు. బిహైండ్ ది సీన్ వీడియోలు, ఫస్ట్ లుక్ తో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. మేకర్స్ సినిమా ఫస్ట్ గ్లింప్స్ గురించి అప్‌డేట్ ఇచ్చారు. గ్లింప్స్ వృషకర్మ ఆధ్యాత్మిక ప్రపంచంలోకి మొదటి స్నీక్ పీక్ ఇవ్వడానికి మార్చి 5న విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో నాగ చైతన్య ఒక చీకటి గుహలో నిలబడి, పైనుండి దూసుకు వస్తున్న పదునైన కాంతి కిరణాలతో తడిసి ముద్దవుతున్నట్లు కనిపిస్తోంది. అతని కండలు తిరిగిన శరీరం, ఇంటెన్స్ లుక్ అద్భుతంగా వుంది. నడుముకు కట్టుకున్న క్లైంబింగ్ గేర్, చేతిలో ఉన్న తవ్వే ఆయుధం అతని పాత్ర ఎంత ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళ్లిందో సూచిస్తున్నాయి. చుట్టూ ఉన్న రాళ్లు, తాళ్లు, అసమానమైన భూభాగం ఈ కథలో అడ్వెంచర్, థ్రిల్ స్థాయిని మరింత పెంచుతున్నాయి.

ఈ పాత్ర కోసం నాగ చైతన్య మ్యాసీవ్ ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. రా, రగ్గడ్ లుక్ కోసం ప్రత్యేకంగా శిక్షణ తీసుకుని, అనేక థ్రిల్లింగ్ స్టంట్స్ ను స్వయంగా చేస్తున్నారు. దర్శకుడు కార్తిక్ దండు తన బ్లాక్‌బస్టర్ డెబ్యూ తర్వాత వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఉన్న అంచనాలను దృష్టిలో పెట్టుకుని, "వృషకర్మ"ను మరింత ఇమర్సివ్‌గా తీర్చిదిద్దడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ చిత్రంలో నాగ చైతన్యకు జోడీగా మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తుండగా, "లాపతా లేడీస్" ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ విలన్ పాత్రలో కనిపించనున్నాడు. టెక్నికల్‌గా ఈ సినిమా భారీ స్థాయిలో తెరకెక్కుతోంది. సినిమాటోగ్రఫీని రాహుల్ డి హెరియన్ నిర్వహిస్తుండగా, అజనీష్ బి లోకనాథ్ సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్ శ్రీ నాగేంద్ర తంగాల. నవీన్ నూలి ఎడిటర్,

తారాగణం: నాగ చైతన్య, మీనాక్షి చౌదరి, స్పర్శ్ శ్రీవాస్తవ, సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: కార్తీక్ దండు, నిర్మాతలు: బివిఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ బి, బ్యానర్స్: శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర & సుకుమార్ రైటింగ్స్, సమర్పణ: బాపినీడు, సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, సినిమాటోగ్రాఫర్: రాగుల్ డి హెరియన్, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల, ఎడిటర్: నవీన్ నూలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: నరసింహా చారి చెన్నోజు, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.

## చదలవాడకు ఆత్మీయతాకృతజ్ఞతలు

### సమావేశంలో ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నిక అయిన పాలకమండలి, ఈసీ మెంబర్స్ ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాస రావు ను కలిశారు. ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ పునర్ వైభవానికి దారులు పరిచిన చదలవాడ శ్రీనివాసరావుని కలిసి ఆత్మీయతా కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ప్రభు మాట్లాడుతూ.. కొంతకాలంగా సబ్దంగా ఉన్న అసోసియేషన్ కు శ్రీనివాసరావు ప్రకటన తిరిగి జీవం పోసింది. ఫిల్మ్ జర్నలిస్టులుగా దశాబ్దాల అనుబంధం ఉంది. తెలుగు ఫిల్మ్ జర్నలిస్టల లో ఓ ఆరోగ్యకర వాతావరణం నెలకొని ఉంది. మనం గాసిప్స్ ను ప్రోత్సహించం. కాంట్రవర్సీ లు ప్రచురించం. చదలవాడ శ్రీనివాసరావు గారివలనే మనం అందరం సంఘటితం అయ్యామన్నారు. మన అందరి కళ్ళలో వెలుగుకు కారణం అయ్యారు. వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు. అధ్యక్షుడు బత్తుల జెవి ప్రసాద్ రావు మాట్లాడుతూ.. మన సినీ పాత్రికేయులు తన కన్నకొడుకులు లా చూస్తారు. ఎవరు వచ్చినా ఇదంతా ప్రసాద్‌దే అని చెపుతారు. వారి అభిమానానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అన్నారు.

ప్రధాన కార్యదర్శి సురేష్ కొండేటి మాట్లాడుతూ.. శ్రీనివాసరావు ఔదార్యం వర్ణించటానికి మాటలు చాలవు. అలా అరుదైన మంచి మనిషి శ్రీనివాసరావుకి ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ సభ్యుల కుటుంబ సభ్యులు అంతా ఋణ పడి వుంటారు అన్నారు. ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ సభ్యులు మోహన్ గొటేటి మాట్లాడుతూ.. శ్రీనివాసరావు బ్రదర్స్ దృష్టిలో సినిమా పాత్రికేయులుకు గొప్ప ఆదరణ ఉంది. మా ఇంటి గృహ ప్రవేశానికి కూడా వచ్చి ఆశీర్వదించారు. వారి మంచితనానికి తలవంచి నమస్కరిస్తున్నానన్నారు. మరో సీనియర్ సభ్యులు బాలిరెడ్డి మాట్లాడుతూ... దైవం మానుష రూపేణా అని అంటారు. తెలుగు పరిశ్రమ లో ఎంతో అభిమానం ఆదరణ ఉన్న ఎన్టిఆర్, ఎఎన్ఆర్ స్థాయికి ఈ ఒక్క కార్యంతోశ్రీనివాసరావు చేరారు. కార్యక్రమంలో ఈ.జనార్దన్ రెడ్డి, కారణం అయిన శ్రీనివాసరావు, సీనియర్ సినిమా పాత్రికేయుడు గిరిధర్ ఉన్నారు.



## విష్ణు విన్యాసంతో నవ్వుకుంటారు

*ప్రీరిలీజ్ ప్రెస్ మీట్‌లో కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు*

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీవిష్ణు హిలేరియస్ జాయ్‌రైడ్ 'విష్ణు విన్యాసం'తో అలరించబోతున్నారు. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు నిర్మించిన ఈ చిత్రంలో శ్రీవిష్ణు సరసన నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తోంది. ఇపటికే ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఫిబ్రవరి 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు మాట్లాడుతూ.. విష్ణు విన్యాసం ఫస్టాఫ్ అంతా యూత్ కి బాగా కనెక్ట్ అవుతుంది. సెకండ్ హాఫ్‌కి సినిమా ఫ్యామిలీ డ్రామాగా మారుతుంది. సినిమా పూర్తి అయ్యేసరికి ఒక మంచి సినిమా చూసిన అనుభూతి కలుగుతుందని చెప్పారు. ఇది ష్యూర్ షాట్ సూపర్ హిట్ సినిమా. హ్యాపీగా ఫ్యామిలీతో కలిసి నవ్వుకోడానికి రండి. 100% నవ్వుకుంటారు. ఆ బాధ్యత నాది. 27న థియేటర్స్ లో కలుద్దాం.

హీరోయిన్ నయన్ సారిక మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా బ్యాక్ బోన్ నిర్మాతలు. సినిమాకి చాలా సపోర్ట్ చేశారు. నాకు మనీషా క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ మారుతికి థాంక్యూ. శ్రీ విష్ణు గారు చాలా సపోర్ట్, గైడ్ చేశారు. సినిమా అదిరిపోతుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది.

కేకే రాధా మోహన్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. శ్రీ విష్ణు గారి సినిమా చూస్తే మన కష్టాలు బాధలన్నీ ఒక రెండు గంటలపాటు మర్చిపోతాం. అందుకే ఆయన కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్. ఆ టైటిల్ కి ఆయన అర్హుడు. ఆయన నాతో సినిమా చేయాలని కోరుకుంటున్నాను. సుమంత్ సుబ్రమణ్యం గారు మేము మంచి ఫ్రెండ్స్. సుమంత్ యువకుడు. నిర్మాతగా ఎంతో మంచి భవిష్యత్తు ఉంది. మారుతి చాలా అనుభవం ఉన్న దర్శకుడిలా సినిమాను తీశాడు. ఈ సినిమా తర్వాత తనకు మంచి మంచి అవకాశాలు రావాలి. ఈ సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుంది. నిర్మాతలకు మంచి హిట్ కావాలని కోరుకుంటున్నాను.

డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. విష్ణు నా మీద చాలా నమ్మకం పెట్టారు. నేను చెప్పిన కథ తీయగలనని నన్ను నమ్మారు. ఈ సందర్భంగా ఆయనకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సినిమా ఎంత అద్భుతంగా రావడానికి కారణం విష్ణు, అలాగే మా నిర్మాతలకి ప్రత్యేక ధన్యవాదాలు, వారి సపోర్ట్ వల్లే సినిమా ఇంత బెటర్ గా వచ్చింది. ఈ సినిమాకి పనిచేస్తున్న ప్రతి టెక్నీషియన్ కి పేరు పేరునా ధన్యవాదాలు.

నిర్మాతలు సుబ్రహ్మణ్యం, సుమంత్‌లు మాట్లాడుతూ.. ఈ సినిమా 27వ కి రావడానికి కారణం హీరో శ్రీ విష్ణు. ఆయన లేకపోతే ఈ సినిమా అసలు వచ్చేది కాదు. ఆయన హెల్ప్‌ని మేము ఎప్పటికీ మర్చిపోలేము. మా బ్యానర్ కి పేరు కూడా తీసుకొచ్చారు. సారిక అద్భుతమైన హీరోయిన్. ఎలాంటి సన్నివేశమైన సింగల్ టేక్ లో చేస్తుంది. మారుతి చాలా కూల్ డైరెక్టర్. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు. మ్యూజిక్ డైరెక్టర్ రధన్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమా పాటలు విని అందరూ కూడా అప్రిషియేట్ చేస్తున్నారు. చాలా వెరైటీ పాటలు ఉన్నాయి. తప్పకుండా ఈ సినిమా అందరినీ అలరించేలా ఉంటుంది. బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ.. విష్ణు గారు మా ఫ్యామిలీ ఫ్రెండ్. అలాగే నిర్మాత సుబ్రహ్మణ్యం గారు ఈ సినిమాని చాలా పాషన్ తో నిర్మించారు. ఆయన తీసిన సినిమాలన్నీ మంచి ప్రొడక్షన్ వాల్యూస్ తో తీశారు. ఈ విష్ణు విన్యాసంతో సూపర్ హిట్ కొట్టబోతున్నారు.



## భారతీయ సినీ పరిశ్రమకు కొత్త అధ్యాయం

**• ఏ అండ్ ఎం మోషన్ క్యాప్చర్ ఫెసిలిటీ ప్రారంభం • లాంచ్ చేసిన ఎస్.ఎస్ రాజమౌళి • అన్నపూర్ణ స్టూడియోస్ అండ్ మిహిరా విజువల్ ల్యాబ్స్ పార్ట్‌నర్స్**



అన్నపూర్ణ స్టూడియోస్‌లో భారతీయ సినీ పరిశ్రమకు కొత్త అధ్యాయం ప్రారంభమైంది. దేశంలో అత్యాధునిక మోషన్ క్యాప్చర్ సదుపాయాన్ని ఆవిష్కరిస్తూ, భారతీయ సినిమాల సృజనాత్మకతకు, సాంకేతికతకు కొత్త దిశను చూపింది. కింగ్ అక్కినేని నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్, విజనరీ ప్రొడ్యూసర్ శోభు యార్లగడ్డ స్థాపించిన మిహిరా విజువల్ ల్యాబ్స్ కలిసి ఏర్పాటు చేసిన ఈ ఫెసిలిటీకి ఏ అండ్ ఎం మోషన్ క్యాప్చర్ ల్యాబ్ అని పేరు పెట్టారు. హాలీవుడ్‌లో ప్రముఖ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ భాగస్వామి అయిన యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ ఈ ల్యాబ్‌కు సాంకేతిక శక్తిని అందించింది.

ఫిబ్రవరి 20న ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి చేతుల మీదుగా ఈ ఫెసిలిటీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మహేష్ బాబు, ప్రియాంక చోప్రా జోనాస్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న తన కొత్త చిత్రం "వారణాసి"లో కీలక సన్నివేశాలను ఈ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీతో చిత్రీకరించినట్లు ఆయన వెల్లడించారు. భారతీయ కథనాల స్థాయి, విజన్‌ను ఈ టెక్నాలజీ ఎలా మార్చబోతోందో కూడా వివరించారు. ఇప్పటికే అన్నపూర్ణ స్టూడియోస్‌లో భారతదేశపు మొదటి డాల్బీ సినిమా ప్రాసెసింగ్ సదుపాయాన్ని ప్రారంభించిన రాజమౌళి, ఈ మోషన్ క్యాప్చర్ ల్యాబ్ దేశీయ దర్శకులకు కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. "ఇప్పటి వరకు ప్రపంచ స్థాయి టెక్నాలజీ కోసం విదేశాలపై ఆధారపడాల్సి వచ్చేది. బాహుబలి, ఈగ వంటి సినిమాల సమయంలో ఈ సదుపాయం భారత్‌లో ఉంటే మరింత మెరుగ్గా తీర్చిదిద్దేవాళ్లమని అనిపిస్తోంది. ఇప్పుడు ఆ లోటు తీరింది," అని చెప్పారు.

కింగ్ నాగార్జున అక్కినేని మాట్లాడుతూ... భారతీయ సినిమా ప్రయాణంలో ఇది ఒక కీలక ఘట్టం. "ప్రపంచ స్థాయి కథలను చెప్పాలనే కల భారతీయ దర్శకులకు ఎప్పటి నుంచో ఉంది. కానీ అత్యాధునిక సాంకేతిక వసతులు కొరతగా ఉండేవి. ఇప్పుడు హైదరాబాద్‌లోనే ఈ సదుపాయం అందుబాటులోకి రావడం వల్ల ఎపిక్ అడ్వెంచర్ నుంచి సైన్స్ ఫిక్షన్ డ్రామాల వరకు ఎన్నో కథలను సులభంగా తెరకెక్కించవచ్చు,"

శోభు యార్లగడ్డ మాట్లాడుతూ.. భారతీయ సినిమా ప్రపంచ స్థాయిలో పోటీ పడాలంటే దేశంలోనే ఆధునిక టెక్నాలజీ వ్యవస్థలు అవసరం. "మిహిరా ల్యాబ్స్ లక్ష్యం ఎప్పుడూ ఫిల్మ్ మేకర్లకు అంతర్జాతీయ ప్రమాణాల టూల్స్ అందించడం. అన్నపూర్ణ స్టూడియోస్, యానిమాట్రిక్‌తో కలిసి ఈ లక్ష్యాన్ని నిజం చేయడం ఆనందంగా ఉంది.హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ సినిమాలు "ఎవెంజర్ : ఎండ్ గేమ్", "స్పైడర్-మ్యాన్ : నో వే హోమ్" వంటి చిత్రాల్లో పనిచేసిన యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ అధ్యక్షుడు అండ్ సిటిఓ బ్రెట్ ఇనెసన్ మాట్లాడుతూ,.. భారతీయ కథనాలు ఇప్పుడు ప్రపంచ స్థాయి సాంకేతికతతో మరింత గొప్పగా రూపుదిద్దుకోనున్నాయి. "అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ మోషన్ క్యాప్చర్ సదుపాయం ప్రారంభం కావడం మా కోసం గర్వకారణం. ఇది భావోద్వేగపూరితమైన, విస్తృతమైన కథలను కొత్త స్థాయికి తీసుకెళ్తుంది. ఏ అండ్ ఎం మోకాప్ లాబ్ ప్రారంభంతో భారతీయ సినిమాలు టెక్నాలజీ పరంగా మరో మెట్టు ఎక్కాయి. భవిష్యత్తులో ప్రపంచ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్, రియలిస్టిక్ క్యారెక్టర్స్‌తో భారతీయ కథలు మరింత గొప్పగా ప్రేక్షకుల ముందుకు రావడం ఖాయం. అన్నపూర్ణ స్టూడియోస్ సిటిఓ సీవీ రావు ఈ ఫెసిలిటీని వెనుక ఉన్న సాంకేతిక సామర్థ్యం, గ్లోబల్ సహకారం గురించి వివరించారు.

"ఏ అండ్ ఎం మోషన్ క్యాప్చర్ ల్యాబ్‌లో 60 అడుగులు x 40 అడుగులు x 30 అడుగుల క్యాప్చర్ వాల్యూమ్ ఉంటుంది. ఇది హై-ప్రెసిషన్ ఆప్టికల్ ట్రాకింగ్, సబ్-మిల్లీమీటర్ అక్యురసీ, రియల్‌టైమ్ స్ట్రీమింగ్ టెక్నాలజీలను కలిపి, సెట్లో ఊహించిన విజన్‌ను ఫైనల్ ఎగ్జిక్యూషన్‌తో కలిపేలా చేస్తుంది. అలాగే ఈ వ్యవస్థ మాడ్యులర్ డిజైన్‌తో ఉండటం వల్ల అవసరానికి అనుగుణంగా విస్తరించుకోవచ్చు లేదా ఎక్కడైనా విడదీసి మళ్లీ అమర్చుకునే సౌలభ్యం ఉంది. ఈ స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ ఫెసిలిటీ దర్శకులకు ప్రీ-విజువలైజేషన్ టూల్‌గా పనిచేస్తూ, షూటింగ్ ప్రారంభానికి ముందే క్రియేటివ్ విజన్‌ను ఖచ్చితంగా ప్లాన్ చేసుకునే అవకాశం ఇస్తుంది. దర్శకులు, సినిమాటోగ్రాఫర్లు వర్చువల్ ఎన్విరాన్‌మెంట్‌లో కెమెరా బ్లాకింగ్, లెన్స్ ఎంపిక, కెమెరా మూవ్‌మెంట్స్, ఫ్రేమ్‌రేట్స్ వంటి అంశాలను ముందుగానే పరీక్షించవచ్చు. దీనివల్ల టెక్నికల్, లాజిస్టికల్ అవసరాలను ముందే అంచనా వేసి, లైవ్ షూట్‌లో సమయం, ఖర్చును తగ్గించుకోవచ్చు," అని సీవీ రావు తెలిపారు. ఈ సదుపాయంలో అత్యాధునిక వికన్ వాల్కెరి (వికె26) కెమెరాలు అమర్చబడ్డాయి. ఇవి క్లిష్టమైన పర్ఫార్మెన్స్ క్యాప్చర్ కోసం హై-ఫిడెలిటీ మోషన్ ట్రాకింగ్ అందిస్తాయి. రియల్‌టైమ్ డేటా స్ట్రీమింగ్ కోసం వికాన్ లైవ్, అడ్వాన్స్‌డ్ పోస్ట్-ప్రాసెసింగ్ కోసం వికాన్ పోస్ట్ టూల్స్‌ను ఉపయోగిస్తున్నారు.



రియల్‌టైమ్ విజువలైజేషన్, వర్చువల్ ప్రొడక్షన్ కోసం అన్ ఇంజిన్ లైవ్ ప్రివ్యూ ఇంటిగ్రేషన్ కూడా అందుబాటులో ఉంది. దీనివల్ల నటులు, డిజిటల్ ఎన్విరాన్‌మెంట్ మధ్య వెంటనే ఇంటరాక్షన్ సాధ్యమవుతుంది. అలాగే హై-రెజల్యూషన్ ఫేషియల్ పర్ఫార్మెన్స్ క్యాప్చర్ కోసం స్టీరియో హెడ్-మౌంటెడ్ కెమెరా యూనిట్స్ కూడా ఉన్నాయి. ఇవి సినిమాలు, గేమ్స్, ఇమర్సివ్ మీడియా ప్రొడక్షన్స్‌కు అనువుగా రూపొందించబడ్డాయి. భారతీయ సినిమా రంగంలో 50 సంవత్సరాల లెగసీని పూర్తి చేసిన సమయంలోనే అన్నపూర్ణ స్టూడియోస్ ఈ మోషన్ క్యాప్చర్ సదుపాయాన్ని ప్రారంభించడం విశేషం. భవిష్యత్తులో భారతీయ, అంతర్జాతీయ ఫిల్మ్ మేకర్స్, గేమ్ డెవలపర్స్, యానిమేషన్ స్టూడియోలతో కలిసి ప్రపంచ స్థాయి నాణ్యత, వేగంతో ప్రొడక్షన్ సేవలు అందించాలనే లక్ష్యంతో స్టూడియో ముందుకు సాగుతోంది.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.